ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

గురు వారం, జూలై 8, 2010

పన్నెండవ సమావేశము, సంపుటము V, నంబరు. 2

వికృతినామ సంవత్సర జ్యేష్ఠ బ.11

**THURSDAY, THE 8TH JULY, 2010**

**TWELFTH SESSION, VOLUME V, NO.2**

**17 ASHADH, 1932 S.E.**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గిడుగు రుద్రరాజు<br>శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి<br>శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి<br>శ్రీ చుక్కా రామయ్య |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి. శివరావు<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్శింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్<br>శ్రీమతి వి. గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణరావు |
| ప్రత్యేక అధికారి | : | శ్రీ ఎ. రామిరెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ పి. రవీంద్రరెడ్డి<br>శ్రీమతి బి. నరసమ్మ<br>శ్రీమతి ఎ. బెనడిక్ట స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు<br>శ్రీ జె. రామలింగేశ్వర్ రావు<br>శ్రీ ఎస్.టి.పి. శ్రీనివాసన్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ సురారపు దుర్గాప్రసాద్ |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

**గురు వారం, జూలై 8, 2010**

విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః
   విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. ప్రకటన ః
   విషయం : 1. మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి చిత్ర పట ఆవిష్కరణ గురించి.
   2. 12 వ సమావేశానికి తాత్కాలిక అధ్యక్షుల పేర్ల ప్రకటన.

3. సభా కార్యక్రమం ః
   విషయం : మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి చిత్ర పట ఆవిష్కరణ గురించి.

4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు.

5. అర్జీల సమర్పణ ః

6. ప్రత్యేక ప్రస్తావనలు ః

7. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు ః

8. ప్రభుత్వ బిల్లు ః
   విషయం ః 2011 ఆంధ్రప్రదేశ్ వడ్డీ వ్యాపారుల బిల్లు (ప్రవేశపెట్టబడింది).

9. లఘు చర్చ ః
   విషయం ః వెనుకబడిన తరగతుల విద్యార్థుల బోధనా రుసుముల మారు చెల్లింపు, ఉపకార వేతనాల బట్వాడాలపై చర్చ.

* * * * *

ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు
**2010, జూలై 8 వ తేది, బుధ వారం**
పన్నెండవ సమావేశపు రెండవ రోజు

(సభ ఉదయం **10.00** గంటలకు ప్రారంభమైనది. గౌరవ చైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

– – –

సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాల అనుమతి గురించి

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (అసెంబ్లీ) : అధ్యక్షా, మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము.

MR. CHAIRMAN: I have received three Adjournment Motions:

The first adjournment motion notice given by Sri Dadi Veerabhadra Rao Garu and others regarding the need to discuss about the Liquor Shops, Bars and Belt Shops and non implementation of the M.R.P. prices in the sale of liquor against the Rules of Excise Act, is disallowed.

The second adjournment motion notice given by Sri Puvvada Nageswara Rao Garu and others regarding the need to discuss that certain owners of Contours of the Kolleru lake trying to reduce them from 5th to 3rd for their vested interest, is disallowed.

The third and the last adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu regarding the large scale irregularities in the construction of Houses under Indiramma Housing Scheme in the State, is also disallowed.

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం) : సార్, సార్, రాష్ట్ర వ్యాప్తంగా ఎక్సైజ్‌కి సంబంధించి ఆ చట్టం ప్రకారంగా బ్రాందీ షాపులు, బార్‌లు నడవడం లేదని సభ దృష్టికి తేదలిచాము. టైమింగ్స్ మెయిన్‌టైన్ చేయాలని అడుగుతున్నాము.

MR. CHAIRMAN: Because of the importance of the subject, I have posted the matter on the very first day of the session. మీరు బయటకు వాకౌట్ అని చెప్పి వెళ్లిపోయారు.

శ్రీ దాడి వీరభద్రరావు : దాని మీద షార్ట్ డిస్కషన్ పెట్టమని బిఏసిలో డిసీషన్ తీసుకొన్నాము.

మిస్టర్ ఛైర్మన్ : బిఏసిలో మనం ఏమనుకున్నామంటే, ఏ రోజు అజెండా ఆ రోజే పూర్తి చేద్దామని అనుకొన్నాము. పెండింగ్‌లో ఉంటే కాంట్ డూ నెక్స్‌ట్ డే అనుకొన్నాము. ఏదయినా సబ్జెక్ట్ మొదలుపెడితే ఆ రోజే పూర్తి చేయాలి.

శ్రీ దాడి వీరభద్రరావు : నిన్న సబ్జక్ట్ మొదలు పెట్టలేదు. ప్రారంభమయిన తరువాత పూర్తి చేయాలని అనుకొన్నాము. నిన్నటి రోజున మేము వాకౌట్ చేసి బయటకు వెళ్లాము. సబ్జక్ట్ మొదలు పెట్టి ఉంటే వచ్చేవారము.

MR. CHAIRMAN : Let us save the time of the august House.

శ్రీ దాడి వీరభద్రరావు : ఓ.కె.సార్, మళ్లీ దీనిని పోస్ట్ చేయవచ్చు.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (అసెంబ్లీ) : అధ్యక్షా, ఈ రోజు గౌరవనీయులైన వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారి జన్మదినం సందర్భంగా సభలో అనౌన్స్‌మెంట్ చేయండి...

MR. CHAIRMAN : I am coming with an announcement.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: నేను అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాను. ఆంధ్ర దేశంలో కొల్లేరు సరస్సు మీద చాలా చర్చ జరుగుతోంది. దివంగత నేత డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ఉన్నప్పుడు చాలా చర్చ జరిపి అల్టిమేట్‌గా ఐదవ కాంటూర్ వరకు కొల్లేరును పరిరక్షించాలనే అభిప్రాయంతో రాష్ట్ర ప్రజలందరూ ముందుకు వచ్చారు. కానీ బిజినెస్ మ్యాగ్నేట్స్, దానిని మూడవ కాంటూర్‌కు తగ్గించడానికి ప్రయత్నిస్తున్నారు. చట్ట వ్యతిరేక అంశాలలో పాల్గొంటూ దానిని ఆక్రమించడానికి ప్రయత్నం జరుగుతోంది. కొల్లేరు సరస్సును కాపాడడానికి, ముఖ్యంగా దాని వైశాల్యాన్ని కాపాడడానికి ప్రకృతి సహజసిద్ధమైన అంశాలను కాపాడడానికి కావలసిన చర్యలు తీసుకోవాలి. దానికి సంబంధించి చర్చించడానికి తగిన సమయం కేటాయించాలని, వీలయితే ప్రశ్నోత్తరాల సమయాన్ని వీటిని వాయిదా వేసుకొని అయినా సదరు అంశాలు చర్చిస్తే ఆ అంశానికి ప్రాధాన్యతను సంతరించినవారమవుతామని నా అభిప్రాయాన్ని తెలుపుతున్నాను. నా నివేదన అంగీకారమయితే, చర్చకు నేను సిద్ధమే.

మిస్టర్ ఛైర్మన్: ఎస్.ఎన్.క్యూ., క్రింద చూద్దాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ) : అధ్యక్షా, అధ్యక్షా....

మిస్టర్ ఛైర్మన్ : మొదటి ప్రశ్న మీదే ఉంది.

శ్రీ చేరుపల్లి సీతారాములు: ప్రశ్నతో అయ్యే పని కాదు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి చర్చించమని అడిగాము.

మిస్టర్ ఛైర్మన్ : టేకప్ చేద్దాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు : బిఏసిలో అడిగాను. ప్రతీ ఊళ్లో కూడా ఇందిరమ్మ ఇళ్లు ఉన్నాయి. ఇది చాలా జటిలమైన సమస్య. ఇళ్లు పూర్తి కాలేదు. డబ్బులు రాలేదు. అవినీతి. ఇళ్లు సగం అయిన తరువాత వారంతా ఏదో విధంగా బ్రతుకువెళ్లదీస్తున్నారు సార్. ఇది క్వశ్చన్‌కి సంబంధించి అయ్యేది కాదు. రెండు క్వశ్చన్స్ వచ్చినా సమస్య పరిష్కారం కాదు. షార్ట్ డిస్‌కషన్‌కు పెట్టండి. చర్చకు అనుమతిని ఇవ్వండి. కమిటీలో అడిగాము. నోట్ చేసుకున్నారు. షార్ట్ డిస్‌కషన్ మేము అడిగాము. అంగీకరించారు. ఇది రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఇష్యూ. అందరి దృష్టిలో ఉన్న అంశం. మాట్లాడడం మంచిది. రూల్ 311 క్రిందనో, ఎక్కడో అక్కడ అడ్జస్ట్ చేస్తే దాని మీద చర్చ జరుగుతుంది.

మిస్టర్ ఛైర్మన్: చూద్దాము. 'టీ ' విరామ సమయంలో మాట్లాడుకుందాము.

ప్రకటన

i) మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్. రాజశేఖర రెడ్డి చిత్ర పట ఆవిష్కరణ గురించి

All the Members of the Andhra Pradesh Legislative Council are informed that the portrait of Late Dr.Y.S.Raja Sekhara Reddy, former Chief Minister will be unveiled during the Tea Break to-day the 8th July, 2010 in the outer Lobby of the Assembly.

All the Members are requested to participate in the function.

ii) 12 వ సమావేశానికి సంబంధించి తాత్కాలిక అధ్యక్షుల పేర్ల ప్రకటన

Let us complete the Question Hour by 11-00 a.m. so that we all can participate in the function. I am to announce to the House that I have nominated the following Members to be on the Panel of Vice-Chairmen for the Twelfth Session:

1. Sri Gidugu Rudra Raju
2. Sri S.Jagadeeshwar Reddy
3. Sri T.G.V.Krishna Reddy
4. Sri Chukka Ramaiah

ఉ.10.10

సభా కార్యక్రమం

కీ.శే. డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి చిత్రపట ఆవిష్కరణ గురించి

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, దివంగత నేత డా. వై.యస్. రాజశేఖర రెడ్డి గారి జయంతి ఉత్సవం జరుపుకోవడానికి అసెంబ్లీ ఆవరణలో రెండు సభలను కలిపి పెడుతున్నారు. లెజిస్లేచర్, మీరు ఒక నిర్ణయానికి వస్తే, దానిని అమలు పరచడానికి మీకు పూర్తి స్వేచ్ఛ ఉంది. మేమంతా ఏ మేరకు తోడ్పడుతామో, తోడ్పడమో వేరే సంగతి. ఇక్కడ మన ఆవరణలోనే ఒక ఫోటో పెట్టి జరుపుకుంటే బాగుంటుంది. సాంప్రదాయం ఉన్నా, లేకపోయినా మన వరకు ఇక్కడ నిర్వహించుకుంటే బాగుంటుంది.

మిస్టర్ ఛైర్మన్ ః నిన్న లీడర్ ఆఫ్ అపోజిషన్ ఈ విషయమై మాట్లాడారు. Even he also told that it is a common Legislature Secretariat. ఇండిపెండెంట్ అయిన తరువాత మనం చూద్దాం. ఇప్పుడు మనం అక్కడకు పోదాం.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు ః శాసన పరిషత్తు ఏర్పడడంలో డా.వై.యస్. రాజశేఖర రెడ్డి గారు బాగా కృషి చేశారని అందరం సంతోషంగా ఉన్నాం. ఇక్కడ మనది మనకు ఉంది. We are having some limits. అక్కడ పెట్టిన తరువాత అక్కడకు రాలేదనే అభిప్రాయం వస్తుంది.

MR. CHAIRMAN : No. Don't create this.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు ః అధ్యక్షా, తరువాత మేము రాలేదు అనవద్దు.

MR. CHAIRMAN: We are all going to the outer Lobby of Assembly. నిన్ననే అనుకున్నాము. It is a common Legislature Secretariat for us. తరువాత వివరాలు మాట్లాడుకుందాం. దీని గురించి నిన్ననే లీడర్ ఆఫ్ అపోజిషన్ రేయిజ్ చేశారు. నాగేశ్వరరావు గారూ, మీతో తరువాత మాట్లాడతాను. Please advise me. Let us start Question Hour.

<u>నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు</u>

<u>ఇందిరమ్మ పథకం</u>

ప్రశ్న నెం. 11 (4271)

సర్వశ్రీ దాడి వీరభద్రరావు, యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ (కృష్ణా), చుక్కా రామయ్య (నల్గొండ, వరంగల్, ఖమ్మం):

గౌరవనీయులైన గృహ నిర్మాణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రతి జిల్లా మండలం వారీగా ఇందిరమ్మ పథకం క్రింద ఎన్ని గృహాలను మంజూరు చేశారు; పూర్తి చేశారు, రద్దు చేశారు; ఎంతమంది తప్పుడు, అర్హత లేని లబ్ధిదారులను గుర్తించారు?

ఆ) అట్టి కేసులలో దుర్వినియోగమైన మొత్తం ఎంత?

ఇ) ఆ మొత్తాలను తిరిగి రాబట్టడానికి, ఇందుకు బాధ్యులైన అవినీతి అధికారులపై తీసుకున్న చర్య ఏమిటి?

ఈ) వ్యక్తిగత చెక్కులు మున్నగువాటి ద్వారా నేరుగా చెల్లింపు విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా అట్టి నిధులను అరికట్టడానికి తీసుకున్న చర్య ఏమిటి?

గృహ నిర్మాణశాఖ మంత్రి (శ్రీ సి. శిల్పా మోహన్‌రెడ్డి) ః

అ) ఇందిరమ్మ గృహ నిర్మాణ కార్యక్రమం క్రింద ఆన్‌లైన్ ద్వారా 63,99,513 గృహాలను రిజిష్టరు చేయడమయింది. వీటిలో ఇప్పటివరకు 31,35,473 గృహాలను పూర్తి చేయడమయింది. జిల్లా వారీ, మండలవారీ జాబితాను జతచేయడమయింది. సమగ్ర సర్వే ద్వారా అర్హతలేని లబ్ధిదారుల గుర్తింపుకు సంబంధించినంత వరకు ప్రాథమిక సర్వేను పూర్తిచేయడమయింది. గ్రామ సభ ద్వారా అర్హతలేని లబ్ధిదారుల జాబితాను ఖరారు చేసే ప్రక్రియ కొనసాగుతున్నది.

**(అనుబంధం)**

ఆ) అర్హతలేని లబ్ధిదారుల తుది జాబితాను సంకలనం చేసిన తర్వాత దుర్వినియోగమైన వాస్తవ మొత్తం తెలుస్తుంది.

ఇ) అర్హతలేని లబ్ధిదారులందరి నుండి మొత్తాలను తిరిగి రాబట్టడానికి ఉత్తరువులు జారీ చేయడమయింది. అర్హతలేని వ్యక్తుల తుది జాబితా అందిన తర్వాత తిరిగి మొత్తాలను రాబట్టడానికి చర్య తీసుకోవడమవుతుంది.

ఈ) 2009, డిసెంబరు నుండి వ్యక్తిగత బ్యాంకు అకౌంటు / పోస్టాఫీసు అకౌంట్ల ద్వారా లబ్ధిదారులకు చెల్లింపులు చేయడమవుతున్నది.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, సమాధానాలు సంపూర్ణంగా ఉండడం లేదనే విషయాన్ని గతంలో కూడా చాలా సార్లు తమ దృష్టికి తీసుకువచ్చాం. అధికారులు ఏవైతే వ్రాసి ఇస్తున్నారో వాటినే సమాధానాలుగా మంత్రులు సంతకాలు పెట్టి సభ ముందు పెట్టడం జరుగుతోంది. సమాధానాలు తయారుచేయడంలో అధికారులతో కూర్చొని చర్చించి సరియైన సమాధానాలు సభలో పెట్టే చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రులను అభ్యర్థిస్తున్నాను. అప్పుడు మాత్రమే ప్రధాన ప్రశ్నలకు అనుబంధ ప్రశ్నలు వచ్చే అవకాశం ఉండదు. అడిగిన ప్రశ్న వేరు, ఇచ్చిన సమాధానం వేరు అనే భావన ప్రస్తుతం మాలో కలుగుతోంది. గతంలో పెద్దలు నాగేశ్వరరావు గారు కూడా ఇదే విషయాన్ని చెబితే, సభ్యులు అనుబంధ ప్రశ్నలను వేస్తారనే ఉద్దేశ్యంతో మేము ఇంతే చెప్పాం అని మంత్రివర్యులు చెప్పడం జరిగింది. సభా సాంప్రదాయలకు విరుద్ధంగా సమాధానాలు ఉంటున్నాయి. ఇది బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ కూడా అవుతుంది. దయచేసి, మంత్రి గారు ఇచ్చిన సమాధానాన్ని మీరు చూడిండి. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఎక్కడెక్కడ పూర్తిగా జరిగాయనే వివరాలను మంత్రి గారు చాలా స్పష్టంగా, డెలిబిరేట్‌గా బయట చెప్పడం జరిగింది. అధికారికంగా నిర్మాణం పూర్తి అయిన ఇళ్లు 30.92 లక్షలని, అధికారికంగా మంజూరైన ఇళ్లు 64లక్షలని, నిర్మాణంలో ఉన్న ఇళ్లు 15లక్షలని, సర్వేలో తేలిన బోగస్ ఇళ్లు 12.88 లక్షలని వారు ప్రకటన చేసి ఉన్నారు. అప్పుడు ప్రభుత్వం నిజం మాట్లాడుతుందని మేము చాలా సంతోషించాం. గతంలో మేము చెప్పినవి కూడా నిజమని తేలుతున్నాయని చెప్పడం జరిగింది. కాని, మంత్రి గారు బయట చేసిన ప్రకటనను సభలో ఎందుకు పెట్టలేకపోయారు? మంత్రి గారికి వచ్చిన సమాచారాన్ని బయట అధికారికంగా చెప్పిన దానిని సభలో ఎందుకు పెట్టలేకపోయారు? Minister is the Government. Minister is not an M.L.A. మంత్రి గారు ఏదైనా చెప్పారంటే, అది ప్రభుత్వం చెప్పినట్లు లెక్క.. మంత్రి గారు బయట చెప్పినా, సభలో చెప్పినా దానికి క్రెడిబిలిటీ ఉంటుంది. ఉన్నటువంటి సమాచారం ప్రకారం.. ఇప్పటివరకు 12 లక్షల బోగస్ ఇళ్లు ఉన్నాయని తేల్చారు. దీనిలో అసలు మనుష్యులే లేని, తరువాత ఇళ్ల నిర్మాణం కాకుండా వేరే పేరుతో ఇచ్చినటువంటివన్నీ కలిసి ఉన్నాయని

చెప్పడం జరిగింది. ఆదిలాబాద్ జిల్లాలో అయితే చాలా పెద్ద ఎత్తున స్కాం జరిగిందనీ, దాదాపు రూ.50కోట్లు స్వాహా చేసినట్లు విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ విచారణలో తేలిందనే విషయాన్ని నిర్ధారణ చేయడం జరిగింది. తరువాత, విశాఖ పట్టణం జిల్లాలో దాదాపు రూ.30కోట్ల వరకు స్కాం జరిగిందని విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ విచారణలో తేలింది. దుర్వినియోగమైన మొత్తం సొమ్ము ఎంత? ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారమే.. 12లక్షల ఇళ్లు బోగస్ అని తేలినవంటే, దీని ప్రకారం ఎంత దుర్వినియోగం అయినట్లు లెక్క? ఈ మొత్తాన్ని రికవరీ చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకున్నారు? అండర్ ప్రాసెస్ అని వ్రాయడం సరైనది కాదు. దీని మీద ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? జిల్లా కలెక్టర్లకు నోటీసులు ఇచ్చారా? జిల్లా స్థాయిలో హౌసింగ్ కార్పోరేషన్‌కు ఛైర్మన్‌గా జిల్లా కలెక్టరు ఉంటారు కాబట్టి ఎంతమంది జిల్లా కలెక్టర్లకు షో-కాజ్ నోటీసులు జారీ చేశారు? ఎంతమంది డీ.ఎంలను, డీ.ఈలను సస్పెండ్ చేశారు? At least pending enquiry లో ఎంతమందిని సస్పెండ్ చేశారు. ఏఏ అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంది? ఎప్పుడైతే సర్వేలో ఇన్ని లక్షల ఇళ్లు బోగస్‌వన్నీ తేల్చారో, ఆ బోగస్ ఇళ్లు క్లెయిమ్ చేసిన వారి నుండి, బోగస్ లబ్ధిదారుల నుండి ఆర్.ఆర్ యాక్టు ప్రకారం రికవరీకి చర్యలు తీసుకున్నారా? తీసుకుంటే, ఎంతమంది లబ్ధిదారులకు నోటీసులు జారీ చేశారు? ఈ వివరాలన్నీ కూడా మంత్రి గారి సమాధానంలో పొందుపరుస్తారని ఆశించాం. కాని ఏవీ కూడా సమాధానంలో పొందుపరచలేదు. మిగిలినవి ఏవైతే ఉన్నాయో.. ఆన్‌లైన్‌లో నమోదు కానటువంటివి, మంజూరు చేసినటువంటి 17 లక్షల ఇళ్లు ఇక రద్దు అయిపోయినట్లే అని, వాటి గురించి మరల వెనుకకు చూచే పరిస్థితి లేదని చెప్పడ ం జరిగింది. అయితే, రీ-సర్వే చేయడానికి నిర్ణయం తీసుకున్నామని చెబుతున్నారు. రీ-సర్వే చేస్తున్నారా? ఇంకా దీనిలో చాలా మోసం ఉందనేది మా తాలూకు ఆరోపణ.

మిస్టర్ ఛైర్మన్ : వీరభద్రరావు గారూ, మీరే స్టేట్‌మెంట్ ఇస్తున్నట్లున్నది.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇవ్వకపోతే మేమే ఇస్తాం. తప్పదు కదా! మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌నే రిపీట్ చేస్తున్నాను. మంత్రిగారు ఒకచోట చాలా చక్కగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. We will appreciate him for that. మంత్రిగారు బయట చెప్పిన దానిని సభలో పెట్టలేదనేదే మా బాధ. ఈరోజు ప్రభుత్వం వాస్తవంలోకి వెళ్లడం మంచిది. పెద్ద ఎత్తున డబ్బు దుర్వినియోగం అవుతుందనీ, వీటంతటిని రికవరీ చేయమని గతంలో కూడా చెప్పడం జరిగింది. దీని వల్ల అర్హులైన వారు దెబ్బతింటున్నార నీ, చాలా నిధులు ప్రక్కదారిపడుతున్నాయని చెప్పడం జరిగింది. అందుచేత, ఇంకా అనర్హులు చాలా మంది ఉన్నారు. థర్డ్ పార్టీ ద్వారా విచారణ చేస్తున్ననటువంటి సందర్భాలలో కొన్నిచోట్ల లాలూచి పడుతున్నారు. ఇంకా కొన్ని దాస్తున్నారు. కాబట్టి, రీ-సర్వే చేసి ఇంకా మరింత లోతుగా వెళ్లడానికి ప్రయత్నం చేస్తారా అని అడుగుతున్నాను. రెండవది, అర్హులైన వారికి ఇళ్లు తిరిగి మంజూరు చేయడానికి తీసుకున్న చర్యలు ఏమిటి? ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ సంవత్సర కాలంలో ఒక ఇందిరమ్మ ఇంటిని కూడా మంజూరు చేయలేదు. ఇప్పటికే చాలా ఆలస్యమైంది. అందుచేత, అర్హులైన వారిని గుర్తించారా? గుర్తిస్తే ఎంతమందిని అర్హులుగా గుర్తించారు? వారికి ఎప్పటిలోగా ఇళ్లను మంజూరు చేస్తారు?

శ్రీ సి. శిల్పా మోహన్ రెడ్డి : అధ్యక్షా, పెద్దలు, గౌరవ సభ్యులు దాడి వీరభద్రరావు గారు మాట్లాడుతూ, అడిగిన సభ్యులు ప్రశ్నలకు సరైన సమాధానాలు రావడం లేదని అనడం జరిగింది. గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నను ఒకసారి చదువుతాను మీరు చూడండి. 'ఇందిరమ్మ పథకం క్రింద ఒక్కొక్క జిల్లాలో మండలాల వారీగా మంజూరైన, పూర్తి అయిన, రద్దు అయిన గృహాల సంఖ్య ఎంత? బూటకపు అనర్హులుగా

గుర్తించిన వారి సంఖ్య ఎంత? ప్రశ్నలో ఎక్కడైనా సర్వేలో బూటకపు అని కాని, అనర్హులైన లబ్ధిదారులను ఎంతమందిని తేల్చారనే విషయం రాలేదు. అయినా ప్రశ్న దీని మీదనే ఉంటుందనే ఉద్దేశ్యంతోనే జాగ్రత్తపడి సభకు రావడం జరిగింది. దీని మీద దగ్గదగ్గరగా రెండు గంటలు తర్జనభర్జన పడ్డాము. ప్రశ్న అంతా కరెక్టుగా ఉంది కాదనడం లేదు. ఇంటిగ్రేటెడ్ సర్వే అని కాని, సర్వేలో తేలినటువంటి నిజమైన లబ్ధిదారులు కాని వారు ఎంతమంది అనేది రాలేదు. దాని వల్ల ఈ ప్రశ్నకు సమాధానం కొంత ఇబ్బందిగా ఉంది అధ్యక్షా.

ఉ. 10.20

SRI DADI VEERABHADRA RAO: The Hon'ble Minister is pointing out with regard to my question credibility. Once again I will read out my question Sir.

a) The number of houses sanctioned, completed and cancelled under Indiramma Scheme and number of false and ineligible beneficiaries identified in each District, Mandal-wise.

b) Total amount misused in such cases?

ఆ సమాచారం మొత్తం మీరు ఇవ్వాలి కదా! సర్వే చేశారా? లేక అధికారుల ద్వారా తెలుసుకున్నారా? థర్డ్ పార్టీ ద్వారా ఎన్‌క్వైరీ చేశారా అని నేను అడగలేదు. అసలు ప్రభుత్వం గుర్తించిందా లేదా? ఎన్ని గుర్తించడం జరిగింది?

MR. CHAIRMAN: At least it will take half -an -hour discussion. The subject is eligible but it cannot be answered in the supplementary. You have raised basic point. I am allowing only half-an-hour discussion on this subject.

శ్రీ దాడి వీరభద్రరావు : నేను వేసిన ప్రశ్న సమగ్రంగా లేదు అనే మాటను మినిస్టరు గారు విత్‌డ్రా చేసుకోవాలి. నేను వేసిన ప్రశ్న సమగ్రంగా ఉందా లేదా, మినిస్టరు గారు ఇచ్చిన సమాధానం సమగ్రంగా ఉందా లేదా అనే దానిపై ఛైర్మన్ గారు ఒక రూలింగ్ ఇవ్వాలి సార్. అయితే మంత్రిగారు విత్ డ్రా చేసుకోవాలి, లేదా తమరు రూలింగ్ అన్నా ఇవ్వాలి.

MR. CHAIRMAN : I will give my ruling.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ వై. వి.బి. రాజేంద్ర ప్రసాద్ తదితరులు మైక్ ఇవ్వడం లేదంటూ అనసాగారు)

శ్రీ దాడి వీరభద్రరావు : నేను వేసిన ప్రశ్న తప్పా? మైక్ ఇవ్వండి సార్. తమరు మా మాటలు వింటున్నా కూడా మైక్ ఆపరేటర్లు ఇవ్వడం లేదు. ఛైర్మన్ గారు వింటూ మైక్ ఇవ్వండి అని అనాలి. అంటేనే వారు ఇస్తారు.

(అంతరాయం)

మంత్రిగారు అధికారులు చెప్పిన దాన్నే చెబుతున్నారు. ఇది సమగ్రంగా లేదు, సర్వే జరగలేదు, ఇన్ అప్రాప్రియేట్‌గా ఉంది అని అంటే బాగుండలేదు. మేము అడిగిన దానికి వారు ఇంకా ఎక్కువ చెప్పడానికి ప్రయత్నం చెయ్యాలి. అలా కాకుండా ఏదో టెక్నికల్ పాయింట్ తీసుకొని ఇందులో సమగ్రంగా లేదు, మేమింతే చెబుతాము, ఇంతకంటే చెప్పము అంటే ఎలా? మానేయండి, అసలు క్వశ్చన్ అవర్ తీసేయండి.

MR. CHAIRMAN : I will allow only half-an-hour discussion on this subject. Chukka Ramaiah garu I am not allowing you.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, మంత్రిగారు ప్రశ్నే తప్పు అన్నారు, అందుకు సమాధానం చెప్పవలసిన అవసరం నాకున్నది సార్. మేము ఆయా నియోజకవర్గాలలో తిరిగి సమాచారం సంపాదించుకొని, కలెక్టర్ల దగ్గర ఇన్ఫర్మేషన్ వ్రాసుకొని అడుగుతున్నాము. అంతేగానీ, ప్రశ్నే తప్పని అంటే ఎలా?

మిస్టర్ ఛైర్మన్ : ప్రశ్నే తప్పని కాదు, సమాచారం వచ్చిన మేరకు సమాధానమిచ్చామని మంత్రిగారి అభిప్రాయం అంతేగానీ మీరు తప్పు ఆయన రైటు అని కాదు.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, ఎంత మంది తప్పుడు అర్హతలేని లబ్ధిదారులను గుర్తించారు? అట్టి కేసులలో దుర్వినియోగం అయిన మొత్తం ఎంత? ఆ రెండు ఫిగర్స్ చెప్పమనండి సార్.

MR. CHAIRMAN : I will post it the day-after-tomorrow. దీని మీద డిస్కషన్ ఎందుకు?

శ్రీ దాడి వీరభద్రరావు : సమాధానం చెప్పమనండిసార్. చెప్పకపోతే ఎలా? ఎంతమందిని గుర్తించారు? అల్‌రెడీ మంత్రిగారు సభ బయట వీటికి సమాధానం చెప్పారు. ఇదేమీ రహస్యం కాదు. ఉన్నటువంటి దాన్ని చెప్పమని కోరుతున్నాము. దుర్వినియోగం అయిన మొత్తం ఎంతో స్పష్టంగా చెప్పాలి, అధికారులపై ఎటువంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలి.

శ్రీ సి. శిల్పా మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఈ మధ్యనే జరిగిన ఇంటిగ్రేటెడ్ సర్వేలో ఒక్క ఇందిరమ్మ ఇళ్ల మీదనే కాకుండా, పెన్షన్లు, రేషన్ కార్డులపై జరిగింది. మాకు పూర్తి సమాచారం అందలేదు. ప్రాథమిక అంచనాలో 12,60,120 అనుకున్నప్పుడు 6,61,864 తరువాత గ్రామ సభలలో అర్హులుగా తేల్చారు. అందులో అనర్హులైన వారు మాత్రం 1,34,394. ఇంకా గ్రామసభలలో తేల్చనివి 4,63,867 ఉన్నాయి. వీటికి సంబంధించి గ్రామసభలు జరిగిన తరువాత పూర్తి అంచనాకు రావడం జరిగింది. రమారమి మాకు తెలిసినంతవరకూ 1,34,394 ఇన్‌ఎలిజిబుల్ అని తేలింది. ఇంకో యాభైవేలు పెరిగి బహుశ రెండు లక్షల వరకూ రావచ్చునని తేలింది. ఇంకా పూర్తి సమాచారం రాలేదు కాబట్టి, వీటి మీద అమౌంట్స్ మేము తేల్చి చెప్పలేకపోతున్నాము. తరువాత మరో విషయమేమంటే – చాలామంది ఇళ్లు కట్టుకున్నారు, అమౌంట్ శాంక్షన్ చెయ్యలేదని కొంతమంది సభ్యులు అన్నారు. ఈ సంవత్సరం మా టార్గెట్ – 6,91,922 ఇళ్లు. అందులో ఇందిరా ఆవాస్ యోజనకు (ఐఏవై) సంబంధించి 2,57,104. ఈ సంవత్సరం ఇప్పటివరకూ నిర్మించిన గృహాలు 1,35,327. ఇవి కాకుండా ఎలక్షన్లముందు దాదాపు అన్ని పార్టీల సభ్యులు ప్రామిస్ చేసినవి బేస్‌మెంట్ లెవల్‌లో, రూఫ్ లెవల్లో ఇతర దశలలో ఉన్నాయి. ఆరవ తారీఖున పెద్దలు రోశయ్యగారు ఒక రెవ్యూ మీటింగ్ పెట్టినప్పుడు ఇంకా ఇళ్లు ఇవ్వవలసినవి మూడు నుండి మూడున్నర లక్షల వరకూ తేలుతున్నాయి వాటికి బిల్లులు ఇవ్వలేకపోతున్నామని మేము చెప్పినప్పుడు దానిపై స్పందించి ఒక జి.వోను ఇవ్వడం జరిగింది. వివిధ దశలలో ఉన్న 3,00,539 ఇళ్లకు బిల్లులు ఇవ్వబోతున్నామని తెలియచేస్తున్నాను. ఇది కొత్తగా శాంక్షన్ చేయడం జరిగింది. ఇది మన ప్రియతమ ముఖ్యమంత్రి పెద్దలు శ్రీ రోశయ్యగారు తీసుకున్న నిర్ణయం . ఆరవ తారీఖున తీసుకున్న నిర్ణయం ఇది . అర్హులు, అనర్హులు మొత్తం ఎంతమంది

అని తెలిసిన తదుపరి పెద్దలు అడిగిన మొత్తం సమాచారం పూర్తిస్థాయిలో సభకు అందించబడుతుందని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : (న్యూస్ పేపర్ క్లిపింగ్స్ చూపిస్తూ) అధ్యక్షా, మంత్రిగారి ఫోటోతో వచ్చిన స్టేట్‌మెంట్ ఇది. మేము డిస్కషన్‌కు వెళ్లడం లేదు. మంత్రిగారు బయట క్లియర్‌గా చెప్పిన విషయాలు సభలో రిఫ్లెక్ట్ కాలేదనేది మా అభిప్రాయం. బయట చెప్పడం వేరు, సభలో చెప్పడం వేరు కదా సార్. సంవత్సరానికి యాభై రోజులు సభ జరిగితే, యాభై రోజులు మాట్లాడిన విషయాలే నిజాలు. బయట మాట్లాడినవి అబద్ధాలా?

(అంతరాయం)

ఉ. 10.30

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, బోగస్ కార్డులను ఏరివేయాలని మంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈలోపలే దానిమీద ఏ రకంగా మానిప్యులేట్ జరిగింది? ఈ మానిప్యులేషన్ చేసింది రెండు లక్షలకి, ఒక లక్షే ఎందుకు అయిపోయింది. గ్రామ సభలలో అందరూ కలిసి కూర్చుని మేము డిసైడ్ చేసేశాము, ఇవన్నీ ఎలిజిబుల్ అన్నంత మాత్రాన ఎలిజబుల్ అయిపోతాయా? ఫీల్డ్ మీద చేసిన ఇన్వెస్టిగేషన్ ఏమయింది? దాని ప్రకారం సర్వే చేసి, ఇన్వెస్టిగేషన్ చేసిన అంకెలు గ్రామ సభలలో అన్నీ తేలిపోయి, అవన్నీ తప్పులు, మీరు చేసిన సర్వే తప్పులు అని తేల్చేటటువంటి విధానం సరైనదేనా? పోనీ, మీరు సర్వే చేసి తేల్చినటువంటి వాటి మీద అయినా చర్యలు తీసుకున్నారా? విశాఖ పట్టణంలోనూ, యలమంచిలిలోను ఇతర చోట్ల ఇద్దరు, ముగ్గురు ఏ.ఈ.లను సస్పెండ్ చేశారు. సస్పెండ్ చేసిన వారిని తిరిగి తీసుకున్నారు. అంటే ఎంత మందికి పనిష్‌మెంట్లు ఇచ్చారు? వాళ్ళని రీ-ఇన్‌స్టేట్ చేశారా? ఇవన్నీ రిప్లైలో అసమగ్రంగా ఉన్నాయి? సమగ్రంగా రిప్లై ఇవ్వమని మేము అడుగుతున్నాము. ఇందుకు తమరే ఒక డైరెక్షన్ ఇవ్వాలి.

శ్రీ సి. శిల్పా మోహన్ రెడ్డి : గౌరవ సభ్యులు అడిగిన దానికి సమాధానంగా ఇంటిగ్రేటెడ్ సర్వేలో కరెక్ట్‌గా తేల్చలేకపోతున్నామంటున్నాము కానీ, మిస్ అప్రాప్రియేషన్ అయిన కేసులు ఉన్నాయి. వాటి గురించిన సమాచారం ఇస్తాను. ఇందులో థర్డ్ పార్టీ ద్వారా, డిపార్టుమెంట్ల ద్వారా విచారణ జరిగితే, 902 కేసులు రావడం జరిగింది. అందులో మిస్ అప్రాప్రియేషన్ జరిగిన అంచనా విలువ సుమారు రూ.46,000 కోట్లు అని తేలింది. అందులో విచారణ చేపట్టి సస్పెండ్ చేసిన ఉద్యోగులు మొత్తం 281 మంది. అందులో డి.ఈలు – 19, ఏ.ఈ.లు – 122, వర్క్ ఇన్‌స్పెక్టర్లు – 139, సీనియర్ అసిస్టెంట్ – 1. ఉద్యోగాల నుంచి తొలగించబడిన ఉద్యోగులు కూడా సుమారు 58 మంది, తొలగించబడిన అవుట్ సోర్సింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్లు 362 మంది, రిజిస్టరైన క్రిమినల్ కేసులు 213. అందులో ఉద్యోగులపై 60, వర్క్ ఇన్‌స్పెక్టర్లపై 53 మిగిలిన వారు 80మంది వరకూ ఉన్నారు. ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్‌కి కూడా క్లియర్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. ఎక్కడైతే మిస్ అప్రాప్రియేషన్ జరిగిందో వాటిమీద తీవ్రమైన క్రిమినల్ కేసులు పెట్టడడమే కాకుండా, ఆర్ఆర్ యాక్ట్ ద్వారా తిరిగి ఆ సొమ్మును రాబట్టడానికి జీవో ఒకటి ఇవ్వడం జరిగింది. ఈ సమాచారం అంతా మిస్ అప్రాప్రియేషన్ వరకు మాత్రమే ఇవ్వగలుగుతున్నానని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, మంత్రిగారు చెప్పను, చెప్పను అంటూనే చాలా సమాచారం వరసపెట్టి చెప్పారు, చాలా సంతోషం. వారి దగ్గర సమాచారం పూర్తిగా ఉంది, లేకపోలేదు. ఏది ఏమైనా, ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ సర్వే పేరుతో కాదు, పూర్తి స్థాయిలో డిపార్టుమెంట్ పరంగా ఏ చర్యలు తీసుకుంటారో ఆ చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారు. విఫలమయ్యి, రికవరీ చేయడంలో కూడా విఫలమయ్యారు. ఎక్కడైతే బోగస్ లబ్ధిదారులు ఉన్నారో, వారందరినీ కూడా వెరిఫై చేసి, పూర్తి స్థాయిలో గుర్తించవలసిన అవసరం ఉంది. అందులో వైఫల్యం చెందారు. అదేవిధంగా అర్హత కలిగిన క్రొత్త లబ్ధిదారులను గుర్తించడంలో కూడా మీరు విఫలమైనట్లుగా మీరు ఇచ్చిన సమాధానంలోనే ఉంది కాబట్టి ప్రభుత్వం తాలూకు ఇన్ఎఫిషియెంట్ విధానానికి మేము విచారం వ్యక్తపరుస్తూ, దానిపట్ల మా నిరసనను తెలియపరుస్తూ మేము వాకౌట్ చేయడం లేదు, కూర్చుంటున్నాము.

(సభలో నవ్వులు)

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, పబ్లిక్ అమౌంట్ మిస్అప్రాప్రియేట్ అయినట్లు కలెక్టర్ ఒక నిర్ధారణకు వస్తే, తప్పుచేసిన వారిపైన యాక్షన్ తీసుకోవడానికై, ప్రభుత్వం కలెక్టరుకు అధికారం ఇవ్వదలచుకున్నాదా అనేది నా ప్రశ్న.

శ్రీ చేరుపల్లి సీతారాములు : షార్ట్ డిస్కషన్‌కి అవకాశం ఇవ్వండి.

శ్రీ సి. శిల్పా మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఈ విషయమై ఇంతకుముందే గౌరవ సభ్యులకు చెప్పడం జరిగింది. క్రిమినల్ కేసులు పెట్టే విషయంలో కానీ, ఆర్.ఆర్. యాక్ట్ ఉపయోగించుకోవడంలో కానీ పూర్తి అధికారాలు కలెక్టర్‌కు ఇవ్వడం జరిగింది. ఈ విషయంలో పూర్తి అధికారాలు కలెక్టరుకు ఉన్నాయని మరల గౌరవ సభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ : అధ్యక్షా, షార్ట్ డిస్కషన్‌కి అవకాశం ఇవ్వండి.

MR. CHAIRMAN : I will take a decision on this later. I have already given 35 minutes. I am not allowing now. I called the names those who put the questions. (Addressing Sri Y.V.B. Rajendra Prasad) Your name was not there. I cannot decide immediately. I will go through the records during Tea break. You have taken 35 minutes. ....Alright then, I will allow. Do You want to run the House in this way?....

(అంతరాయం)

<u>సమాచార చట్టం క్రింద జెడ్.హెచ్.డి.సి.ల నమోదు</u>

ప్రశ్న నెం. 12 (4219)
శ్రీ బి. చంగల్ రాయుడు (అసెంబ్లీ) ;

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని జెడ్.హెచ్.డి.సి.లను సహకార చట్టం క్రింద రిజిస్టరు చేసిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, రాష్ట్రంలోని సభ్యత్వాల జిల్లావారీ వివరాలేమిటి;

ఇ) ఈ సంస్థల కోసం ఎన్నికలు నిర్వహించేందుకు ఏదేని ప్రతిపాదన ఉందా?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్) :

అ) అవునండీ.

రాష్ట్రంలోని చిత్తూరు, కడప జిల్లాలలో మాత్రమే జిల్లా హరిజనాభివృద్ధి సంస్థలు (జెడ్.హెచ్.డి.సి.లు) రిజిస్టరై వరుసగా 1976, 1993 వరకు పనిచేశాయి.

ఆ) చిత్తూరు జిల్లాలోని జెడ్.హెచ్.డి.సి. సభ్యత్వాలు ఈ విధంగా ఉన్నాయి :

ఏ – తరగతి సభ్యులు : 5,510

బి – తరగతి సభ్యులు : ఎవరూ లేరు.

ఇ) కడప జిల్లాలోని జెడ్.హెచ్.డి.సి. సభ్యత్వాలు ఈ విధంగా ఉన్నాయి :

ఏ – తరగతి సభ్యులు : 19,500

బి – తరగతి సభ్యులు : 50,000

ఈ)లేదండీ.

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, కో–ఆపరేటివ్ యాక్ట్ క్రింద రిజిస్టర్ అయిన జిల్లా హరిజన డెవలప్‌మెంట్ కార్పొరేషన్లలో సభ్యత్వాలకు సంబంధించిన అంకెల విషయమై గౌరవ మంత్రిగారు సభ దృష్టికి తెచ్చారు. జిల్లాలలో హరిజనాభివృద్ధి సంస్థ అనే సిస్టం ఒకటి ఉండేది. దానిని ఎందుకు రద్దు చేయవలసి వచ్చిందో చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. అయితే మంత్రిగారు ఇవి కడప, చిత్తూరు జిల్లాలలో పనిచేస్తున్నాయని అంటున్నారు, చాలా సంతోషం. అధ్యక్షా, అక్కడ సభ్యత్వం the very purpose of the Cooperative Societies will be defeated and it will lose the meaning of sanctity and sanctorum of Cooperative Societies, if we do not conduct the elections. 19,500 మంది సభ్యులు ఉన్న కడప జిల్లాలో ఎలెక్షన్ జరిపించి, ఒక ఎలెక్టెడ్ రిప్రజెంటేటివ్‌ని దానికి ఛైర్మన్‌గా పెట్టవలసిన బాధ్యత ఉంది. అదేవిధంగా చిత్తూరు జిల్లాలో ఏ – తరగతికి చెందిన సభ్యులు సుమారుగా 5,500 మంది ఉన్నారు. 25 మంది సభ్యులు ఉన్నటువంటి హౌసింగ్ సొసైటీకేమో మీరు ఎన్నికలు జరుపుతారు, 19,500 మంది హరిజనులు ఉన్న వారికి మీరు ఎన్నికలు జరపరా? కేవలం వారు ఎస్.సి.లు కాబట్టి వారికి ఎన్నికలు జరపరా? వాళ్ళల్లో వాళ్ళకి రిప్రెజెంటేటివ్ ఉండడానికి వీలు లేదా? జిల్లా స్థాయిలో అధికారుల చేతుల్లోనే ఆ అధికారాన్ని పెడదామా? My humble suggestion to the Government once again జిల్లా హరిజనాభివృద్ధి సంస్థను తీసుకువచ్చి అన్ని జిల్లాలలో కూడా ఒక్క చిత్తూరు, కడప జిల్లాలలోనే కాకుండా వాటికి కో–ఆపరేటివ్ యాక్ట్‌కు ఉన్న నార్మ్స్ ప్రకారం ఎన్నికలు జరిపించి, ఎన్నికల ప్రతినిధిని అక్కడ ఛైర్మన్‌గా పెట్టించి, ఇ.డి. జెడ్.హెచ్.డి.సి.ని అక్కడ, అతని క్రింద ఆఫీసర్‌గా పెట్టాలి. మీరు అక్కడ ఎన్నికలు జరుపుతారా, జరపరా? జరిపితే ఎప్పటిలోగా ఎన్నికలు జరుపుతారు? ఎప్పటిలోగా పునరుద్ధరిస్తారనే విషయాలపై సమాచారాన్ని సభ దృష్టికి తీసుకురావలసిందిగా, దీనికి ఒక assurance ఇవ్వవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పిల్లి సుభాష్ చంద్ర బోస్ : అధ్యక్షా, ఈ హరిజన డెవలప్‌మెంట్ కో–ఆపరేటివ్ సొసైటీలు అనేవి రాష్ట్రంలో ఒక్క చిత్తూరు, కడప జిల్లాలలో మాత్రమే కో–ఆపరేటివ్ సొసైటీస్ యాక్ట్ ద్వారా రిజిస్టరై, తరువాత 1976లో ఎస్.సి. కార్పొరేషన్‌లో District Scheduled Caste Service Co-operative Societyలో చిత్తూరు జిల్లా యొక్క సంస్థ మెర్జ్ అయ్యింది. కడప జిల్లాకు సంబంధించి 1993లో ఎస్.సి. సొసైటీలో మెర్జ్

అయిపోయినాయి. అందువలన ప్రస్తుతం సొసైటీలు లేవు. రాష్ట్రంలో చిత్తూరు, కడప జిల్లాలలో మాత్రమే కో-ఆపరేటివ్ సొసైటీల ద్వారా రిజిష్టర్ చేయడం, తరువాత వాటిని ఎస్.సి. కార్పొరేషన్‌లో మెర్జ్ చేయడం జరిగింది. అందువలన సొసైటీలే లేవు. అన్నీ మెర్జ్ అయిపోయినాయి.

శ్రీ బి. చంగల్ రాయుడు ః అధ్యక్షా, కో-ఆపరేటివ్ సొసైటీ యాక్ట్ ప్రకారం జిల్లాకు ఒక యూనిట్‌ను తీసుకువచ్చారు. ఇప్పుడు రాష్ట్ర ఎస్.సి. కార్పొరేషన్‌లో వాటిని మెర్జ్ చేశారు. ఏ సంవత్సరంలో మెర్జ్ చేశారు అన్న విషయాన్ని కూడా మంత్రిగారు చెప్పారు.

ఉ. 10 .40

వాటిని మళ్లీ జడ్‌హెచ్‌డిసిల క్రిందకు తెచ్చి అక్కడ ఉన్న సభ్యులతో ఎన్నికలు జరిపించి, వారికి భారత ప్రభుత్వం కేటాయించే ప్రతిపైసా వారికే ఇస్తే తప్ప, జిల్లాస్థాయి, క్షేత్రస్థాయి అభివృద్ధి జరగదని పూర్తిగా నమ్మేవాడిని. సభ్యులు కూడా ఏకీభవిస్తున్నారు. దయచేసి దీనిని పునరుద్ధరించాలని మంత్రిగారిని తమద్వారా రిక్వెస్ట్‌చేస్తున్నాను.

శ్రీ పి. సుభాస్‌చంద్ర బోస్ ఃఅధ్యక్షా, ఇది కేవలం ఎస్‌సిలకు మాత్రమే వర్తిస్తుంది. Any person who is above 18 years of age and belong to the Scheduled Caste, Scheduled Tribe and Back Ward community or a Physically Handicapped of any community can become a Member. ఇందులో ఫిజికల్లీ హ్యాండిక్యాప్డ్ పర్సన్స్ అని కాకుండా జిల్లా ఎస్‌సి సొసైటీలు కేవలం ఎస్‌సి ప్రయోజనం కోసమే పెట్టారు. కాబట్టి ప్రత్యేకంగా దీనిని మళ్లీ లైవ్ చేయాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఎస్‌సి సొసైటీలు అదేపని చేస్తున్నాయి. ఎస్‌సి కార్పొరేషన్‌లో మెర్జ్ చేయడమైంది. అసలు సొసైటీనే లేదు.

SRI B. CHENGAL RAYADU: Zilla Harijan Development Corporation is exclusively for Scheduled Castes and so also the Tribal Welfare Corporation is for the Tribals, Physically Handicapped Cooperation Federation is exclusively for Physically challenged persons. ఫిజికల్లీ హ్యాండీకాప్డ్ ఎస్‌సిలలోకూడా ఉంటారు కాబట్టి సబ్సిడి, మార్జిన్ రెండు కూడా దాని ద్వారా తీసుకుంటున్న పరిస్థితి ఉంది. కాబట్టి ఎక్స్‌క్లూజివ్‌గా ఎస్‌సి జడ్‌హెచ్‌డిసిలు తెచ్చి ఆ సభ్యత్వంతో ఎన్నికలు జరిపించాలని కోరుతున్నాను.

SRI P. SUBHASH CHANDRA BOSE: Sir, the District Scheduled Caste Cooperative Societies are only for the Scheduled Caste people. Many socially or economically backward class people were also the Members in the said Society. వేరే సొసైటీ అవసరం లేదు. ఇది వరకు సోషల్లీ బ్యాక్‌వర్డ్ కమ్యూనిటీలు కూడా ఉండేవి.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు ః అధ్యక్షా, మేము గానీ ఇంకొకరు గానీ హరిజనులు అంటే తప్పు, దళితులు అనాలని గతంలో రూలింగ్ ఇచ్చారు. మీకు సౌలభ్యం కోసం చెబుతున్నాను. దీనిని ఏమన్నా మారుస్తారా? ఆ ప్రకారం చూస్తే జిల్లా హరిజన డెవలప్‌మెంట్ సంస్థ లేదని అంటారు. అనడం చట్టప్రకారంగా నిషేధం .

Q. No. 13 (4277)

MR. CHAIRMAN: LCQ No. 4277 is postponed at the request of the Member.

**BOTANICAL PARK, HYDERABAD**

Q. No. 14 (4215)

SRI GIDUGU RUDRA RAJU (EAST GODAVARI):

WILL THE MINISTER FOR FOREST, ENVIRONMENT, SCIENCE AND TECHNOLOGY BE PLEASED TO STATE:

a) Whether it is a fact that a Botanical Park has been established in Hyderabad; and
b) If so, the time required for completion of the project and the details of employment being generated by the project?

MINISTER FOR FOREST, ENVIRONMENT, SCIENCE AND TECHNOLOGY (SRI P. RAMACHANDRA REDDY)

a) Yes, Sir.
b) The time schedule fixed by the Government is (4) years i.e. from 19.08.2008 to 19.08.2012. Employment likely to be generated from the project is 4,93,000 man days over a period of four years.

(No Suplimentaries)

**SANCTION OF SCHOLARSHIPS**

Q. No. 15 (4191)

SRI PATURI SUDHAKAR REDDY (GUNTUR), SRI T.G.V. KRISHNA REDDY, SRI CHUKKA RAMAIAH;

WILL THE MINISTER FOR SOCIAL WELFARE BE PLEASED TO STATE:

a) Whether it is a fact that corruption is taking place in district and local level offices due to delay in sanctioning scholarships;

b) Whether there is any proposal to sanction amounts of Scholarships and tuition fee reimbursement through online after thorough verification of all the Certificates at the time of admission?

MINISTER FOR SOCIAL WELFARE (SRI P. SUBHASH CHANDRA BOSE)

a) No, Sir.

b) Yes, Sir.

శ్రీ పాటూరి సుధాకర రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు సహజధోరణిలో సమాధానం ఇచ్చారు . ఇంతకుముందు ఎల్ ఓపిగారు చెప్పారు . సమాధానం అవునండీ, లేదండీ, ఉత్పన్నం కాదండీ ఈ సమాధానాలతో మేము సంతృప్తి చెందడంలేదు . ఇది మంత్రిగారికి తెలుసు . అవినీతి జరుగుతున్న విషయం వారికి తెలుసు . అయినా సమాధానం లేదండీ అని చెప్పాల్సి వస్తుంది . అందుకే లేదని చెప్పారు . ఇక్కడ ప్రొఫెషనల్ స్టూడెంట్స్‌కు ఒకవిధంగా, నాన్ ప్రొఫెషనల్ స్టూడెంట్స్‌కు ఒకవిధంగా ఉంది . నాన్ ప్రొఫెషనల్ స్టూడెంట్స్ లిస్ట్ ఆన్‌లైన్‌లో పెడితే అందులో అవినీతి జరగడానికి అవకాశం ఉండదు . మీరే అవునని ఒప్పుకున్నారు . నాన్ ప్రొఫెషనల్ స్టూడెంట్స్ లిస్ట్ ఆన్‌లైన్‌లో పెట్టి, ఎలిజిబుల్ లిస్ట్ ముందే ప్రకటించితే అవినీతి జరగడానికి అవకాశం ఉండదు . అటువంటి చర్య ఏమన్నా తీసుకుంటారా లేదా అని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : ప్రొఫెషనల్, నాన్ ప్రొఫెషనల్ స్టూడెంట్స్ అందరి లిస్ట్ ఆన్‌లైన్‌లో ఉంచాము . మ్యాన్యువల్ సిస్టంలేదు .

శ్రీ పాటూరి సుధాకర రెడ్డి : అధ్యక్షా, డివిజన్ స్థాయిలో రూ. 100, జిల్లా స్థాయిలో రూ. 300 మొత్తం రూ. 400 లు ఇస్తే తప్ప ఎలిజిబుల్ లిస్ట్ రావడంలేదు .

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : అధ్యక్షా, ఇది ఆన్‌లైన్‌లో స్టూడెంట్స్, మరియు కాలేజ్ ఎకౌంట్‌కు వెళ్లిపోతుంది .

శ్రీ పాటూరి సుధాకర రెడ్డి : అధ్యక్షా, ఇంతవరకు మెనేజ్‌మెంట్‌కు ఎలిజిబుల్ లిస్ట్ రావడంలేదు . రాకపోవడం వలన అవినీతి జరుగుతున్నది . కాబట్టి ఎలిజిబుల్ లిస్ట్ నాన్ ప్రొఫెషనల్ కాలేజెస్‌కు కూడా ఆన్‌లైన్‌లో పెడితే అవినీతి జరగడానికి అవకాశం ఉండదు .

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : అధ్యక్షా, ఎలిజిబుల్ లిస్ట్ వెబ్‌సైట్‌లో పెట్టడం జరిగింది . తమరు ఒకసారి వెరిఫై చేయండి .

శ్రీ పాటూరి సుధాకర రెడ్డి : అధ్యక్షా, ఈ క్వశ్చన్ వేశాను కాబట్టి రాత్రి కూడా వెరిఫై చేశాను. చాలావరకు రాలేదు . నల్గొండ జిల్లా, సూర్యాపేట కాలేజ్ లిస్ట్ ఇంతవరకు రాలేదు . లిస్ట్ కాలేజ్ యాజమాన్యాలకు కూడా పంపడంలేదు . డౌన్‌లోడ్ చేసుకున్న తరువాత లిస్ట్ లేదని చెబుతున్నారు . 2009-10 లిస్ట్ ఇంతవరకు రాలేదు .

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : అధ్యక్షా, 22,30,000 స్టూడెంట్స్ అందరిపేర్లు ఈ సైట్‌లో ఉన్నాయి . The eligible list of candidates is available on the Website. లిస్ట్ లేదనే క్వశ్చన్ లేదు . ఉంది .

MR. CHAIRMAN: (Addressing Sri Paturi Sudhakar Reddy) Please verify and come with the proof to my Chambers so that I can talk to the Minister.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, రీ ఇంబర్స్‌మెంట్ ఫీజు ఆలస్యం కావడం వలన విద్యార్థుల కాన్ఫిడెన్స్ దెబ్బతింటుంది. వారి యాస్పిరేషన్ దెబ్బతింటుందని మీరు గుర్తించారా లేదా అని అడుగుతున్నాను.

శ్రీ టిజివి కృష్ణారెడ్డి : మినిస్టరుగారు చెబుతున్నది కరక్టేగానీ, ఇంకొక రెండు లక్షలమంది విద్యార్థులు బ్యాంకు ఎకౌంట్స్ తెరవలేదనే సమాచారం ఉంది . అది వెరిఫై చేశారా ? ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ విషయంలో కొన్ని కాలేజ్‌లు ఫీజు రీఇంబర్స్‌మెంట్ చేయని విద్యార్థుల పేరు తొలగించి, కాలేజ్‌కు రానివ్వకుండా చేయడం వాస్తవ మేనా?

శ్రీ జూపూడి ప్రభాకర రావు (నామినేటెడ్) : అధ్యక్షా, ఆన్‌లైన్ సిస్టం ద్వారా రూరల్ విద్యార్థులు జీరో బ్యాలన్స్ ఎకౌంట్ ఓపెన్ చేయాలని చెప్పారు . బ్యాంకువారు దానికి ఒప్పుకోవడంల్లేదు . రు . 1000 లు కావాలని అంటున్నారు . కంప్యూటరైజేషన్ అప్లికేషన్ భర్తీచేయడం రూరల్ ఏరియాలలో కష్టంగా ఉంటుంది . కాబట్టి మాన్యుయల్‌గా ఫిలప్ చేసేందుకు అనుమతి ఇవ్వాలి . ప్రభుత్వం అప్పనంగా కోట్ల రూపాయలు ఫీజు రీఇంబర్స్‌మెంట్ పేరుతో ఇస్తున్నది. కాలేజెస్ గవర్నమెంట్ నామ్స్ ప్రకారం విద్యార్థులకు ఫీజురావడం లేటయితే బెంచ్‌పైన నిలబెట్టి, ఎసైన్‌మెంట్, ఇంటర్నల్ మార్కులు కట్ చేస్తున్నారు . అందువలన మేనేజ్‌మెంట్ విద్యార్థులను ఇబ్బందిపెడితే అటువంటి కాలేజ్‌ని లిస్టౌట్ చేస్తామనే పద్ధతి అమలు చేస్తారా?

శ్రీ బి. వెంకటేశ్వర్లు (అసెంబ్లీ) : అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు చెప్పినట్లుగా నూరు శాతం పేర్లను సైట్ పెట్టింది అవాస్తవం . అధికారులు తప్పుడు సమాచారం మంత్రిగారికి ఇస్తున్నారు . ఇప్పటికీ పిల్లలు డబ్బులు ఇవ్వనిదే పని కావడంలేదు . దీనిపై థరోగా వెరిఫై చేయించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : అధ్యక్షా, అవాస్తవాలు చెప్పాల్సిన అవసరం మాకు లేదు. ఉన్న వాస్తవాలు చెబుతున్నాను . టోటల్ స్టూడెంట్స్ 22,30,000 . వీరంతా ఎకౌంట్స్ ఓపెన్‌చేశారు. 19.5 లక్షల ఎకౌంట్స్ ఉన్నాయి . ఇంకా 3. 69 ఎకౌంట్స్ వ్యాలిడేషన్ కావలసి ఉంది . తల్లిదండ్రులది, లేక స్నేహితులది ఎకౌంట్ నంబరు ఇచ్చినవి వ్యాలిడేట్ కాలేదు .

ఉ.10.50

వాటిని వ్యాలిడేట్ చేయమని చెప్పాము, అన్ని కాలేజీలకు ఆ ప్రకారంగా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము, స్టూడెంట్ యూనియన్స్‌కు చెప్పాము, ప్రెస్ ద్వారా కూడా చెప్పాము. అవన్నీ జరుగుతున్నాయి. కొన్ని కాలేజీలు ఇంకా రీఓపెన్ కాలేదు. మేము 2009-10 సంవత్సరానికి ఇచ్చాము, 2010-11 సంవత్సరానికి ఇంకా స్టార్ట్ కాలేదు.

అందుచేత ఇందులో దాపరికం చేయవలసిన అవసరం లేదు. ఎన్ని ఎరియర్స్ వున్నాయో చెబుతున్నాను, ఎంత రిలీజ్ అయిందో చెబుతున్నాను. ఈ విషయాలు అందరికీ కూడా తెలుసు. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఆదేశాలు ఇచ్చారు. ఆగస్టు నెలాఖరుకల్లా పాత ఎరియర్స్ క్లియర్ చేస్తామని చెప్పడం జరిగింది. అదంతా ప్రాసెస్ జరుగుతోంది. అమౌంట్స్ అన్నీ కూడా రిలీజ్ అవుతున్నాయి.

గౌరవ సభ్యులు ప్రభాకర రావు గారు చెప్పిన విషయానికి సంబంధించి స్పెసిఫిక్ ఇన్‌సిడెంట్స్ ఏమైనా వుంటే, ఏ కాలేజ్ విద్యార్థికైనా టి.సి.లు కాని, హాల్ టిక్కెట్లు కాని ఇవ్వకపోయినట్లయితే, ఆ కాలేజెస్ మీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇప్పటికే జిల్లా కలెక్టర్లకు అందరికీ ఆదేశాలు ఇచ్చాము. ఏ కాలేజ్‌లో అయినా ఫీజు రీఎంబర్స్‌మెంట్ గురించి ఇబ్బంది పెట్టినట్లయితే ఆ కాలేజ్ మీద చర్య తీసుకోమని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. అవసరమైతే ఆ కాలేజ్ అఫిలియేషన్‌ను రద్దు చేయడానికి కూడా వెనుకాడబోమని కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు కాబట్టి ఆ విషయంలో ఎటువంటి ఇబ్బందీ లేదని మనవి చేసుకుంటున్నాను. ఇక వెయ్యి రూపాయలు కడితే కాని బ్యాంకు అకౌంట్స్ ఓపెన్ చేయించడం లేదు అనే విషయానికి సంబంధించి మళ్లీ ఒకసారి నేను వెరిఫై చేయిస్తాను.

## REPORT OF PLANNING COMMISSION ON B.P.L. FAMILIES

Q. No. 16 (4153)

SRI JUPUDI PRABHAKARA RAO, SRI POTHULA RAMA RAO (PRAKASHAM)

WILL THE MINISTER FOR FOOD AND CIVIL SUPPLIES BE PLEASED TO STATE:

a) Whether the planning Commission has released statistics relating to below poverty line families;
b) If so, the number of BPL families in our State; the quantum of paddy allotted to our State as per the Report of the Planning Commission; and
c) the number of S.C. and S.T. families who are below the poverty line in our State; the basis on which food grains will be allotted to these families?

MINISTER FOR FOOD, CIVIL SUPPLIES, LEGAL METROLOGY AND CONSUMER AFFAIRS (SRI J. KRISHNA RAO)

a) Sir, the Below Poverty Line Estimates have not been received from the Planning Commission in the recent past. The present number of BPL households estimated are on the basis of the poverty estimates of the Planning Commission for 1993-94.
b) There are 190.80 lakh BPL families, including the Antyodaya AnnaYojana families existing in the State. Paddy is not being supplied by Government of India. A quantity of 87,674 MTs of rice under BPL and 54,524 MTs of rice under AAY category is being allotted by the Government of India every month.
c) Following are the details of SC and ST families who are having BPL ration cards as sper the details entered in the database.

i. SC : 33,65,001
ii. ST : 14,01,638

Foodgrains (rice) is being supplied to white ration cardholders @ 4 Kgs per unit and upto 20 Kgs per family per month as per the size of the family and 35 kgs of rice to AAY beneficiaries irrespective of size of the family. Upto 10 Kgs of wheat is being supplied to all BPL cardholders.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : అధ్యక్షా, ఇటీవలి కాలంలో కాగ్ రిపోర్టులో ఐరిష్ కార్డుల విషయంలో జరిగిన అవకతవకలకు సంబంధించి, ఒక నిర్వీర్యమైన వ్యవస్థగా మారిపోయింది, కోటాను కోట్ల రూపాయలు ఐరిష్ కార్డుల ద్వారా దుర్వినియోగం అయిపోయిందని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈ కౌన్సిల్‌లోనే కాగ్ రిపోర్టును ఇవ్వడం జరిగింది. As per the norms of the Central Government, the Planning Commission has clearly said and gave full details to the State Government.

మంత్రిగారు సమాధానం చెబుతూ ప్లానింగ్ కమిషన్ ద్వారా మాకు ఏమీ అందలేదు ఒక్క 1993-94 సంవత్సరంలో తప్ప అన్నారు. ప్లానింగ్ కమిషన్ బిపిఎల్‌కు డెఫినిషన్ చెబుతూ, బిపిఎల్ లో వున్న కుటుంబాలు, వ్యక్తులు ఎవరు అంటే, ఒక్క ఆదాయానికి సంబంధించి సర్టిఫికెట్ తెచ్చుకునే వారు మాత్రమే కాదు, ఈ ప్రభుత్వం వారి హెల్త్ మీద ఖర్చు పెడుతున్న విధానం, వారి విద్య మీద ఖర్చు పెడుతున్న విధానం, ఈ రెండూ కూడా కన్సిడరేషన్‌లోకి తీసుకుని బిపిఎల్ కుటుంబాలను ఐడెంటిఫై చేయమని చెప్పడం జరిగింది.

శ్రీ జూపల్లి కృష్ణారావు : సర్, 1997లో ఈ టార్గెటెడ్ పిడిఎస్ బిపిఎల్ క్రింద నేషనల్ యావరేజ్ 35.97 శాతం క్రింద డిక్లేర్ చేయడం జరిగింది. స్టేట్ యావరేజ్‌కు సంబంధించి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చిన రిపోర్టు ప్రకారం 22.19 బిపిఎల్ కుటుంబాలు వుంటే, రాష్ట్రానికి సంబంధించి, గౌరవ సభ్యులు ప్రశ్నించినట్లుగా, ఎస్‌సి, ఎస్‌టి లకు నేషనల్ సెన్సస్ 2001 ప్రకారం 16.31 శాతం వుంటే, ఇప్పుడు వున్న రేషన్ కార్డులలో ఎస్‌సిలు 17.6 శాతం రిజిస్టర్ అయి వున్నారు. అట్లాగే ఎస్‌టి లకు సంబంధించిన సెన్సస్ 2001 ప్రకారం 6.6 వుంటే, ఈనాడు కార్డులలో వున్న లబ్దిదారుల సంఖ్య 17.3 శాతం వున్నారు.

రాష్ట్రంలో వున్న ఇన్‌కం లెవెల్స్‌ను నేషనల్ యావరేజ్ కంటే ఎక్కువగా – బిపిఎల్ క్యాటగిరీ క్రింద గతంలో రూ.6000 వుంటే దానిని రూ.12000 లకు, రూ.12000 వుంటే, దానిని రూ.20000 వరకూ పెంచడం జరిగింది. రూరల్‌లో సాలుసరి ఆదాయం రూ.60000 గా నిర్ధారించి, పట్టణ ప్రాంతాలలో రూ.75000 గా నిర్ధారించి ఆ ప్రకారంగా 1.95 కోట్ల రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతోంది. ఇందులో అన్ని క్యాటగిరీల వారికీ నేషనల్ యావరేజ్ కంటే, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చిన అలాటెడ్ రైస్ కంటే ఎక్కువగా మల్టిపుల్ నంబర్‌లో ఇచ్చే ఏర్పాటు జరుగుతున్నది. 3.5 లక్షల మెట్రిక్ టన్నుల రైస్ ఇవ్వడం జరుగుతోంది. ఏ వర్గం వారినీ కూడా వదిలిపెట్టడం లేదు. అందరికీ ఏ రాష్ట్రంలో కూడా లేనంత సంఖ్యలో, కాస్ట్ ఆఫ్ లివింగ్ పెరిగింది కనుక ఎక్కువగా ఇవ్వడం జరుగుతున్నది. నేషనల్ లెవెల్‌లో ఫుడ్ కన్‌జంప్షన్‌ను బట్టి, నెలసరి ఫుడ్‌కు అయ్యే ఖర్చు సుమారుగా రూ.450 బేస్‌గా భారత ప్రభుత్వం వారు నిర్ధారించడం జరిగింది. రాష్ట్రానికి సంబంధించి సంవత్సర ఆదాయం రూ.60000 గా తీసుకోవడం జరిగింది. అంటే నెలకు రూ.5000 ఖర్చు వస్తోంది. అందుకు గాను రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించాలి.

## HEALTH UNIVERSITIES IN THE STATE

Q. No. 17 (4247)

SRI KAPILAVAI DILEEP KUMAR (NALGONDA, WARANGAL, KHAMMAM)

WILL THE MINISTER FOR MEDICAL EDUCATION BE PLEASED TO STATE:

a) Whether there is any proposal to set-up Health University in Three Regions of the State;
b) Whether it is a fact that in allocation of seats for P.G. and other courses injustice is being done to Telangana and Rayalaseema students in NTR Health University?

MINISTER FOR MEDICAL EDUCATION (SRI P. SUDARSHAN REDDY)

a) No, Sir.
b) No Sir. The admissions are being made as per the Presidential Orders, allocating 85% seats to locals and 15% seats as Un-reserved seats, strictly considering the merit as basis.

దీనిని ఖచ్చితంగా రీజియన్‌వైజ్‌గా అంటే రాయలసీమ, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలుగా సీట్లను మెడిసిన్‌లో కాని, పి.జి.లలో కాని, 85 శాతం లోకల్ వారికి ఇస్తూ, మిగిలిన 15 శాతంలో కూడా కొంత లోకల్ వారికి ఇవ్వడం జరుగుతోంది. ఆ 15 శాతంలో కొన్ని సీట్లు ఐఎఎస్, ఐపిఎస్, ఆర్మీ, పోస్టల్, ఇన్‌కంటాక్స్ ఆఫీసర్ల పిల్లలు ఎవరైనా వుంటే వారికి ఇచ్చిన తరువాత, మిగిలినవి లోకల్ విద్యార్థులకు అవకాశం ఇవ్వడం జరుగుతోంది.

శ్రీ కె. దిలీప్ కుమార్ : సర్, గతంలో మన దగ్గర 8 మెడికల్ కాలేజీలు వుండేటపుడు ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీని విజయవాడలో పెట్టారు. ఇప్పుడు రాష్ట్రంలో మొత్తం 28 మెడికల్ కాలేజీలు వున్నాయి, ఇంకొక 2 కాలేజీలకు పర్మిషన్ ఇవ్వబోతున్నారు. మొత్తం 30 మెడికల్ కాలేజీలు వున్నపుడు ఈ 3 ప్రాంతాలలోనూ హెల్త్ యూనివర్సిటీని పెట్టడానికి ఇబ్బంది ఏముంది ? కోటాకు సంబంధించి 15 శాతం అన్ రిజర్వ్డ్, 85 శాతం రిజర్వ్డ్ అంటున్నారు. ఇక్కడ విద్యార్థులు సుదీర్ఘకాలంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది, ఫైట్ చేస్తున్నది ఏమిటంటే, వారు హైకోర్టుకు వెళ్లారు, సుప్రీం కోర్టులో కూడా కేసులు వున్నాయి. 15 శాతం ఎందుకు ముందు నింపుతున్నారు ? 85 శాతం ముందు నింపాలి. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు, మెరిట్ వున్న వారు ఈ స్థానాలను ఆక్రమిస్తున్నారు. ఆ తరువాత వారు వెళ్లిపోయిన తరువాత కూడా మెరిట్ లేని వారికి ఆ సీట్లు అలాట్ చేసే పరిస్థితి ఏర్పడుతుంది. ఇది వాస్తవమా కాదా అని అడుగుతున్నాను.

ఉ. 11.00

సార్, ఇంకో రిక్వెస్ట్.....

మిస్టర్ ఛైర్మన్ : మీరు ఉపన్యాసం ఇస్తున్నారు.

శ్రీ పాటూరి సుధాకరరెడ్డి : అక్కడ ఇష్టమొచ్చినట్లుగా భర్తీ చేస్తున్నారు సార్.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : పీజీ కోర్సుల్లో క్వాలిటీ పడిపోయింది. అడిషనల్ ఎగ్జామినర్ 50 శాతం విద్యార్థులను డిస్‌క్వాలిఫై చేశారు, ఫేయిల్ ఎందుకు చేశారు? వాళ్లకు మానిటరింగ్ లేదా? గాంధీ మెడికల్ కాలేజీ, ఉస్మానియా మెడికల్ కాలేజీ విద్యార్థులు గ్లోబల్ హాస్పిటల్‌కి, కేర్ హాస్పిటల్‌కి వెళ్లి డబ్బులు కట్టి

చదువు చెప్పించుకుంటున్నారు. ఇది చాలా తీవ్రమైన అంశం, ఎడ్యుకేషన్ క్వాలిటీ పడిపోతున్నది. వైద్య విద్యార్థులు బయటకు వెళ్లి, డబ్బులు కట్టి చదువుకోవాలంటే........

MR.CHAIRMAN: It is not going on record. Why are you talking? You have made your point very clear. The Minister will reply.

శ్రీ పి. సుదర్శన్‌రెడ్డి : అధ్యక్షా, 15 శాతం మెరిట్ స్టూడెంట్స్‌ని భర్తీ చేసిన తరువాత లోకల్ వాళ్లకు అవకాశం ఇస్తున్నాము. ఎందుకంటే ఈ 15 శాతం మనం కూడా మన అధికారులకు మన కొరకు సేవలు చేసే వాళ్ల పిల్లలు చదువుకొనే సౌకర్యం కొరకు చేశాము. అవి పోను ఇంకా మిగిలి పోతే, మరలా లోకల్ వాళ్లకే ఇస్తాము.

(అంతరాయం)

ఏదైతే ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ఉందో.......

డా.కె. నాగేశ్వర్ :15 శాతం రిజర్వేషన్ కాదు. ఈ 15 శాతం ఓపెన్ కేటగిరీకి చెందినది.

శ్రీ పి.సుదర్శన్ రెడ్డి : ముందుగా 85 శాతం లోకల్ వాళ్లకు ఇస్తున్నాము.

శ్రీ పాటూరి సుధాకరరెడ్డి : 85 శాతం భర్తీ గురించి కాదు, 15 శాతం భర్తీ చేసే విషయంలోనే సమస్యంతా ఉంది.

శ్రీ పి. సుదర్శన్‌రెడ్డి : 15 శాతం విషయంలో కూడా మనకు ఎలాగైతే ఆర్డర్స్ ఉన్నాయో అక్కడ అధికారులకు గానీ..... ఇప్పుడు నేను చెప్పిన వాళ్లకు పోను ఆ బ్యాలెన్స్.......

శ్రీ పాటూరి సుధాకరరెడ్డి : 15 శాతం సరిగా భర్తీ చేయడం లేదు. మీ ఇష్టమొచ్చినట్లుగా చేస్తున్నారు?

DR. K. NAGESWAR : Presidential order prevails over all orders of Officers. This is as per the provisions of the Constitution. భారత రాజ్యాంగానికి విరుద్ధంగా ఎవరన్నా పోవచ్చా?

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : సార్ మంత్రి గారు సరిగా సమాధానం చెప్పలేకపోతున్నారు కాబట్టి హౌస్ కమిటీ వేయండి.

శ్రీ పాటూరి సుధాకరరెడ్డి : ఈ 15 శాతం భర్తీ చేయడంలో చాలా గోల్‌మాల్ జరుగుతున్నది.

శ్రీ పి. సుదర్శన్‌రెడ్డి : ఈ 15 శాతం నార్మ్స్ ప్రకారంగా ఆఫీసర్ల కోటా తరువాత మిగతా బ్యాలెన్స్ లోకల్ వాళ్లకే ఇస్తున్నాము.

డా. కె. నాగేశ్వర్ ః లోకల్ వాళ్లకు తరువాత ఇవ్వడమేమిటి? ముందుగా లోకల్ వాళ్లకు ఇవ్వాలి కదా?

శ్రీ పి. సుదర్శన్‌రెడ్డి ః అక్కడ ఎన్ని సీట్లు వస్తాయో తెలియదు కాబట్టి అందువల్ల లోకల్ వాళ్లకు.....

శ్రీ పాటూరి సుధాకరరెడ్డి (మైకు లేకుండా) ః ఆఫీసర్లు వారికి ఇష్టమొచ్చినట్లుగా రాసుకుంటారు కాబట్టి ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కు భిన్నంగా జరుగుతున్నది.

శ్రీ పి.సుదర్శన్ రెడ్డి ః ఎవరైతే ఆఫీసర్ ఎంప్లాయిస్ ఉన్నారో వాళ్ల కొరకు ......

శ్రీ కె. దిలీప్ కుమార్ (మైకు లేకుండా) ః సార్ అంతా సవ్యంగా జరుగుతుంటే హైకోర్టులో, సుప్రీం కోర్టులో ఇన్ని కేసులు ఎందుకు ఉంటున్నాయి?

డా.కె. నాగేశ్వర్ ః సార్, ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ముఖ్యమా? లేక ఆఫీసర్స్ ఆర్డర్ ముఖ్యమా?

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు ః అధ్యక్షా, ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో ఎన్‌టిఆర్ హెల్తు యూనివర్సిటీలో పీజీ ఎంట్రన్స్ పరీక్షలు జరిగాయి, అందులో అవకతవకలు జరగటం వలన అవి రద్దు చేసి మరలా పరీక్షలు పెట్టిన మాట వాస్తవమా, కాదా? ఒకవేళ వాస్తవమైతే ఏమి చర్య తీసుకొంటున్నారు?

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు దీని మీద హౌస్ కమిటీ వేయాలని కోరసాగారు)

శ్రీ పి.సుదర్శన్ రెడ్డి ః అధ్యక్షా, జీఓఎంఎస్ నెం.42 ఉత్తర్వుల ప్రకారమే ఈ ఎలాట్‌మెంటు చేస్తున్నాం.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ః రోస్టర్ సిస్టమ్‌లో కూడా లోపాలున్నాయి.

MR. CHAIRMAN: Now, I am postponing the question. The Minister will have a discussion with all of you in his Chambers.

<u>కడప జిల్లాలోని భూదాన మండలి</u>

ప్రశ్న నెం. 18 (4323)

శ్రీ షేక్ హుస్సేన్ (నామినేటెడ్) :

గౌరవనీయులైన రెవెన్యూ సహాయ, పునరావాస శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) కడప జిల్లాలో భూదాన మండలి వద్ద లభ్యంగా ఉన్న భూమి వివరాలు ఏమిటి ;

ఆ) వివిధ వ్యక్తులకు/సంస్థలకు లీజుకు ఇచ్చిన/అమ్మిన భూమి వివరాలు ఏమిటి ?

రెవెన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు) ః

అ) 5,259.46 ఎకరాల విస్తీర్ణం మేరకు భూమిని విరాళంగా ఇవ్వడమయింది. ఇందులో 4066.75 ఎకరాలను మండలి, లబ్ధిదారులకు పంపిణీ చేసింది.

ఆ) అట్టి ఎటువంటి కేసు దృష్టికి రాలేదు.

శ్రీ షేక్ హుస్సేన్ ః అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకు వచ్చేదేమంటే 4066 ఎకరాల భూమి పంపిణీ జరిగినట్లు మంత్రి గారు చెబుతున్నారు. ఈ జాబితాను సమర్పించగలరా? సమర్పించ వలసిందిగా కోరుతున్నాను. తరువాత 1193 ఎకరాలు ఇంకా మిగిలి ఉంది ఆ భూమి భూదాన బోర్డు స్వాధీనంలోనే ఉందా లేకపోతే అన్యాక్రాంతం అయిందా?

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః సార్, భూమి పంపిణీ కొరకు భూదాన యజ్ఞ బోర్డు ఒకటి ఉన్నట్లు తెలిసిందే. ఈ బోర్డు,1965 లో ఏర్పడింది. గౌరవ సభ్యులు 4066 ఎకరాలకు సంబంధించి జాబితా అడిగారు. బోర్డుని ఆదేశించి వ్యక్తులకు ఎవరెవరికి అందిందనే లిస్టును వారికి పంపించే ఏర్పాటు చేయటం జరుగుతుంది. తరువాత మిగతా భూమి ఏదైతే not fit for cultivation గురించి చెప్పారు. ప్రభుత్వం దగ్గర ఉన్న సమాచారం మేరకు భూదాన యజ్ఞబోర్డు పరిధిలోనే ఉన్నట్లు సమాచారం ఉంది. ఏదైనా స్పెసిఫిక్ కేసులు వారి దగ్గర ఉంటే అవి చెబితే వాటి మీద చర్య తీసుకుంటాం అందులో ఎట్లాంటి అనుమానం లేదు. వారి దగ్గర ఉన్న సమాచారాన్ని పంపించాలని కోరుతున్నాను.

ఇంకొక రిక్వెస్ట్ ఏమిటంటే ఒక చిన్న వెసులుబాటు కల్పించాలని ఛైర్మన్ గారిని కోరుతున్నాను. నేను ఒక బిల్లు క్వశ్చన్ అవర్ తరువాత ఇంట్రడ్యూస్ చేయవలసి ఉంది. అది ఇంట్రడ్యూస్ చేయడానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః టీ బ్రేకు తరువాత మీరు వచ్చి బిల్లును ప్రవేశ పెట్టండి.

(శ్రీ షేక్ హుసేన్‌చే సభకు అంతరాయం)

Pleas take your seat.

శ్రీ షేక్ హుసేన్ ః సార్, విలువైన భూమి అన్యా క్రాంతమయ్యే ప్రమాదమున్నది. మీరు వెంటనే కలెక్టర్ గారితో విచారణ జరిపించాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN: (Addressing Sri Shaik Hussain) The Minister is asking list from you.

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః సార్, మాకేమీ అభ్యంతరం లేదు. అలాంటి సమాచారం ఇవ్వడం వలన మాకు కూడా ప్రయోజనమున్నది. ఖచ్చితంగా అటువంటిది ఏదన్నా ఉంటే పంపించమనండి. కలెక్టర్ గారితో ఎగ్జామిన్ చేయిస్తాము, దాని మీద తప్పకుండా తగిన చర్యలు తీసుకొంటాము.

MR.CHAIRMAN: Now Question No. 19 (4333) has been postponed at the request of the Member.

In respect of Q. No. 20 (4372), it is wrongly posted. The concerned Minister to reply the question is Minister for Rural Development, who is having work in the Legislative Assembly today. The question will again be posted on Monday.

Now, tea break for twenty minutes.

(Then the House adjourned at 11.10 a.m., for twenty minutes)

మ.12.00

(తేనీటి విరామానంతరం సభ తిరిగి మ.12.00 లకు సమావేశమైనది. గౌ.ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR.CHAIRMAN: Now, I will take-up Petitions.

## అర్జీల సమర్పణ

శ్రీ బి. మోహన్‌రెడ్డి (అదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంనగర్) : అధ్యక్షా, రాజేందర్‌రావు మరియు భూమయ్య గార్లు బిల్ కలెక్టర్లుగా కరీంనగర్‌లో పది సంవత్సరాల నుంచి పని చేస్తున్నారు. వారికి మొట్టమొదట సర్పంచిగారు సంబంధిత నియామకపు ఉత్తర్వులను ఇచ్చారు తర్వాత జిల్లా పంచాయతీ అధికారి గారు కూడా ప్రొసీడింగ్స్ ద్వారా వారి నియామకాన్ని ధృవీకరిస్తూ వారికి స్కేల్‌ను కూడా ఇవ్వడం జరిగింది. కాని, గత పది సంవత్సరాల నుంచి వారికి వేతనాలు చెల్లించడం లేదు. వారి కుటుంబాలను పోషించుకోవడానికి కూడా వారికి చాలా ఇబ్బందిగా ఉన్నది. వారికన్నా జూనియర్లైన అదే ఉద్యోగస్తులకు 01-02 కింద ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లిస్తున్నారు. కాబట్టి ఇది పిటిషన్స్ కమిటీకి రెఫర్ చేసి వారికి వెంటనే వేతనాలు ఇప్పించవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

## ప్రత్యేక ప్రస్తావనలు

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ గురుకుల విశ్వ విద్యాలయంలో 610 జి.ఓను అమలు చేయాలని ప్రభుత్వం ఒక జి.ఓను కూడా ఇచ్చింది. కాని, కోర్టు స్టేల ద్వారా సంబంధిత నియామకాలు జరుగలేదు. తదుపరి కోర్టులో ఉన్న రెండు కేసులు విత్‌డ్రా అయిన తర్వాత కూడా ఇప్పటి వరకు 610 జి.ఓను అమలు చేయడం లేదు. ఇప్పటికి కూడా 5.5% మాత్రమే లోకల్ వాళ్లు ఉన్నారు. వాళ్లకు ప్రమోషన్‌లు కూడా ఇవ్వడం లేదు. ఇది చాలా అన్యాయం. అంతే కాకుండా, కస్తూర్‌భా స్కూళ్లలో, ఇతర ప్రాంతాలలోపల అక్కడి వారినే టి.జి.టి, పి.జి.టి వాళ్లను మాత్రమే ప్రత్యేక అధికారిగా నియమిస్తే, ఇక్కడుండే స్కూళ్లలో మాత్రం బయటి ప్రాంతాల వారిని నియమించారు. తెలంగాణా ఉద్యమం ఇంత తీవ్రంగా జరుగుతున్న రోజులలో కూడా ఈ విధంగా చేయడం బాధాకరం. అవకాశం ఉండి కూడా ప్రభుత్వం దీన్ని నెగ్లెక్ట్ చేస్తున్నది. తక్షణమే దీని మీద చర్యలు తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అధ్యక్షా, రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి పిల్లల వరకు అమలులో ఉన్నది. కేంద్ర ప్రభుత్వం ఎనిమిదవ తరగతి

పిల్లల వరకు మాత్రమే మధ్యాహ్న భోజన పథకం కోసం డబ్బు విడుదల చేస్తుంది. తొమ్మిది, పదవ తరగతి పిల్లలకు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉండగా, దానిని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం లేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బును కూడా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం లేదు. తొమ్మిది, పదవ తరగతి చదివే పిల్లలకు పెట్టే భోజనం ఎనిమిదవ తరగతి చదివే పిల్లలతో సర్దుబాటు చేయాల్సి వస్తున్నది. అందువల్ల కుకింగ్ ఏజెంట్లను శాశ్వతంగా నియమించాలని, కేంద్రం విడుదల చేసిన డబ్బును రాష్ట్ర ప్రభుత్వం వాడుకోకుండా వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, 104 అంబులెన్స్ ఉద్యోగుల సమస్యల గురించి దాదాపు నెలరోజుల నుంచి పెద్దయెత్తున ఆందోళన చేస్తున్నారు. ఇది అయిదు వేల మంది ఉద్యోగులకు సంబంధించిన సమస్య. ముఖ్యంగా ఉద్యోగుల ఇంక్రిమెంట్ బకాయిలు సుమారు రూ.74 లక్షలున్నాయి, వాటిని వెంటనే చెల్లించాలి. అదే విధంగా వారి వేతనాలను కూడా పెంచుతూ, దళారీ వ్యవస్థను రద్దు చేయాలి. ఉద్యోగులపై వేధింపులు ఆపాలి.

అదే విధంగా, హైదరాబాద్‌లో ఉన్న కాల్ సెంటర్‌లో సుమారు నలభై మంది ఉన్నతోద్యోగులకు సంవత్సరానికి రూ. 4.80 కోట్ల జీతాన్ని చెల్లిస్తున్నారు. సిబ్బందికి మాత్రం రూ.1500/-, రూ.2000/- మాత్రమే చెల్లించడం జరుగుతోంది. కాల్ సెంటర్‌లో పని చేస్తున్న ఉన్నతాధికారులకేమో ఒక రకమైన జీతం, క్రింది స్థాయిలో ఉన్న ఉద్యోగులకేమో ఒక రకమైన జీతం చెల్లిస్తున్నారు. ఇది చాలా దారుణమైన విషయం. అందువల్ల, ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాను. ఎందుకంటే, వారు పెద్దయెత్తున ఉద్యమాలు చేస్తున్నారు గనుక సంబంధిత సమస్య మీద ప్రభుత్వం వెంటనే స్పందించి త్వరగా పరిష్కరించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

MR.CHAIRMAN: Now, item No.2 of the agenda. All the papers are deemed to have been laid on the Table.

## సభా సమక్షంలో ఉంచిన పత్రము

A copy of the Annual Accounts and Report of the Andhra Pradesh Vaidya Vidhana Parishad for the year 2000-2001, along with the reasons for delay, as required under Section 19(50 of the Andhra Pradesh Vaidya Vidhana Parishad Act, 1986 9Act 29 of 1986).

MR. CHAIRMAN: Now I will take-up the Government Bill. On behalf of the Minister for Revenue, the Minister for Arogya Shree will introduce the Bill.

## ప్రభుత్వ బిల్లు
## 2010, ఆంధ్రప్రదేశ్ వడ్డీ వ్యాపారుల బిల్లు (ప్రవేశ పెట్టబడింది)

SRI P. SATYANARAYANA: (Deputising the Minister for Revenue) I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Money Lenders BIll, 2010"

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Money Lenders BIll, 2010"

(Pause)

Motion was adopted and the Bill was introduced.

డా. కె. నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) : అధ్యక్షా, బిల్ గురించి మాట్లాడటానికి ఒక నిమిషం అవకాశం ఇవ్వండి.

MR.CHAIRMAN: Now only the Bill is introduced. Discussion part will be taken-up at a later stage.

DR.K.NAGESHWAR: Chairman, Sir, I would like to bring to your kind notice two - three important points i.e. with regard to inordinate delay in furnishing the G.Os. which are being issued immediately after the enactment of various legislations in both the Houses of Legislature.

MR.CHAIRMAN: O.K. you can speak.

DR. K. NAGESHWAR: Sir, during every session, we are enacting a series of bills and subsequently, the Government is issuing umpteen number of G.Os. by delegating certain powers to the authorities. నేను సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీలో మెంబర్‌ని. 2001 సంవత్సరంలో issue చేసిన జి.ఓలు ఇప్పుడు Committee / House ముందుకు వస్తున్నాయి. బిల్స్ పాస్ చేసిన అయిదారు సంవత్సరాల తర్వాత సంబంధిత జి.ఓలు కమిటీ పరిశీలనకు వస్తున్నాయి. ఎగ్జిక్యూటివ్ పవర్స్‌ను మనం డెలిగేట్ చేసినప్పుడు సంబంధిత రూల్స్, జి.ఓలను డెలిగేటెడ్ లెజిస్లేషన్ కింద ఫ్రేమ్ చేసినప్పుడు, ఆ సెషన్ పూర్తయ్యే లోపలే తిరిగి హౌస్‌కు రావాలి. ఆ విధంగా కాకుండా అయిదారు సంవత్సరాల తర్వాత వస్తున్నాయి. పది సంవత్సరాల క్రితం జి.ఓలను పరిశీలించమని మా కమిటీకిచ్చారు. ఈ యొక్క కాలయాపనను తీవ్రంగా పరిగణించి మీరు దయచేసి ప్రభుత్వానికి ఒక డైరెక్షన్ ఇవ్వండి. In case of delegation of powers to the Executive, it should come back to the Legislature within the same session itself so that the very sanctity of the enactment of legislations can be honored.

MR. CHAIRMAN: As a matter of fact, the Committee on Sub-ordinate Legislation has been allotted to the Council and now it is headed by Sri Paladugu Venkat Rao, MLC. You can raise your point of contention during the course of the meeting of this Committee. I will also examine your point and issue necessary directions to the appropriate authorities.

Now, Short Discussion:

లఘు చర్చ

వెనుకబడిన తరగతుల విద్యార్థుల బోధనా రుసుముల మారు చెల్లింపు, ఉపకార వేతనాల బట్వాడాలపై

M. MUKESH GOUD (MINISTER FOR B.C. WELFARE):

**Note for short discussion on Post Matric Scholarships and Reimbursement of Tuition Fee for BCs and EBCs**

Post Matric Scholarships and Tuition Fee Reimbursement is one of the flagship schemes of the Government implemented through BC Welfare Department aiming at promotion of higher education among BCs in the State.

Until 2007-08, both the schemes were operated on the basis of the principle of "merit-cum-means". However, the Social Welfare and Tribal Welfare Departments are making sanctions to all the eligible SC and ST students on saturation basis.

Therefore, from the academic year 2008-09, it has been decided by the Government to sanction Post Matric Scholarships and Tuition Fee Reimbursement to all the eligible BC students on saturation basis vide G.O. Ms. NO. 18, BCW (B2) DEPT., DT: 27.06.2008.

**Salient features of the Scheme**

i. All eligible BC students within the income ceiling of Rs. 1.00 lakh per annum are sanctioned Post Matric Scholarship and Fee Reimbursement. The Scholarship amount is adjusted to the Bank Account of the student and Tuition Fee is adjusted to the College Bank Account.

ii. The schemes are being implemented on saturation basis. (G.O. Ms. NO. 18, BCW (B2) DEPT., DT: 27.06.2008)

iii. The fee structure and rates of scholarships are being adopted on par with Social Welfare Department (except for Medicine **'B' Category**)

iv. The application, sanction and disbursement of scholarship and fee reimbursement is being done through a computerized system in co-ordination with the Centre for Good Governance and five nodal banks (SBI, SBH, Andhra Bank, Indian Bank and Syndicate Bank) in the State

v. The CGG has developed a software package called e-pass (**e**lectronic **P**ayment and **A**pplication **S**ystem of **S**cholarships) to enable the online application and sanction process.

vi. Further, Government vide G.O.Ms.No.547, G.A. (AR &T-I) Dept., Dt.12-1-2009 have issued orders transferring the subject **"EBC Post Matric Scholarships including Reimbursement of Tuition Fee"** from Higher Education Department to BC Welfare Department.

**The budget provision and sanctions made under Reimbursement of Tuition Fee and Post Matric Scholarships for BCs is given below:**

## Backward Classes

### 1. Reimbursement of Tuition Fee for BCs

- During the year **2009-10** Government have released **Rs.511.40 Crore** under Reimbursement of Tuition Fee to BC students
- Out of the budget released an amount of **Rs.176.63 Crore** was utilized for left over cases of **2008-09** leaving a balance of **Rs.334.77 Crores for 2009-10 cases**
- About **13.50 lakh** students have applied for Reimbursement of Tuition Fee during the year **2009-10**. After verification, **12.80 lakh** students were found eligible.
- The Fee Reimbursement is sanctioned in two instalments.
- Out of total students applied **7.41 lakh** students were sanctioned **1st installment** and the balance **5.39 lakh** students were leftover and they have to be sanctioned.
- With regard to **2nd installment**, only **0.58 lakh** students were sanctioned. The balance **12.22 lakh** students were left over and they have to be sanctioned.
- An amount of **Rs.287.21 Crore** was incurred as expenditure for **2009-10 sanctions**.
- An amount of **Rs.47.55 Crore** is lapsed due to freezing orders on passing of bills.
- Budget required to cover all the eligible leftover cases of **2009-10 is Rs.815.66 Crore.**

**2010-11:**

- Budget provided for **2010-11 is Rs.511.40 Crore**
- Government have released **Rs.252.85 Crore** for the 1st & 2nd Quarters ( Plan and Non - Plan)
- The entire amount of **Rs.252.85 crore** was utilized covering **446366** left over students of 2009-10.
- Still an amount of **Rs.562.81 Crore** is required to cover all the leftover cases of 2009-10. (Rs.815.66 - Rs.252.85 = 562.81 Crore)

| Name of the Scheme | Amount Released | Amount uploaded to Treasury server | No. of leftover cases covered | Balance amount available |
|---|---|---|---|---|
| **Reimbursement of Tuition Fee (BCs)** | 252.85 Cr. **(1st & 2nd qtr)** | 252.85 Cr. | 446366 | Nil |

**2. Post Matric Scholarships for BCs**

- During the year **2009-10** Government have released **Rs.436.49 Crore** under Post Matric Scholarships to BC students
- Out of the budget released an amount of **Rs.61.16 Crore** was utilized for leftover cases of **2008-09** leaving a balance of **Rs.375.33 Crores for 2009-10 cases**
- About **13.50 lakh** students have applied for Post Matric Scholarships during the year **2009-10.**
- Out of which only **6.21 lakh** students were sanctioned Post Matric Scholarships amount **upto December 2009** incurring an expenditure of **Rs.180.47 Crore**
- An amount of **Rs.194.84 Crore** is lapsed due to freezing orders on passing of bills.
- Still **6.59 lakh** students are left over during **2009-10** without any sanctions.
- Budget required to cover all the eligible left over cases of **2009-10 is Rs.311.62 Crore.**

**2010-11:**

- Budget provided for **2010-11 is Rs.471.00 Crore**
- Government have released **Rs.128.14 Crore** for the 1st Quarter **( Plan + Non – Plan + CSS)**
- Since the provision for validation of Student accounts in e-pass software was not provided by Centre for Good Governance (CGG) all welfare departments could not able to make any sanctions so far.
- Still an amount of **Rs.183.48 Crore** is required to cover all the leftover cases of 2009-10. (Rs.311.62 – Rs.128.14 = 183.48 Crore)

| **Name of the Scheme** | **Amount Released** | **Amount uploaded to Treasury server** | **No. of leftover cases covered** | **Balance amount available** |
|---|---|---|---|---|
| **Post Matric Scholarships** | 128.14 Cr. **(1st qtr only)** | 121.74 Cr. | 443057 | 6.40 Cr. |

**The budget provision and sanctions made under Reimbursement of Tuition Fee and Post Matric Scholarships for EBCs is given below:**

## Economically Backward Classes

### Reimbursement of Tuition Fee for EBCs:

- During the year **2009-10** Government have provided **Rs.350.00 Crore** under Reimbursement of Tuition Fee to BC students
- About **2.80 lakh** students have applied for Reimbursement of Tuition Fee during the year **2009-10**. After verification about **2.35 lakh** students were found eligible.
- The Fee Reimbursement is sanctioned in two instalments.
- Out of total students applied **1.76 lakh** students were sanctioned **1st installment** and the balance **0.59 lakh** students were leftover and they have to be sanctioned.
- With regard to **2nd installment**, only **0.48 lakh** students were sanctioned. The balance **1.87 lakh** students were left over and they have to be sanctioned.
- An amount of **Rs.186.48 Crore** was incurred as expenditure for **2009-10 sanctions**.
- An amount of **Rs. 163.52 Crore** is lapsed due to freezing orders on passing of bills.
- Budget required to cover all the eligible left over cases of **2009-10 is Rs.299.68 Crore.**

### 2010-11:

- Budget provided for **2010-11 is Rs.300.00 Crore**
- Government have released **Rs.75.00 Crore** for the 1st Quarter
- The entire amount of **Rs.75.00 crore** was utilized covering **54002** left over students of 2009-10.
- Still an amount of **224.68 Crore** is required to cover all the leftover cases of 2009-10. (Rs.299.68 – Rs.75.00 = 224.68 Crore)

### Post Matric Scholarships for EBCs:

- During the year **2009-10** Government have released **Rs.1.00 Crore** under Post Matric Scholarships to BC students
- About **2.80 lakh** students have applied for Post Matric Scholarships during the year **2009-10**.
- Out of which only **3811** students were sanctioned Post Matric Scholarships amount **upto December 2009** incurring an expenditure of **Rs.21.81lakh**

- An amount of **Rs.78.19 lakh** is lapsed due to freezing orders on passing of bills.
- Still **2.29 lakh** students are left over during **2009-10** without any sanctions.
- Budget required to cover all the eligible left over cases of **2009-10 is Rs.103.54 Crore.**

**2010-11:**

- No Budget provision is made for **2010-11**

| **Name of the Scheme** | **Amount Released** | **Amount uploaded to Treasury server** | **No. of leftover cases covered** | **Balance amount available** |
|---|---|---|---|---|
| **Reimbursement of Tuition Fee ( EBCs)** | 75.00 Cr. **(1st qtr only)** | 74.66 Cr. | 55062 | 0.34 Cr. |

## Budget Provision and Requirement for 2010-11 at a Glance

**Rs. Crore**

| Sl. No. | Scheme | Budget required to cover leftover cases of 2009-10 | Budget required to cover Fresh & Renewal Cases of 2010-11 | Total Budget Required (3+4) | Budget provided in the B.E. 2010-11 | **Additional budget required over and above the B.E.2010-11** |
|---|---|---|---|---|---|---|
| **(1)** | **(2)** | **(3)** | **(4)** | **(5)** | **(6)** | **(7)** |
| | | | **BCs** | | | |
| 1 | PMS - BCs | 311.62 | 590.51 | 902.13 | 471.00 | 431.13 |
| 2 | RTF - BCs | 815.66 | 1323.46 | 2139.12 | 511.40 | 1627.72 |
| **Total for BCs** | | **1127.28** | **1913.97** | **3041.25** | **982.40** | **2058.85** |
| | | | **EBCs** | | | |
| 3 | PMS - EBCs | 103.54 | 124.51 | 228.05 | 0 | 228.05 |
| 4 | RTF - EBCs | 299.68 | 583.39 | 883.07 | 300.00 | 583.07 |
| **Total for EBCs** | | **403.22** | **707.90** | **1111.12** | **300.00** | **811.12** |
| **Grand Total for BCs + EBCs** | | | | **4152.37** | **1282.40** | **2869.97** |

M. MUKESH GOUD
MINISTER FOR B.C. WELFARE

మ. 12.10

శ్రీ పోట్ల నాగేశ్వరరావు (ఖమ్మం) : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని ఏకరవు పెట్టింది. అయినా ఇది చాలా ముఖ్యమైన పథకం. ఈ ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ పథకం గురించి గౌరవ ముఖ్యమంత్రిగారు రాష్ట్ర శాసనమండలిలో మాట్లాడుతూ, ఈ పథకం రాష్ట్ర ప్రజలకు పెడుతున్న పెట్టుబడి. భవిష్యత్తులో సంపదను, మానవ వనరులను సృష్టించుకోవచ్చు, దాని ద్వారా ఈ రాష్ట్రానికి సంపద సమకూరుతుందని మాట్లాడిన పథకం. ప్రభుత్వం పథకాలను ప్రకటించేటప్పుడు మాత్రం పెద్ద హంగు ,ఆర్భాటంతో పెద్ద రాగం తీసి ప్రకటిస్తోంది. పాట పాడేటప్పుడు బాగా ఉండదు. ఇప్పుడు ఆ అపశృతి ఇందులో పలుకుతోంది. ఈ పథకాన్ని పెట్టినప్పుడు ఇన్ని లక్షల మంది విద్యార్థులు చదువుకొంటున్నారని ఈ రాష్ట్రంలో ఉన్న విద్యార్థి లోకం అంతా శాట్యురైజేషన్ అయ్యేవరకు ఈ పథకం అమలుచేస్తామని చెప్పిన ప్రభుత్వం మధ్యలోనే చతికిలబడింది. ఈ పథకానికి కావలసిన ఆర్థిక వనరులు ఎక్కడి నుండి వస్తాయని, చూసుకోకుండా ప్రకటించిన పథకం. ఒకసారి గౌరవ మంత్రిగారు మేము స్కాలర్‌షిప్ చెల్లించమని సభలో ప్రకటిస్తే దాని మీద మేము గట్టిగా ప్రభుత్వాన్ని అడిగాము. అప్పటికి కేవలం 21 శాతం స్కాలర్‌షిప్స్ కూడా ఈ రాష్ట్రంలో చెల్లించలేదని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను.

ఉపకార వేతనాలు, ట్యూషన్ ఫీజు ఇప్పటికి కూడా 46 శాతానికి మించి ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించలేదు. నేను నిన్న రంగారెడ్డి జిల్లా సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ కార్యాలయానికి ఫోన్ చేసి వాస్తవమైన విషయాలు తెలుసుకొన్నాను. ఇప్పటికి కూడా రంగారెడ్డి జిల్లాలో ఉన్న సాంఘిక సంక్షేమ కార్యాలయం నుండి 46 శాతానికి మించి స్కాలర్‌షిప్స్ చెల్లింపు జరగలేదు. కానీ విద్యా సంవత్సరం అయిపోతోంది. ప్రభుత్వానికి రావలసిన డబ్బులు ప్రభుత్వానికి చెల్లించే పన్నులు ఆలస్యం అయితే, అపరాధ రుసుమును ముక్కుపిండి వసూలు చేస్తారు. ఉదాహరణకి మున్సిపల్ బిల్లులు, టెలిఫోన్ బిల్లులు, మంచినీటి బిల్లులు ఆలస్యం అయితే అపరాధ రుసుముతో ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. విద్యా సంవత్సరం అయినా కూడా విద్యార్థులకు చెల్లింపు జరగలేదు. న్యూనతా భావంతో ఉన్న విద్యార్థులు మధ్యాహ్న ఖాళీ సమయంలో సబ్బులు, సర్ఫ్‌లు అమ్ముకొని జీవనాన్ని వెళ్లబుచ్చుతున్నా, రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడా లేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఇన్ని లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడే పరిస్థితి ఎందుకు రావాలని అడుగుతున్నాను?

కొత్త విద్యా సంవత్సరం మొదలయింది. ఇప్పటికీ పాత సంవత్సరపు సగం ఫీజు కూడా చెల్లించలేదు. మళ్లీ కొత్త ఫీజు కట్టవలసిన పరిస్థితి వచ్చింది. కొత్త ఫీజు ఎక్కడి నుండి చెల్లిస్తారో తెలియని పరిస్థితి ఉంది. అంతా అగమ్యగోచరంగా ఉంది ప్రభుత్వ పరిస్థితి. 2009-10వ సంవత్సరంలో 26 లక్షల మంది స్కాలర్‌షిప్స్‌కి అప్లై చేస్తే, 5 లక్షల మందికి స్కాలర్‌షిప్స్ ఇవ్వకుండా ఎగ్గొట్టారు. ప్రభుత్వం మొండి చేయి చూపించింది. ప్రభుత్వం కుంటి సాకు చెప్పి 5 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ చెల్లించడంలో వెనకడుగు వేసింది. శాచ్యురైజేషన్ అమలుచేయడానికి ప్రభుత్వం సాహసం చేయలేకపోయింది. ఈ ప్రభుత్వం 26 లక్షల మంది ఇబిసి., బిసి., ఎస్‌సి., ఎస్‌టికి ఇప్పటికే రూ.2,083 కోట్లు బకాయి ఉంది. 2009-10వ సంవత్సరానికి అంటే రాబోయే సంవత్సరానికి రూ.3,792 కోట్ల స్కాలర్‌షిప్స్ రూపేణా ఇవ్వవలసిన అవసరం ఉంది.

రూ.5,876 కోట్లు వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఈ ప్రభుత్వం ఫీజుల బకాయి చెల్లించవలసిన అవసరం ఉంది. ఉపకార వేతనాలు కూడా ఎస్‌సి,ఎస్‌టి,బిసి అందరికి కలిపి బకాయిలు 2004-05వ

సంవత్సరం నుండి 2010వ సంవత్సరం పేరుకుపోయిఉన్నాయి. అప్పటి నుండి రూ.29 కోట్ల బకాయి ఉంది. అలొకేషన్ లేదు. ఎక్కడి నుండి ఇస్తారో తెలియదు. విద్యార్థుల భవిష్యత్తు ఏమిటో తెలియదు. కానీ ప్రభుత్వం మాత్రం పెత్తనం చేయడానికి చూస్తోంది. ఫీజు అడగడానికి వీలు లేదని కళాశాలల యాజమాన్యాలకు ప్రభుత్వం నిర్దేశిస్తోంది. వారంతా తమ సిబ్బందికి జీతాలు చెల్లించవలసిన అవసరం ఉంది. వారి సిబ్బందికి జీతభత్యాలు చెల్లించకుండా, విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ చెల్లించకుండా, యాజమాన్యం మీద పెత్తనం చెల్లించే పరిస్థితిలో ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. ఇది ప్రభుత్వానికి ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను. స్కాలర్‌షిప్స్ ఇవ్వకుండా ఉండడంవల్ల నల్గొండలోని మహాత్మాగాంధి యూనివర్సిటి మెస్‌ని మూత వేశారు. శ్రీకాకుళం జిల్లాలోని అంబేద్కర్ యూనివర్సిటి మెస్‌ని కూడా మూసివేయడం జరిగింది. ప్రభుత్వం సిగ్గుపడవలసిన విషయం ఇది, తలదించుకోవలసిన విషయం కాదా! అని అడుగుతున్నాను. ప్రభుత్వం ఈ విషయంలో ఎంత వరకూ బాధ్యతగా వ్యవహరిస్తోందని అడుగుతున్నాను.

కొంత మంది తల్లిదండ్రులు ఫీజులు చెల్లించలేక అప్పులు చేసి చదివిస్తున్నారు. ముఖ్యంగా స్కాలర్‌షిప్స్ ఇవ్వకుండా కళాశాల యాజమాన్యాలు నిర్బంధంగా ఫీజులు వసూలు చేయడం వల్ల అప్పులు చేసి తల్లిదండ్రులు ఫీజుని చెల్లించే పరిస్థితిలో ఉన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఉపకార వేతనాల విషయంలో ఈ విధంగా వ్యవహరించడం వల్ల అది విద్యార్థులకు అపకారం చేసే విధంగా ఉంది. ఈ విషయంలో ప్రభుత్వ బాధ్యత లేని విధంగా వ్యవహరిస్తోంది. 2010-11వ సంవత్సరంలో రూ.5,000 కోట్లు అక్యుములేటెడ్‌గా ఉంటే, రాబోయే నాలుగు సంవత్సరాలబాటు ఈ భారం ఇంకా పెరుగుతుంది. ఈ భారాన్ని ప్రభుత్వం అంచనా వేయడంలో విఫలమయింది. ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ విషయంలో బిసి,ఎస్‌సి,ఎస్‌టి.లకు కోత విధిస్తోంది. ఒక్కో యూనివర్సిటీలో ఒక్కో కోర్సుకి ఒక్కో విధంగా ఫీజు విధానం ఉంది. అసలు యూనిఫార్మ్‌గా ఫీజు వసూలు చేయాలని ఉంది. దాని ప్రకారంగానే స్కాలర్‌షిప్స్ శాంక్షన్ చేస్తున్నారు. ఒకవైపు ఎక్కువ ఫీజు ఉన్నప్పుడు పూర్తి స్కాలర్‌షిప్ విద్యార్థికి ఇవ్వకుండా అందులో కోత విధిస్తున్నారు.

మ.12.20

కాలేజీల యూనిఫార్మ్ ఫీజులు పాలసీ లేకపోవడం వల్ల కొంతమంది విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్‌లో షార్ట్‌ఫాల్ వచ్చిందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. అదే విధంగా, ప్రభుత్వం కూడా స్కాలర్‌షిప్‌లు పూర్తిగా చెల్లించే పరిస్థితిలో ఉందని మేము అనుకోవడం లేదు. ఎందుకంటే, 2009-10 సంవత్సరానికి సంబంధించి 46 శాతం ఫీజులు ఇప్పటి వరకు రీ-ఇంబర్స్ చేస్తే ఇంకా 54 శాతం అంటే దాదాపు రూ.2200కోట్లు ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించవలసి ఉంది. ఆలాగే, రాబోయే విద్యా సంవత్సరానికి దాదాపు రూ.3500కోట్లు చెల్లించవలసి వస్తే, ఈ రూ.5700కోట్లు ఎక్కడ నుండి తీసుకువస్తారని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈ పాలసీని మీరు చిత్తశుద్ధితో అమలు చేయదలచుకున్నారా? శాచురేషన్ పాలసీలో ప్రభుత్వం ఫీజులు రీ-ఇంబర్స్ చేయలేక ఇంట్లో టీవీ కాని, ఇంటి ముందు గేదె కాని ఉన్న తెల్ల కార్డుల వారికి కూడా ఆదాయం సర్టిఫికేట్ ఇవ్వవద్దని ఎం.ఆర్.ఓ.లకు ప్రభుత్వం మౌఖిక ఆదేశాలు ఇవ్వడం జరిగిందని విద్యార్థులు బయట అనుకుంటున్నారు. అదే జరిగితే, ఇంజనీరింగ్ కాలేజీలలో విద్యార్థుల ప్రవేశం తగ్గే ప్రమాదం ఉందని మనవి చేస్తున్నాను. యస్సీ, యస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీలకు సంబంధించిన చాలామంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌ల మీద ఆధారపడి చదువుతున్నారు. ప్రభుత్వం టీవీ పేరుతో కాని, ఇంటి ముందు గేదె ఉందనే పేరుతో కాని ఇన్‌కం సర్టిఫికేట్ ఇవ్వని పరిస్థితులు వస్తే చాలామంది విద్యార్థుల జీవితాలతో

ఆదుకున్నట్లు అవుతుందని మనవి చేస్తున్నాను. అదే విధంగా చాలామంది విద్యార్థులు ఈరోజు స్కాలర్‌షిప్‌ల కోసం ఎదురు చూస్తున్నారు. ఎందుకంటే, కాలేజీలు క్రొత్తగా ఏమి పెట్టబోతున్నారంటే.. మరల విద్యా సంవత్సరం మొదలు కాబోతుంది కాబట్టి మీరు ఫీజులు ముందు కట్టండి. ప్రభుత్వం రీ-ఇంబర్స్‌మెంట్ ఇచ్చినప్పుడు తీసుకోండని అని చెప్పి చాలా కాలేజీలలో కెండిషన్ పెడుతున్నారు. అది కనుక జరిగితే, ఫీజు కట్టలేని విద్యార్థులు చాలామంది వెనుకకు తగ్గిపోయి మధ్యలోనే చదువును ఆపివేసే పరిస్థితి వస్తుంది. ఈ పరిస్థితి నుండి విద్యార్థులను గట్టెక్కించవలసిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవలసిన అవసరం ఉందనే విషయాన్ని మీ ద్వారా మనవి చేస్తూ, దీనిని చిత్తశుద్ధితో అమలుచేయండని కోరుతున్నాను.

మీరు కంట్రాక్టర్లకు ఇచ్చే డబ్బును స్కాలర్‌షిప్‌లకు ఇవ్వండి. నిన్న ఇరిగేషన్ మంత్రి గారు రూ. 1800కోట్లు కంట్రాక్టర్లకు బకాయిల క్రింద చెల్లించామని సభలో తెలియజేశారు. కాని రూ.1000 కోట్లు విద్యార్థులకు ఇవ్వడానికి ప్రభుత్వం వెనుకడుగు వేస్తుంది. ఈ ప్రయత్నం నుండి విరమించుకోండి. కంట్రాక్టర్ల పై చూపించిన ప్రేమ విద్యార్థులపై చూపిస్తే భవిష్యత్తులో రాష్ట్రం సుసంపన్నం అవుతుందని చెప్పి మరి దాని వల్ల మనకు మంచి మానవ వనరులు, సంపద సృష్టించబడతాయని ప్రభుత్వానికి తమ ద్వారా మనవి చేస్తూ , సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. భాను ప్రసాదరావు (కరీంనగర్) : అధ్యక్షా, గౌరవ సభ్యులు, మిత్రులు నాగేశ్వర్ రావు గారు చాలా ఆవేశంగా మాట్లాడారు.

దీనిలో ఒక్క విషయం మాత్రం స్పష్టంగా ఉంది. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ప్రభుత్వం తల దించుకోవాలనే విధంగా మాట్లాడారు. నేను ఇప్పుడు వాస్తవాలు చెబుతాను. తెలుగుదేశం గత 9 సంవత్సరాల పరిపాలన కాలంలో కేవలం 11.88లక్షల విద్యార్థులకు మాత్రమే స్కాలర్ షిప్‌లు ఇచ్చింది. కాని గత ఒక్క సంవత్సరంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం 22.3లక్షల స్కాలర్‌షిప్‌లు ఇచ్చింది.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

9 సంవత్సరాల పాటు పాలించిన తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 11.88 విద్యార్థులకు లక్షల స్కాలర్‌షిప్‌లు ఇస్తే, ఒకే ఒక్క సంవత్సరంలో 22.3 లక్షల విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి దక్కుతుంది. మరి ఈ ప్రభుత్వం తలదించుకోవాలా, వారు తల దించుకోవాలో ఆలోచించుకోమని చెబుతున్నాను.

(తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం)

కాబట్టి ఒక్కసారి తలదించుకోవాలసింది ఎవరో ఆలోచించుకోమని చెబుతున్నాను. రెండవది, ఈరోజు బీసీ విద్యార్థులకు సంబంధించిన స్కాలర్‌షిప్‌ల గురించి మాట్లాడవలసి వచ్చినప్పుడు, ప్రభుత్వంలో ఉన్న ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకోకుండా ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యాలు ఏవైతే ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాయో **(*)**

(తెలుగదేశం సభ్యుల నుండి అంతరాయం)

**(*)**

(ఆయన ఎం.ఎల్.సీ కాదా, కాలేజీ మేనేజ్‌మెంట్‌లో ఉన్నారా కాలేజీల తరపున మాట్లాడడానికి అంటూ తెలుగదేశం సభ్యుల నుండి అంతరాయం)

---

**(*) Expunged as ordered by the Chair.**

ఈరోజు కాలేజీ యాజమాన్యాలు ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేసే పరిస్థితి రావడానికి కారణం ఎవరు?

(శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ, శ్రీ బొమ్మిడి నారాయణల దగ్గర నుండి అంతరాయం)

సభ్యులు మాట్లాడిన దాని గురించే చెబుతున్నాను. ఏమైనా అనుమానాలుంటే ఛైర్మన్ గారితో మాట్లాడండి. నాతో కాదు. ఇంతకు ముందు నాగేశ్వర్‌రావు గారు మాట్లాడుతూ ఛైర్మన్ గారిని అడగండి అని అన్నారు. అందుకే నేను ఛైర్మన్ గారికి చెబుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : లక్ష్మీనారాయణ గారూ దయచేసి కూర్చోండి.

(కాలేజీ మేనేజ్‌మెంట్‌లో ఉన్నారని, యాజమాన్యాల తరపున మాట్లాడుతున్నామంటారా అని తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం. ఫీజుల రీ-ఇంబర్స్‌మెంట్ విషయంలో మంత్రులకు ప్రభుత్వానికి బాధ్యత లేదా అంటూ తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ టి. భాను ప్రసాదరావు : కాలేజీ మేనేజ్‌మెంట్‌లో ఉన్నారనే మాటను నేను ఎక్కడ అనలేదు. కాలేజీ యాజమాన్యాల తరపున మాట్లాడుతున్నారనే మాటను మాత్రమే అన్నాను.

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ (అసెంబ్లీ) : అధ్యక్షా, చర్చకు అనుమతిస్తే ఇక్కడున్న సభ్యులకు ఎవరెవరికి సొంత వ్యాపారాలున్నాయో అన్ని బయటకు వస్తాయి. భాను ప్రసాదు గారు అన్న మాటను విత్‌డ్రా చేసుకోవాలి.

మిస్టర్ ఛైర్మన్ : లక్ష్మీనారాయణ గారూ దయచేసి కూర్చొండి. మీరు వాదోపవాదలకు తావు కాకుండా సబ్జెక్టుకు కనఫైన్ అవ్వాలి. ఏమి విత్‌డ్రా లేదు. Please confine to the Subject.

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి : అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్.

MR.CHAIRMAN: Krishna Reddy garu, ఏమి క్లారిఫికేషన్ లేదు. I gave direction already.

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి : అధ్యక్షా, గౌరవ నాగేశ్వర్ రావు గారు మాట్లాడుతున్నప్పుడు ఏదో అడిగితే ఛైర్మన్ గారికి చెప్పండి అని అన్నారు. ఇప్పుడు వారు ఛైర్మన్ గారికి చెబుతున్నారా?

(అవమానకరంగా మాట్లాడుతున్నారని తెలుగుదేశం సభ్యుల నుండి మరల అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : అందరూ దయచేసి కూర్చొండి. సభ్యుల వాదోపవాదాలలో సమయం అయిపోతుంది. సభ సాగదు. Confine to the Subject. I have already given direction. Narayana Rao garu, please sit down.

శ్రీ టి. భాను ప్రసాదరావు : అధ్యక్షా, నేను చెప్పింది కాలేజీ యాజమాన్యాల తరపున మాట్లాడుతున్నట్లు ఉందని అన్నాను కాని ఎవరిని ఏమీ కించపరచలేదు. అంతవరకే మాట్లాడాను.

మిస్టర్ ఛైర్మన్ : లోతుగా పోతే చాలా విషయాలు ఉంటాయి. సబ్జక్టు డీవియేట్ కావద్దు.

శ్రీ టి. భాను ప్రసాదరావు : అధ్యక్షా, దివంగత గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతిని కాంక్షించే కాంగ్రెస్ ప్రభుత్వం..

(తెలుగుదేశం సభ్యులు లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌కు అవకాశం ఇవ్వాలని అంతరాయం చేయసాగారు)

మిస్టర్ ఛైర్మన్ : సభ్యులంతా కూర్చొంటే కదా, ఎవరికైనా అవకాశం ఇచ్చేది. దయచేసి అందరూ కూర్చొండి. వీరభద్రరావు లేచినప్పుడు కనీసం తెలుగుదేశం సభ్యులు కూడా కూర్చోరు.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, సభ్యులు తెలుగుదేశం పార్టీ తరపున మాట్లాడం జరుగుతుంది. ఇక్కడున్న సభ్యులలో అనేకమంది అనేక వ్యాపారాలు, వ్యవహారాలు చేసే వారుంటారు. అలాగే, సభ్యుల వ్యక్తిగత ఇంట్రస్టులు చాలా ఉంటాయి. అంతేకాని, ఏదో ఒక విషయాన్ని పట్టుకొని, మీరు మేనేజ్‌మెంట్ తాలూకు ప్రతినిధిగా మేనేజ్‌మెంట్ తరపున మాట్లాడుతున్నారనే కామెంట్ చేయడమనేది సరైన విధానం కాదు. వారు అన్న రిమార్కులను విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను. ఎందుచేతనంటే, ఈ రకంగా వెళ్లిపోతే ప్రతివాళ్లు అవతల పక్షం మీద పడే పరిస్థితి వస్తుంది. ఇది విద్యార్థులకు సంబంధించిన విషయం. మేనేజ్‌మెంట్ ఇష్యూ కాదు. ప్రభుత్వానికి దమ్మంటే 700 వందల కాలేజీలను టేకోవర్ చేసి లాగమనండి.

(ప్రతిపక్ష సభ్యుల నుండి హర్షధ్వానాలు)

మ. 12.30

మేనేజ్‌మెంట్ల మీద మీకు అంత అక్కసుంటే 700 కాలేజీలను టేకోవర్ చేసి, మీరు నడపండి. ఒక్క IIIT నే నడపలేనటువంటి అసమర్ధ ప్రభుత్వం, మేనేజ్‌మెంట్ కాలేజీలను నడపలేని పరిస్థితి ఎందుకు వస్తుందండీ... ఏం నడుపుతున్నారు. యూనివర్శిటీలను పెట్టారు, (మైకు కట్ చేయబడింది.) మొత్తం ఏ యూనివర్శిటీకైనా సరే పూర్తిగా న్యాయం చేకూర్చాల్సిన అవసరం ఉంది.

శ్రీ ఎం. ముఖేష్ గౌడ్ : వీరభద్ర రావు గారూ, తెలుగు దేశం ప్రభుత్వానికి దమ్ములేక ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు స్కాలర్ షిప్పులు ఇవ్వలేకపోయింది. మాకు దమ్ముండబట్టే ఈ రోజు సుమారు 26 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్ షిప్పులు ఇస్తున్నాము. మా దమ్ముకోసం మీరేంటండి మాట్లాడేది. మాకు దమ్ముంది కాబట్టే, ఈ రోజు ఇంత మంచి ఫీజు రీ–ఎంబర్స్‌మెంట్ శాంక్షన్ చేయించి, తీసుకువచ్చాము. మా దమ్ముకోసం మీరేం మాట్లాడతారండీ.

శ్రీ దాడి వీరభద్ర రావు : సార్, కేంద్ర ప్రభుత్వం కూడా ప్రైవేటు రంగంలో విద్యారంగాన్ని ప్రోత్సహించడానికి ప్రతిపాదనలు చేసింది. ప్లానింగ్ కమీషన్ కూడా ఒక డెసిషన్ తీసుకోవడం జరిగింది, దీనికి సంబంధించి లోపాలుంటే సరిచేసుకోవాలి. అంతేతప్ప ప్రతిసారీ అడిగినవాళ్ళందరికి కృష్ణయ్య గారు

నిరాహారదీక్ష చేస్తే కృష్ణయ్యగారేమో ఆయన ఏజంటని, ఈయనేమో మేనేజ్మెంట్ స్థాయి ఏజెంట్ అని ప్రశ్నించే వారందరినీ కూడా నోరు మూయించడానికే ఇది ఒక ప్రక్రియ క్రింద ఉపయోగించడం మంచిది కాదు. బి.సి.ల నోళ్లు మూయించడానికి ఈ విధంగా attribute చేయడం జరుగుతోంది. మేనేజ్మెంట్ కొంప మునిగిపోయింది ఏమీ లేదు, వాళ్ళకు ఉంటే నడుపుతారు, లేకపోతే లేదు. విద్యార్థులను ఇబ్బందిపెట్టే పరిస్థితి రావడానికి వీల్లేదు. మీరు చేయగలిగితే చెయ్యండి. చెయ్యలేకపోతే చేతులు ఎత్తెయ్యండి ఫర్వాలేదు. అంతేతప్ప మేము చేస్తాము, చేస్తాము అనడం సరైనది కాదు. ఏది ఏమైనా మనము డైవర్ట్ అవుతున్నాము. సోదర సభ్యులు చేసిన కామెంట్స్‌ని విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాము. లేదూ, విత్‌డ్రా చేసుకునే సంస్కారం ఆయనకు లేకపోతే వాటిని expunge చెయ్యండి.

(అంతరాయం)

శ్రీ టి. భానుప్రసాద రావు : గౌరవ సభ్యులు అర్థం చేసుకోవలసింది ఏమిటంటే, నేను మీరు ఈ వ్యాపారం చేస్తున్నారని చెప్పలేదు. నేను మీరు కాలేజీల తరపున మాట్లాడినట్లుగా మాట్లాడారని అన్నాను.

(అంతరాయం)

MR. CHAIRMAN : O.K., I will go through the records and remove that portion.

(అంతరాయం)

శ్రీ టి. భానుప్రసాద రావు : అధ్యక్షా, అత్యంత ప్రజాదరణ కలిగినటువంటి దివంగత నేత డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి అట్టడుగు వర్గాల ప్రజలలో సరైన విద్యను అందించడం ద్వారానే ఈ రాష్ట్ర భవిష్యత్తును నిర్మించవచ్చునే లక్ష్యంతో ప్రారంభించిన ఈ పథకాన్ని చిత్తశుద్ధితో ముందుకు తీసుకువెళ్ళే ప్రయత్నంలో ఉంది. అందులో ఏమాత్రం సందేహం లేదు.

(గౌరవ డెప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

ఈ ప్రభుత్వం 2009-10 సంవత్సరంలో రూ.1468 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఇందులో ఇంకా నిధులను విడుదల చెయ్యవలసిన మాట వాస్తవం. అందులో ఎవరూ మసిపూసి మారేడుకాయ చేయడం లేదు. ఇందులో ప్రభుత్వం అన్నీ చేస్తామని అస్సూరెన్స్ ఇస్తున్నది, అన్నీ కూడా త్వరలోనే పూర్తి చేస్తుంది. అయితే ఇది మన రాష్ట్రంలోనే కాదు, ప్రపంచం మొత్తం మీద ఆర్థిక మాంద్యం ఉన్న కారణంగా, కొంత ఆలస్యం జరిగిందనే మాట వాస్తవం. అయితే, ప్రభుత్వం చిత్తశుద్ధితో వీటిని అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నది. ఈ రోజున ప్రతిపక్షనాయకులు అనుకుంటున్నట్లుగా, వీళ్లు చేతులెత్తేస్తారు, ఎంత తొందరగా చేతులెత్తితే బాగుండు అనే ఉపన్యాసాలు నడవవు. 9 సంవత్సరముల పాలనలో ఉన్న ప్రభుత్వం better late than never...

(అంతరాయం)

అధ్యక్షా, ప్రభుత్వానికి నేను కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఈ రోజు, ఈ సమస్యను అధిగమించడానికి ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు కూడా ఈ సమస్యలో కొంత భాగం తీసుకోవలసిన అవసరం ఉంది. ఈరోజు సామాజిక న్యాయం చేయవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రంలో కానీ,

మరే ప్రాంతంలో అయినా బిల్డర్లకు కూడా కొన్ని రూల్సు పెట్టారు. కట్టదలచుకున్న ఇండ్లలో లోయర్ ఇన్‌కం ఉన్న వాళ్ళకు కూడా కట్టించవలసిన అవసరం ఉంది. ఈ రోజున బంజారాహిల్స్ ప్రాంతంలో ఫ్లాట్స్ కట్టినా కూడా అందులో 500 స్క్వేర్ ఫీట్ ఫ్లాట్స్ కట్టవలసిందే. అటువంటి చట్టాలను ఏ వ్యాపారంలో అయితే తీసుకువచ్చారో, ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న అన్ని ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలు, వారు కూడా వ్యాపారాలుగానే నడుపుతున్నారు. ఇందులో వారు 15 శాతమో, 20 శాతమో గవర్నమెంట్‌కి free of cost క్రింద తీసుకురావలసిన అవసరం ఉంది. అదేవిధంగా మిగిలిన మేనేజ్‌మెంట్ కోటా క్రింద ఇచ్చిన సీట్లు కూడా మేనేజ్‌మెంట్ వారు ఫీజు నిర్ణయించుకునే విధంగా ప్రభుత్వం వాళ్ళకి పర్మిషన్ ఇవ్వాలి. కానీ ప్రభుత్వానికి కొన్ని సీట్లు ఫ్రీగా ఇచ్చే ప్రయత్నం చేసినట్లయితే కనుక అటు కాలేజీల వాళ్ళకి, ఇటు విద్యార్థులకు, అటు ప్రభుత్వానికి వెసులుబాటుగా ఉంటుంది. ఈ విధంగా మేనేజ్‌మెంట్ వారితో కూర్చుని మాట్లాడి.....

(అంతరాయం)

ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం ఒక రూల్ తెచ్చింది. టోటల్‌పర్సెంటేజ్ లాండ్‌లో ఐదు శాతం భూమిని ప్రభుత్వం ఫ్రీగా ఇస్తోంది.

శ్రీ బొమ్మిడి నారాయణ రావు (అసెంబ్లీ) : అది మున్సిపాలిటీ యాక్ట్‌లోనే ఉంది.

శ్రీ టి. భానుప్రసాద రావు : లేదండీ, లేదు. అది కేంద్రం తెచ్చింది. అది మున్సిపల్ చట్టంలో లేదు. మున్సిపల్ చట్టంలో ఎక్కడా ఫ్రీగా లాండ్ ఇవ్వాలని లేదు సర్. దానిని కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యనే తీసుకువచ్చింది.

శ్రీ బొమ్మిడి నారాయణ రావు : ఇది మున్సిపల్ యాక్ట్‌లో లేకపోతే నేను బయటకు వెళ్ళిపోతాను... నేను చాలా సంవత్సరాలు అందులో పని చేశాను. నాకు దాని గురించి తెలుసు....

(అంతరాయం)

శ్రీ టి. భానుప్రసాద రావు : ఈ రోజున గౌరవ సభ్యులు ప్రతి టాక్సు కడుతున్నామని చెబుతున్నారు, నేను ఇక్కడకు వచ్చేంతవరకు వ్యాపారంలో ఉన్న వ్యక్తినే. ఏ విధంగా పన్నులు కట్టాలో నాకూ తెలుసు. కానీ, ప్రభుత్వంలో ఉన్నటువంటి వ్యక్తులుగా నేను చెప్పేది ఏమిటంటే ఇందులో ఎన్ని లోపాలున్నాయో అందరికీ తెలిసిన విషయమే. కావున సోషల్ రెస్పాన్సిబిలిటీ వహిస్తూ, కాలేజీలను కూడా ఇందులో భాగస్వాములను చేస్తూ, ఎంతో కొంత దీని ద్వారా వచ్చేట్లుగా చూడడం, దీనిని సెపరేట్‌గా చేసి, వీటన్నింటిని ఎప్పటికప్పుడు రిలీజ్ చేయడం ద్వారా, కొన్ని వర్గాలకు ఈ రోజున చాలా పన్నులన్నీ వేరుగా వెడుతున్నాయని అన్పించవచ్చు, కానీ ఈ రాష్ట్ర భవిష్యత్తుకు పెట్టుబడి మాత్రమే ఇది. రేపు వీళ్ళందరూ ఎడ్యుకేట్ అయితే, ఆ రోజు రాష్ట్రానికి మరింత రెవెన్యూ వస్తుంది. ఇది ఇప్పుడు మన భవిష్యత్తుకు పెట్టుబడిగానే భావించాలి. అవసరం అయితే, పన్నులు వేసి అయినా, ఖచ్చితంగా వీటిని అమలు చెయ్యాలని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

మ. 12.40

శ్రీ పాలడుగు వెంకట్రావు (అసెంబ్లీ) : అధ్యక్షా, సమస్య ఈ జాతి భవిష్యత్తుకు సంబంధించినదిగా భావించి మనం మాట్లాడుకుంటున్నాము. ఇక్కడ రెండు విషయాలు ప్రభుత్వానికి చెప్పవలసిన అవసరం ఉన్నది. ఇక్కడ ఇందుకు సంబంధించిన మంత్రులు ముగ్గురు ఉన్నారు, దీనిపై వారు స్పందించవలసిన

అవసరమున్నది. పది సంవత్సరాలు అయిన తరువాత కూడా మేనేజ్‌మెంట్ కోటా కింద సీట్లు ఇవ్వవలసిన అవసరమున్నదా? పది సంవత్సరాల క్రితం మూడు, నాలుగు లక్షల రూపాయలు కూడా ఇంజనీరింగ్ సీట్లకు ఇచ్చిన సందర్భాలున్నాయి. అలా సుమారు 30, 40 సీట్లకు మేనేజ్‌మెంట్ వారు డబ్బులు వసూలు చేయడం జరిగింది. వారు దేశానికి చేసిందేమీలేదు. కేవలం వ్యాపార సంస్థలుగా పెట్టుకొని వందల ఎకరాల భూమిని కొనుక్కొని మళ్లీ రియల్ ఎస్టేట్ వ్యాపారానికి కూడా పనికి వస్తుందని కొని పెట్టుకొన్నారు. నేను మంత్రిగారిని అడిగేదేమంటే ఎన్నాళ్లు మేనేజ్‌మెంట్ కోటాలో ఈ పద్ధతిలో ఇస్తూ ఉంటారు? కొత్తగా కాలేజీలు పెట్టుకున్నవారికి ఒక అయిదు సంవత్సరాలు, మరో రెండు సంవత్సరాలు కోటా ఇవ్వడంలో న్యాయమున్నది, అంతేగానీ ఈ విషయంలో రిలాక్స్ చేయడానికి ప్రభుత్వం జీవో తీసుకువస్తే, ఖచ్చితంగా ప్రభుత్వానికి బెనిఫిట్ అవుతుంది. రెండవ విషయం ఏమిటంటే, అసలు ప్రైవేటు కాలేజీలలో ప్రభుత్వం డబ్బులు కడుతున్నా రు చాలా సంతోషం. బడుగు వర్గాల విద్యార్థులకు ఫీజులు నేను కడతాను, వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దుదామనే ఆశయంతో రాజశేఖరరెడ్డిగారు ఏర్పాటు చేసిన పథకం ఇది, దీనిని నేను స్వాగతిస్తున్నాను. కానీ, రెండు నెలల క్రితం ప్రభుత్వం గనక డబ్బులు కట్టకపోతే మేము కాలేజీలు మూసివేస్తామని చెప్పారు. వాళ్లకి దమ్ముంటే కాలేజీలను మూయమనండి. డబ్బులు తీసుకుంటూ, రెండు నెలలు డబ్బులు ఇవ్వలేకపోతే బీద విద్యార్థులను త్రెటెన్ చేసే మాటగా పేదవాళ్లు ఉన్నారని కాలేజీలు మూస్తామని చెప్పారు. అంతకుముందెప్పుడైనా చెప్పారా? ఈ రోజు నేను రిజర్వేషన్లు ఎందుకు పెట్టరని మంత్రులను అడుగుతున్నాను. ప్రభుత్వం యొక్క సత్తా చూపించవలసిన అవసరమున్నది. బేసిక్ ఫౌండేషన్ నుండి రిజర్వేషన్ పెట్టవలసిన అవసరమున్నది. హైదరాబాద్ పబ్లిక్ స్కూలులో ఐఏఎస్, ఐపిఎస్ లాంటి వాళ్ల పిల్లలు మాత్రమే చదువుకునేవాళ్లు. నేను తిరిగి ప్రయత్నం చేసిన తరువాత, అక్కడ అన్ని కులాల వారికి ఖచ్చితంగా కావాల్సిన రేషియోలో చదువుకునే అవకాశం కల్పించారు. అన్ని ప్రభుత్వ కాలేజీలలో రిజర్వేషన్లు లేవా? టీచర్లకు రిజర్వేషన్లు లేవా? లేకుండానే A.P.P.S.C.పరీక్షలన్నీ కండక్ట్ చేస్తున్నారా? అందుకని ఖచ్చితంగా అన్ని ప్రైవేటు కాలేజీలలో రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు పెట్టమని సభా ముఖంగా అడుగుతున్నాను. అయిదుగురు మంత్రులు ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి సమాధానం చెప్పారు. మనమేమీ తప్పు చెయ్యలేదు. ఫీజులు కట్టడం కొద్దిగా ఆలస్యమైనది. ఇది ఎకనామిక్ ఇష్యూ. అయినా అయిదువందల కోట్లు రూ.లు ఇచ్చాము. అగష్టులో ఇస్తామని క్యాటగారికల్‌గా ప్రభుత్వం చెప్పడం జరిగింది. డబ్బులు ఇవ్వకుండా ఎగ్గొడతామని చెప్పలేదు. దీనికి సమ్మెలు, అరెస్టులు, ఆందోళనలు, హంగర్ స్ట్రైక్‌లు ఇన్ని చేశారు. ఇచ్చేది ప్రభుత్వం, మాట పడేది కూడా ప్రభుత్వమే. ప్రభుత్వానికి గట్స్ ఉండాలి, ఆవేశం ఉండాలి, గోల్ ఉండాలి. అందుకని రిజర్వేషన్ పెట్టవలసిన అవసరమున్నది, పెట్టకపోతే దేశానికి అన్యాయం చేసిన వాళ్లు అవుతారు, మేనేజ్‌మెంట్ వాళ్లని బలపరచిన వాళ్లు అవుతారు, ప్రైవేటు మానేజ్‌మెంట్ పై కంట్రోల్ తీసుకురావలసిన అవసరమున్నది. ఇంతకుముందు చెప్పిన కాలేజీల సంఖ్యలో కనీసం వంద కాలేజీలలో స్టాఫ్ లేరని, కనీస వసతులు లేవని చెబుతున్నారు. రాజ్యాంగ బద్ధమైన హక్కులను విద్యార్థులకు కల్పించవలసిన అవసరమున్నది. ప్రభుత్వం మేనేజ్‌మెంట్ తరఫున ఉండడానికి వీలు లేదు. రాజ్యాంగం తరఫున, ప్రజల తరఫున, విద్యార్థుల తరఫున పనిచేయాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉన్నది. కాబట్టి రిజర్వేషన్ విధానాన్ని అమలు జరపాలని కోరుతున్నాను.

శ్రీ జల్లి విల్సన్ (అసంబ్లీ) : అధ్యక్షా, ప్రతిభావంతులైనటువంటి బిసి విద్యార్థులకు బోధనా ఫీజులు, స్కాలర్‌షిప్పులు ఇవ్వడమంటే వారిలో ఉన్నటువంటి మానవ వనరులను ఉపయోగించుకోవడమే ప్రధాన లక్ష్యం. అందుకుగాను ఈ పథకాన్ని మనం బలపరచవలసిన అవసరమున్నది. 2008-09 లో నాటి

ముఖ్యమంత్రి డా. వై.యస్. రాజశేఖర రెడ్డి గారు ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. పథకాన్ని మాత్రం ప్రవేశ పెట్టారు గానీ, అందుకు సరిపడా నిధులను విడుదల చేయలేని పరిస్థితి రావడమే ఈ రోజు రాష్ట్రంలో అనేక ఉద్యమాలు రావడానికి కారణమని మనం గమనించవలసిన అవసరమున్నది. 2008-09 లో ఈ పథకానికి రూ.1823 కోట్ల రూపాయలు అవసరం కాగా, రూ.1385 కోట్లు మాత్రమే విడుదల చేయడం జరిగింది. అంటే రూ.438 కోట్లు బకాయిలు అనేది అప్పటి నుండే ప్రారంభమయింది. ఈ బకాయిలు విడుదల కాలేదని కాలేజి యాజమాన్యాలు మొదటి సంవత్సరంలోనే కాలేజీ విద్యార్థులను చాలా ఇబ్బందులు పెట్టిన సంఘటనలు కూడా ఉన్నాయి. తొలి ఏడాదిలో ఏర్పడినటువంటి అనుభవాలను, గుణపాఠాలను తీసుకుని, అటువంటి వాటిని సరిచేయాలనే ఆలోచన మన ప్రభుత్వానికి లేకుండా పోయింది. తరువాత సంవత్సరంలో 2009–10 సంవత్సరంలో అదే నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం వల్ల ఈ పథకం అమలుకు వచ్చినా, దాదాపు 24 లక్షల మంది విద్యార్థులకు ఆ సంవత్సరంలో రూ.3,431కోట్లు అవసరం కాగా, కేవలం రూ.1468 కోట్లు మాత్రమే విడుదల చేసింది. అంటే ఈ రెండు సంవత్సరములకు కలిపి బకాయిలు సుమారు రూ.2,401 కోట్ల రూపాయలకు చేరిందని మనం గమనించాలి. అలాగే ఈ సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించింది కేవలం రూ.511 కోట్లు మాత్రమే. ఇది ప్లానింగ్ బడ్జెట్ అని రోశయ్య గారు చెబుతూ ఉన్నారు. ముఖ్యంగా మనం గమనించాల్సింది ఈ కేటాయింపులలో సగానికి పైగా ఈ బకాయిలు ఉండడం, ఇది మన రాష్ట్ర చరిత్రలో లిఖించాల్సిన అవసరం ఉందని నేను చెపుతున్నాను. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం ముగిసి నెల రోజులు అయినా, బకాయిలు విడుదల కాకపోవడం వలన విద్యార్థులలో, అలాగే యాజమాన్యాలలో ఆందోళన రావడం జరిగింది. సర్కారు కోతల పద్ధతిలో ఈ పథకం కూడా చేరుతుందనే ఆలోచనతో అనుమానాలు అందరిలో పెరిగాయి. పరీక్షల సమయంలో విద్యార్థులపై యాజమాన్యాల ఒత్తిడి పెరిగింది. విద్యా సంవత్సరంలో నిధులు విడుదల చేస్తున్నామని చెప్పినటువంటి ప్రభుత్వం వాటిని విడుదల చేయలేకపోయింది. ఈ సంవత్సరం జూలై 12 లోగా ఫీజులు చెల్లించకపోతే, తిరిగి ప్రవేశానికి అనుమతి లేదని యాజమాన్యాలు ఆదేశాలు జారీ చేయడం వల్ల, ఫీజులు చెల్లించాల్సిన విద్యార్థుల పేర్లు నోటీసు బోర్డుల పైన ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది. ఉన్నపళంగా రూ.30,000 చెల్లించడం అంటే, పేద విద్యార్థులకు సాధ్యం కాదు.

మ.12.50

ప్రజాజీవన విధానంలో ఈ కుటుంబాలు ఎదుగుబొదుగు లేకుండా ఉన్న పరిస్థితి ఉంది . విద్యార్థినీ విద్యార్థులు ఉద్యమాలు, విద్యార్థుల యూనియన్లు, కులసంఘాలు ఎంత మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా ఉన్న పరిస్థితి ఉంది . దీనికి శాశ్వతమైన పరిష్కారం కావాలని విద్యార్థుల యూనియన్స్, ప్రజా సంఘాలు కోరుతున్నాయి . అనర్హులు ఉంటే తీసివేయాలని అందరూ కోరుతున్నారు . ఇది మంచి ఆలోచనే . విద్యార్థుల భయాందోళనలు, కాలేజ్ యాజమాన్యం వేధింపులు చేస్తుండడం వలన బిసి నాయకులు కృష్ణయ్యగారు ఆమరణ దీక్షకు పూనుకోవలసి వచ్చింది . దానివలన న్యాయం జరుగుతుందని భావిస్తున్నారు . ఏ ఒక్క విద్యార్థికైనా అన్యాయం జరిగిందా అని రోశయ్యగారు ప్రశ్నిస్తున్నారు . మూడురోజుల క్రిందట హైదరాబాద్ కలెక్టరేట్ ఎదురుగాను, అనేకచోట్ల ఎన్ని ధర్నాలు, నిరసనలు జరిగాయి ? ఈ విద్యాసంవత్సరం ముగిసేనాటికి ఫీజు చెల్లింపులు, ఉపకార వేతనాల చెల్లింపుల పైన కూడా చర్య తీసుకోవాలని కోరుతున్నారు . ఆన్‌లైన్ చెల్లింపు ఈ ప్రభుత్వం మొదటే ప్రారంభించి ఉంటే ఇన్నికష్టాలు వచ్చిండేవి కావు . సెల్ఫ్ ఫైనాన్స్‌కు రు . 20 వేలు ఇస్తామని మంత్రివర్గ ఉపసంఘం చెప్పడం ఇది మంచి ఆలోచన కాదని చెబుతున్నాను . బకాయిల చెల్లింపుకు రు . 1000 కోట్లు విడుదల చేస్తున్నామని

అఖిలపక్ష సమావేశంలో రోశయ్యగారు చెప్పారు . మిగిలింది ఆఖరుకు విడుదల చేస్తామని చెబుతూ, ఈ ఆర్థిక సంవత్సరంలో సరిపడ ఇవ్వడం కుదరకపోతే వచ్చే సంవత్సరం ఏర్పాటుచేస్తామని చెబుతున్నారు . దీనిపైన కాలేజ్ యాజమాన్యాల, విద్యార్థుల ఆలోచన కూడా మనం గమనించివలసి ఉంది . గ్రామాలలో కులవృత్తులు నాశనం అవుతున్నాయి . చదువును నమ్ముకున్న విద్యార్థులను ఉన్నతవిద్యకు దూరం చేయవద్దని కోరుతున్నాను . ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులకు మెస్, కాస్మెటిక్ ఛార్జీలు చాలా తక్కువగా ఉన్నాయి . పెరుగుతున్న ధరలను బట్టి పెంపుదల చేయాలని కోరుతున్నాను . బకాయిలు విడుదల చేసి విద్యార్థుల భయాందోళనలు తొలగించి సరైన విద్యాభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాను . ఆన్‌లైన్ ద్వారా బ్యాంకు ఎకౌంట్లు ఓపెన్ చేసే సందర్భంలో విద్యార్థులకు 50, 60 కిలోమీటర్ల దూరంలో ఉన్నచోట ఓపెన్ చేస్తున్నాము. దానివలన దూరాభారం కలిగి, విద్యార్థులు ఈ డబ్బు వినియోగించుకోలేని పరిస్థితి కనిపిస్తున్నది. కాలేజ్ ప్రెమిసెస్‌లో గానీ లేక కాలేజ్‌కు అతిదగ్గరలో ఉన్న బ్యాంకులో కాని వారి ఎకౌంట్ ఓపెన్‌చేసి వారిని ఆదుకోవాలని కోరుతున్నాను . ఈరోజు ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ హాస్పిటల్స్‌లో వైద్యం అందించడం, విద్యార్థులకు ఇస్తున్న ఫీజు రీఇంబర్స్‌మెంట్ గురించి ప్రభుత్వం చేస్తున్న సహాయాలు, ఇవన్నీ పాలడుగు వెంకటరావుగారు చెప్పినట్లుగా లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా మనవిచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, మొదటి విషయం ఏమిటంటే, మాకు నోట్ సర్క్యులేట్ చేశారు . ఇది ఇంగ్లీషులో ఉంది . షార్ట్ డిస్కషన్ ఉంటుందని మొదటే తెలుసు . బిఏసిలో షార్ట్ డిస్కషన్ ఫైనలైజ్‌చేశాము . నోట్ ఇంగ్లీషులో ఇవ్వడం అన్యాయం . ఎన్నిసార్లు చెప్పినా అమలుజరగడంలేదు . తమరయినా రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను .

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : బిఏసిలో మీరంతా సభ్యులుగా ఉన్నారు . నేను అందులో లేను . మీరు అప్పుడే డెసిషన్ తీసుకుంటే సరిపోతుంది . ఇకముందు నోట్ తెలుగులో ఇవ్వాలి .

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, విద్యార్థులకు ఇది చాలా బర్నింగ్ సమస్యలాగా ఉంది . చాలామంది పెద్దలు మాట్లాడారు . అసలు విషయం ఏమిటంటే, విద్యార్థుల ఫీజు బకాయిలు ఉన్నమాట వాస్తవమా కాదా అనేది పాయింట్ . సమస్యలు ఉన్నాయి . పరిష్కారం కావాలి. సమస్యలు ఇట్లా పరిష్కారం చేద్దామని ప్రభుత్వం చెప్పవచ్చు , ఇతరులు ఆలోచించవచ్చు అర్థం చేసుకోవచ్చు . కానీ సమాధానం చెప్పేదగ్గర ఎదురుదాడి అవుతోంది. యాజమాన్యాల వలన సమస్య వస్తున్నది . మనం మొన్న ప్రశ్న అడిగితే ఎదురుదాడి రూపంలో రావడం అభ్యంతరకరమైన విషయం . అందువలన సమస్య పక్కదారి పట్టడానికి అవకాశం ఉంది . బేసిక్‌గా పెద్దలు అనేది విద్యను ప్రైవేటుపరం చేయడంవలన మన ప్రభుత్వానికి చిక్కు వచ్చింది అని. ప్రభుత్వం విద్యార్థుల బాధ్యత తీసుకునివుంటే, ఈ ప్రైవేటు కాలేజ్‌ల సమస్యలు, మోసాల సమస్యలు రావు . ప్రభుత్వానికి, ప్రైవేటు యాజమాన్యానికి ఉన్న లింక్, విధానపరమైన అంశం అన్నీ గందరగోళానికి కారణం అవుతున్నాయి . ఇందులో మార్పు రాకుంటే ఇది మారే పరిస్థితి లేదు . ఆ విషయంలో ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని నేను తమరిని కోరుతున్నాను . ఇది సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన అంశం దీనిపైన పెద్దలు ఎవరు మాట్లాడినా విద్యార్థుల పైన పెట్టే ఖర్చు పెట్టుబడిగా చూడాలి . దేశానికి, రాష్ట్రానికి

ఉపయోగపడే విధంగా చూడాలని మాట్లాడుతున్నాము . ఆచరణలో దానికి భిన్నంగా వస్తున్న పరిస్థితి ఉంది . ఉదాహరణకు 2009-10 లో బిసి విద్యార్థుల ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ కు రూ. 1100 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటే, రూ. 287 కోట్లు మాత్రమే ఇచ్చారు . ఉపకార వేతనాలు రూ. 191 కోట్లకు గాను రూ. 180 కోట్లు మాత్రమే ఇచ్చారు . ఇబిసి లకు రూ. 480 కోట్లు అవసరమైతే రూ. 180 కోట్లు మాత్రమే ఇచ్చారు . ఈ విధంగా తక్కువ బడ్జెటు రిలీజ్ కావడం వలన ఈ సమస్య వస్తున్నది . మేము ఎక్కువ ఇచ్చాము, గతంలో ఇంతకుముందు ఇవ్వలేదు అన్నారు . ఎక్కువ ఇచ్చారు . విద్యార్థినీ విద్యార్థులు సంతృప్తికరంగా ఉన్నారు . చెప్పింది సక్రమంగా ఇవ్వకపోవడం వలన గందరగోళ పరిస్థితి దాపురించింది . అనేక అవకతవకలు జరుగుతున్నాయి . ఆన్‌లైన్ ఇస్తున్నామని అంటున్నారు . ఇందులో ఉన్న లోపాలు స్వయంగా చూచాము . అధికారులు ఏమంటారంటే, మేము మొత్తం డబ్బులు ఇస్తాము గాని విద్యార్థులను కాలేజ్ నుండి వెళ్లగొట్టవద్దని అంటారు . విద్యార్థులను ఇబ్బందిపెట్టవద్దని చెబుతామని అంటారు . మీరు డబ్బులు కడితే కట్టండి లేకుంటే లేదు, లేకపోతే మీరు పేమెంట్ ఇవ్వండి, వచ్చిన తరువాత తీసుకోమని విద్యార్థులకు చెబుతున్నారు . నేను రంగారెడ్డి జిల్లా అధికారి దగ్గరకు వెళ్లాను . ఆరు మాసాల నుండి ఒక కేసు పరిష్కారం కావడంలేదు . కారణం అతని వివరాలు ఆన్‌లైన్‌లో సక్రమంగా ఫీడ్ కాలేదు కాబట్టి మేము ఏమీ చేయలేము అంటారు . దానిని సరిచేయాల్సిన బాధ్యత ఎవరిది ? ఆ బాధ్యత తీసుకోకుండా విద్యార్థులను విసిగిస్తున్నారు, చెప్పులరిగే విధంగా తిప్పుతున్నారు . సమస్య పరిష్కారం కావడంలేదు . దానికి కారణం బడ్జెటు లేకపోవడమే . డబ్బులు లేవు, వాళ్లు ఇస్తేగానీ మేము ఇవ్వలేము, మీరు శాసనసభ, శాసనమండళ్లలో వొత్తిడితెచ్చి అడగండి అని అధికారులు చెబుతున్నారు . కావలసిన డబ్బులు రిలీజ్ చేయకపోవడం వలన పెండింగ్ ఉండడంవలన ఇటువంటి సమస్యలు వస్తున్నాయి . రాబట్టి తక్షణమే డబ్బులు కేటాయించాల్సిన అవసరం ఉందని తమరిద్వారా కోరుతున్నాను. రూ.1100 కోట్లు అవసరం ఉంటే రూ. 511 కోట్లు కేటాయించారని పత్రికలలో చూచాను .

మ.1.00

బకాయిలు విడుదల చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. అనర్హులు ఎవరైనా వుంటే వారి మీద చర్యలు తీసుకోమనండి. కళాశాలలకు సంబంధించి, చాలా రకాలైన అవకతవకలు చేసే వారు కూడా వున్నారు. వారి మీద చర్యలు తీసుకోకుండా, వారిని వదిలిపెట్టి, ఫీజులు అడిగే వారి మీద దాడి చేసే పరిస్థితి వుంటే అది చాలా అన్యాయం. అందుచేత తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారం టోటల్ బడ్జెట్ రిక్వైర్డ్ రూ.4152 కోట్లు, బడ్జెట్ ప్రొవైడెడ్ రూ.1282 కోట్లు, అడిషనల్ బడ్జెట్ రూ.2862 కోట్లు. ఎంత పెండింగ్ వుండిపోతోందో చూడండి. ఒకేసారి బడ్జెట్ రిలీజ్ చేయకపోవడం వల్ల చాలా తీవ్రంగా జాప్యం జరుగుతోంది. మీరు బిసి, ఒబిసి, ఎస్‌సి, ఎస్‌టి వర్గాల వారికందరికీ ఇస్తున్నారు చాలా సంతోషం . కాని మీరు స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నప్పటికీ సకాలంలో ఇవ్వకపోవడం వల్ల సమస్యలు వస్తున్నాయి. ప్రభుత్వం చిత్తశుద్ధితో వట్టి మాటలు మాని గట్టి మేలు తలపెట్టాలి. డబ్బులు రిలీజ్ చేస్తే సమస్య పరిష్కారం అవుతుంది. అందువల్ల తక్షణమే నిధులు రిలీజ్ చేయాలని ప్రభుత్వాన్ని తమరి ద్వారా కోరుతున్నాను. ఈ లోపల విద్యార్థులకు ఇబ్బంది కలుగజేయకుండా యాజమాన్యాలకు తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె.వి.వి. సత్యనారాయణ రాజు (తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి) : అధ్యక్షా, హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి అమెరికా సంయుక్త రాష్ట్రాలలో 79 శాతం సగటున అభివృద్ధి వుంటే, యుకె, కెనడా, ఆస్ట్రేలియా వంటి సెకండ్ కంట్రీస్‌లో దాదాపు 45, 46 శాతం అభివృద్ధి వుంటే, ఈ రోజున ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలను చూస్తే, ఆసియా ఖండంలోని, భారత దేశంలో 8.61 శాతం, చైనాలో 21 శాతం మంది హ యర్ ఎడ్యుకేషన్‌కు వెళుతున్నారు. దానిని గమనించి మన దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్. రాజశేఖర రెడ్డి గారు, ఇంతకు ముందు మన రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి వర్గాల విద్యార్థులకు మాత్రమే ఫీజు రీఎంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, స్టయిపెండ్‌లు ఇస్తూ వుంటే, వాటిని సాట్యురేషన్ విధానంలో బిసి, ఇబిసి, వర్గాల విద్యార్థుల వారికి కూడా లక్ష రూపాయల లోపల వార్షికాదాయం కలిగి వుంటే, వారికందరికీ కూడా వర్తింపజేయడం జరిగింది.

ఐటిఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, ఫార్మసీ, మెడికల్, పారా మెడికల్ వంటి అన్ని కోర్సులనూ చదువుకునే ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ విద్యార్థులకు గత సంవత్సరం 22.60 లక్షల మందికి ఫీజు రీఎంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, స్టయిపెండ్లు ఇవ్వడం జరిగింది. నేను చాలా సందర్భాలలో చెప్పడం కూడా జరిగింది, ఈ సంవత్సరం చదువుకునే పేద విద్యార్థులు ఎక్కువ మంది వుంటారు, ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని చదువుకోవడం వల్ల విద్యాబుద్ధులు వచ్చి వారికి ఉపాధి కలుగుతుందని భావిస్తున్నాను. 2010-11 విద్యా సంవత్సరంలో సుమారు 31.60 లక్షల మంది విద్యార్థినీ విద్యార్థులు వుండవచ్చునని ఒక అంచనా. వ్యవస్థలో గల లోపాలను గురించి చాలా మంది పెద్దలు మాట్లాడడం కూడా జరిగింది.

దీనికి సంబంధించి, 2, 3 విషయాలను సభ దృష్టికి తీసుకువస్తాను. 15 రోజుల క్రితం క్యాబినెట్ సబ్ కమిటీలో ముఖ్యమంత్రి గారు ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఒక సంవత్సరం పాటు లేటయింది, లాస్ట్ ఇయర్ బకాయిలు ఇంకా చెల్లించలేదు, ఆ విషయాన్ని గురించి కొంచెం పరిశీలించమని నాకు ఎంట్రస్ట్ చేయడం జరిగింది. నేను ఫైనాన్స్ డిపార్టుమెంటుతో కాని, సిఎం గారి ఆఫీసుతో కాని సమన్వయం చేయడం జరిగింది. సీనియర్ కాలేజీలకు పరవాలేదు కాని 3, 4 సంవత్సరాల క్రిందట ప్రారంభించిన కళాశాలలు మూతపడే పరిస్థితి వుంది, విద్యార్థినీ విద్యార్థులు ఇబ్బంది పడే పరిస్థితి వుంది కాబట్టి మే నెలాఖరుకు రూ.500 కోట్లు బకాయి చెల్లింపుల క్రింద ఇచ్చారు. మిగతా మొత్తాలను చెల్లించడం జరుగుతుందని ముఖ్యమంత్రి గారు ఇక్కడ హామీ కూడా ఇచ్చారు. ఆ ప్రకారంగా విద్యార్థినీ విద్యార్థులకు స్టయిపెండ్లు, స్కాలర్‌షిప్ మొత్తాలను చెల్లించేందుకు అకౌంట్లను ఓపెన్ చేయించడం జరిగింది.

ఇ-గవర్నెన్స్‌కు సంబంధించి ఇంతకు ముందు ప్రైవేటు వ్యవస్థకు ఇచ్చినప్పటికీ ఇప్పుడు ప్రభుత్వమే వాటిని నిర్వహిస్తున్నది. ఇప్పుడు సిస్టమ్స్ అన్నీ స్ట్రీమ్‌లైన్ అయ్యాయని నేను భావిస్తున్నాను. అయితే ఒక చిన్న విషయం ఏమిటంటే, అనర్హులైన విద్యార్థినీ విద్యార్థులకు కొంతమందికి ఉపకార వేతనాలు కాని, ఫీజు రీఎంబర్స్‌మెంట్ కాని అందే పరిస్థితి వున్నదని ప్రభుత్వానికి నేను ఒక నోట్‌ను కూడా సమర్పించడం జరిగింది. ఎందుకంటే చాలా మంది ఆర్థిక పరిపుష్టి కలిగిన వారు కూడా ఎంఆర్‌ఓ నుంచి ఒక సర్టిఫికెట్‌ను తీసుకుని ప్రభుత్వ పేద విద్యార్థులకు కల్పిస్తున్న ఇటువంటి సదుపాయాలను దుర్వినియోగం చేస్తున్నారు. ఎక్కువ మంది బెనిఫిషియరీస్ వుంటున్నారు కాబట్టి ఒక కన్‌క్లూజన్ కావాలి. ఎవరైతే పేద, బడుగు, బలహీన వర్గాల వారు వున్నారో, ఎవరైతే అర్హులు వున్నారో, వారికి ఈ పథకాల ఫలాలు అందాలనేది ప్రభుత్వం ఉద్దేశ్యం కాబట్టి ఒక నోట్‌ను ప్రభుత్వానికి నేను అందజేయడం దరిగింది.

ఇందాక పాలడుగు వెంకట్రావు గారు చెప్పారు, మొత్తం సీట్లను ప్రభుత్వమే నింపాలని చెప్పారు. ఈ రాష్ట్రంలో ఇంజనీరింగ్ కాలేజీలలో కాని, ప్రొఫెషనల్ కాలేజీలు కాని, ఏ కళాశాల అయినా కాని కామన్ ఫీజును ప్రభుత్వమే ఫిక్స్ చేసి, మొత్తం సీట్లను ప్రభుత్వమే నింపే పరిస్థితిని గురించి గత బడ్జెట్ సమావేశాలలో కూడా నేను సూచించడం జరిగింది. ప్రభుత్వమే మెరిట్ ప్రాతిపదిక మీద సీట్లను కేటాయిస్తే, విద్యార్థినీ విద్యార్థులకు మేలు జరుగుతుంది. కావాలంటే 10 శాతమో, 15 శాతమో ఇన్‌సెంటివ్స్ ఇవ్వవచ్చును కాని, ఇంతింత పర్సంటేజెస్ ఇవ్వవలసిన అవసరం లేదు. ఒక విద్యా సంస్థ అధిపతిగా నేను ఈ విధంగా సూచిస్తున్నాను.

ఈ సంవత్సరం మనకున్న లెక్కల ప్రకారం 2010-11 సంవత్సరంలో దాదాపు రూ.1282 కోట్లు బకాయిలు వుంటే మనం ఇంకా రూ.2870 కోట్లను విడుదల చేస్తున్నాము. ఇంత మంచి ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేస్తున్నపుడు ప్రతి రోజు ఎవరెవరో వచ్చి యాజిటేషన్లు చేస్తున్నారు. దాని పర్యవసానం గురించి నేను ప్రస్థావించ దలచుకోలేదు. నేను ఒక్క విషయం మాత్రం సుస్పష్టం చేయదలచుకున్నాను. ఈ రాష్ట్రంలో వుండే చాలా ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలతో నాకు పరిచయాలున్నాయి. నేను నాలుగైదు మీటింగ్స్‌కు కూడా వెళ్లాను. ఏ ఒక్క స్టూడెంట్‌నూ వెనక్కి పంపించేసే పరిస్థితి కలిగించవద్దని చెప్పడం జరిగింది. వరంగల్లు జిల్లాలో ఒక స్టూడెంట్‌ను పంపించారని కంప్లయింట్ చేస్తే, మేము కలెక్టరు గారిని అడగడం జరిగింది, కలెక్టరు గారు అది ఫాల్స్ కంప్లయింటని చెప్పడం జరిగింది. ప్రభుత్వం అంత స్పీడ్‌గా చర్యలు తీసుకుంటున్నది.

సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి సుభాష్ చంద్రబోస్ గారు క్యాబినెట్ సబ్ కమిటీకి చైర్మన్‌గా వున్నారు. వారు చాలా చాలా మీటింగ్స్ పెడుతూ వుంటారు. మొన్న మేము కేంద్ర మంత్రి పురందరేశ్వరి గారితో మీట్ అయినపుడు కూడా ఆగస్టు నెలాఖరుకల్లా మొత్తం బకాయిలు చెల్లించడం జరుగుతుందని మన సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి గారు చెప్పడం జరిగింది. చిత్తశుద్ధితో ఈ ప్రభుత్వం పని చేస్తున్నదని తెలియజేస్తున్నాను. నేను ప్రైవేటు విద్యా సంస్థలు నడుపుతున్నప్పటికీ కూడా ప్రభుత్వం చిత్తశుద్ధితో చేస్తున్న దానిని అభినందిస్తున్నాను. 2009-10, 2010-11 అని కాకుండా దీనిని కంక్లూడ్ చేయాల్సిందిగా మంత్రి గారికి నేను సలహా ఇస్తున్నాను. ఏదో ఒక రోజున దీనిని కంక్లూడ్ చేయకపోతే ప్రాసెస్ డిలే అయిపోతూ చేస్తున్న ఉపకారం కాస్తా అపకారంగా పరిణమించే ప్రమాదం వుంది.

ఇతర రాష్ట్రాల నుంచి కూడా చాలా మంది ప్రతినిధులు వచ్చినపుడు, ముఖ్యమంత్రి గారితో మీట్ అయినపుడు, ఈ స్కీమ్ గురించి తెలుసుకుంటూ వుంటారు. భారతదేశంలో ఇటువంటి స్కీమ్ ఎక్కడా లేదు. కార్పొరేట్ కాలేజీలు సోషల్ రెస్పాన్సిబిలిటీ తీసుకోవాలని ఇందాక భాను ప్రసాద్ గారు చెప్పారు. మేము అది చేస్తూనే వున్నాము. 'ఎ' క్యాటగిరీ క్రింద రూ.95000 కాని రూ.1.00 లక్ష కాని ఫీజు వుంటే మేము రూ.30000 లకే సీటు ఇస్తున్నాము. నేనే కాదు, చాలా మంది చేస్తున్నారు.

సభ్యులిచ్చిన సలహాలూ, సూచనలూ తీసుకుని ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఒక కన్‌క్లూజన్ చేయాల్సిందిగా కోరుకుంటున్నాను. ఈ స్కీమ్ సాట్యురేషన్ పాయింట్‌లో అమలు చేస్తామని అన్నారు. కనీసం ఇప్పటి నుంచి 10 సంవత్సరాలు డౌన్ ది లైన్, ప్లాన్‌లో ఎంత అవుతుందనేది ఈ రోజు అసెస్ చేసుకుంటే మనల్ని రోజూ ఎవరో విమర్శించే పరిస్థితి వుండదని ప్రభుత్వానికి సవినయంగా

తెలియజేసుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన తమకు నా ధన్యవాదాలు తెలుపుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

మ.1.10

శ్రీ కచ్చా జార్జి విక్టర్ (తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి) ః అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. నాకంటే ముందు మాట్లాడిన పెద్దలతో మాటలతో నేను ఏకీభవిస్తూ కొన్ని ముఖ్య విషయాలను సభ దృష్టికి తీసుకు రావాలని అనుకొంటున్నాను. కొఠారి కమీషన్‌లో ఒక సూత్రం చెప్పారు. "దేశ భవిష్యత్తు తరగతి గదిలో నిర్మించ బడుతుందని". ఇది మనం చెప్పుకోవటమే తప్ప ఆచరణలోకి వచ్చేటప్పటికి చాలా తక్కువగా కనిపిస్తున్నది. పేద, బడుగు, బలహీన వర్గాలకు, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంటు గానీ లేకపోతే స్కాలర్‌షిప్పులు ప్రవేశ పెట్టడాన్ని గానీ మేము ఆహ్వానిస్తున్నాము. అందులో ఏ రకంగానూ అనుమానం లేదు. చక్కగా అమలు జరగాలని మేము కోరుకుంటున్నాం. దురదృష్టం ఏమిటంటే దీన్ని ఆసరాగా చేసుకొని ఫీజు రీయింబర్స్‌మెంటు వస్తుంది మన పరిస్థితి ఫరవాలేదని పేద విద్యార్థులు, దళితులు స్కూల్లో చేరితే చివరకి ఫీజు రీయింబర్స్‌మెంటు ఆలస్యం కావడం వలన అనేక ఇబ్బందులు వారు ఎదుర్కొంటున్న పరిస్థితులు మేము చూస్తున్నాం. నాకు తెలిసి ఒక డి.ఎడ్ కాలేజీలో గానీ, ఒక బి.ఎడ్ కాలేజీలో గాని గత సంవత్సరం ఫీజు రీయింబర్స్‌మెంటు రాక సర్టిఫికేట్స్ వాళ్లకు ఇవ్వక మీరు ఫీజు కట్టేస్తే మీ సర్టిఫికేట్స్ ఇస్తాము లేదా మీరు నోట్ మీద సంతకం పెట్టండి అప్పుడు సర్టిఫికేట్స్ ఇస్తామని కాలేజీ వాళ్లు అంటే ఆ విద్యార్థులు నా దగ్గరకు వచ్చి ఇలా అంటున్నారని అంటే నేను ఫోన్ చేసి సర్టిఫికేట్స్ ఇప్పించడం జరిగింది. ఇవీ వాస్తవ పరిస్థితులు. కానీ మా మిత్రులు సత్యనారాయణ రాజు గారు వాస్తవం కాదని అంటున్నారు. గ్రౌండ్ రియాలిటీస్‌కి వెళ్లినప్పుడు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవం. కారణం ఏమిటంటే ఫీజు రీయింబర్స్‌మెంటు చెల్లించడంలో అసాధారణమైన జాప్యం జరిగింది. మనం చెప్పడానికి ఇబ్బంది పడవలసిన పని లేదు. తల్లిదండ్రులు పుస్తెలు తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చి ఫీజులు కట్టిన తరువాత ఒక ప్రక్కన వడ్డీ రేట్లు పెరుగుతుంటే ఇటు సర్టిఫికేట్స్ రాక అటు వడ్డీ రేట్లు పెరుగుతూ ఉంటే ఈ విద్యార్థులకు సాఫీగా సాగవలసిన విద్యాభ్యాసం అనేక ఒడుదుడుకులతో సాగుతున్నది. ఒక ఉపాధ్యాయుడు మంచి రిజల్ట్ తీసుకు రావాలంటే వారికి సరైన పరిస్థితులు మనం కల్పించలేక పోయినట్లైతే దేశ భవిష్యత్తు నిర్మించబడ్డదన్న తరగతి గదిలోనే దానికి వ్యతిరేకంగా జరిగే పరిస్థితులు ఉత్పన్నం అవతున్నాయనేది ప్రభుత్వం గుర్తించాలని నేను కోరుతున్నాను.

ఒక నోట్ మాకిచ్చారు. ఇందులో దాదాపుగా ఎంత మంది ప్రభుత్వ సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటు ఇస్తున్నారని గానీ లేకపోతే ప్రైవేటు విద్యా సంస్థలో చదువుతున్న వారికి ఎంత మందికి ఫీజు రీయింబర్స్‌మెంటు ఇస్తున్నారని గానీ అందులో ఎయిడెడ్ కళాశాల విద్యార్థులు ఎంత మంది ఉన్నారని గానీ వివరాలేమీ లేవు. ఈ వివరాలు ఇచ్చి ఉంటే కొంత ప్రయోజన కరంగా ఉండేదని అనుకుంటున్నాను. ఈరోజు విద్యా వ్యవస్థ ఎలా ఉందంటే ఒక మంత్రి గారే ఒక కామెంట్ చేశారు. " ఈ విద్యా వ్యవస్థను కార్పోరేట్ విద్యా సంస్థలు పరిపాలిస్తున్నాయి " అని ఒక స్టేట్‌మెంటు ఒకటి పేపర్‌లో వచ్చింది. చాలా దురదృష్టకరం. ప్రభుత్వం చేతిలో ఉండవలసిన విద్యా వ్యవస్థ ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోతున్నదంటే దీన్ని మనం ఎలా అర్థం చేసుకోవాలో ఒకసారి ఆలోచించాలని నేను కోరుతున్నాను. ఎందుకంటే ఈరోజు ప్రభుత్వం ఇస్తున్న రీయింబర్స్‌మెంటు...... వెంకట్రావు గారి అభిప్రాయాన్ని నేను నూటికి నూరు శాతం నేను బలపరుస్తున్నాను. ఎంత కాలం ఈ ప్రైవేటు విద్యా సంస్థలకు డబ్బులిస్తూ, స్థలాలిస్తూ మీరు వీటిని

కొనసాగిస్తారు? ఎక్కడో ఒకచోట దానికి ఫుల్‌స్టాప్ పెట్టకపోతే రేపు నాలాంటి వాడెవడో కొత్త కాలేజీ పెడతానని సైటు తీసుకొని దాన్ని ఏ రియల్ ఎస్టేట్‌కో ఉపయోగించుకొంటూ రెండో వైపు ప్రభుత్వం వద్ద నుంచి రీయింబర్స్‌మెంటు పేరు మీద ఈ సొమ్ములు తీసుకొంటారు. ప్రైవేటు విద్యా సంస్థలు రోజు రోజుకి పెరుగుతున్నాయి. రెండో ప్రక్కన ప్రభుత్వ విద్యా సంస్థల పరిస్థితి తీసుకున్నట్లైతే ఈ ఫీజు రీయింబర్స్‌మెంటు అందక వాళ్ల జీతాలు చెల్లించలేని పరిస్థితుల్లో కూడా మన ప్రభుత్వం, విద్యారంగం కునారిల్లుతుందనే వాస్తవ విషయాన్ని మనమందరం గుర్తించాలని నేను కోరుతున్నాను. ఒక మాటలో చెప్పుకోవాలంటే ఈ ఫీజు రీయింబర్స్‌మెంటుకి సంబంధించి ప్రభుత్వం పాలసీ ఎట్లా కనిపిస్తుందంటే ప్రభుత్వ రంగంలో ఉన్న విద్యా సంస్థలను ప్రక్కకు పెట్టి ప్రైవేటు విద్యా సంస్థలను మాత్రమే ప్రోత్సహించే పరిస్థితులు మనకు కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నది. రెండో ప్రక్కన ఇది విద్యార్థుల సమస్య. విద్యార్థుల్లో అసంతృప్తిని రగిలిస్తోంది. అదే సందర్భంలో వాళ్లు ఆందోళనకు దిగుతున్నారు. ఆందోళనతో ఈ ఫీజు రీయింబర్స్‌మెంటు వస్తుందా రాదా అనుకుంటున్నారు. కానీ ప్రభుత్వం మేము ఫీజులు చెల్లిస్తామని చెబుతున్నది. ఇన్ని చెప్పినా, విద్యార్థుల్లో ఉన్న ఆందోళన మాత్రం తగ్గడం లేదు. ఎందుకంటే కాలేజీ యాజమాన్యాలు మీరు ఫీజు కట్టలేదంటారు, నోటీస్ బోర్డులో ఫలానా విద్యార్థులు ఫీజులు కట్టలేదని పేర్లు పెడతారు. అది దాదాపుగా వారిని ఆందోళనకు గురి చేస్తున్న ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఇప్పటికైనా ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని వెంటనే ఈ ఫీజు రీయింబర్స్‌మెంటును పూర్తి చేయాలని నేను కోరుతున్నాను.

ఇదే సందర్భంలో బకాయిలు పెరిగిపోతున్నాయి. ఇంకో ప్రశ్న ఏమిటంటే బకాయిలు ఇప్పుడే ఉన్నాయా, గతంలో కూడా ఉన్నాయి కదా అని ప్రభుత్వం చెబుతున్నది. బకాయిలు ఎందుకు ఉంటున్నాయి, ఏ సంవత్సరం చెల్లించవలసిన ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలు గానీ లేకపోతే స్కాలర్‌షిప్పులు గానీ ఆ సంవత్సరం చెల్లించలేక పోతున్నాము. వెంటనే మరుసటి సంవత్సరమన్నా వాటిని చెల్లిస్తున్నామా అంటే చెల్లించే పరిస్థితులు లేవు. లక్షా కోటి రూపాయల బడ్జెట్ ప్రవేశ పెట్టుకున్న ఈ సందర్భంలో ఫీజు రీయింబర్స్‌మెంటుకు గానీ,స్కాలర్‌షిప్పులకు గానీ ప్రభుత్వం కేవలం 2.41 శాతం మాత్రమే కేటాయిస్తే, గత సంవత్సరం బకాయిలు ఎప్పుడు చెల్లిస్తాము? ఈ సంవత్సరం బకాయిలు ఎప్పుడు ఇస్తాము? రాబోయే సంవత్సరానికి మనం బడ్జెట్ ఎలాట్‌మెంటు ఎట్లా చేసుకుంటాము? ఇవన్నీ ప్రభుత్వం ఆలోచించాలని నేను కోరుతున్నాను. వీటన్నింటిని తప్పించుకోవడానికి ప్రభుత్వం ఒక కమిటీ వేసింది. కమిటీ వాళ్లు హాజరు శాతాన్ని బట్టి లేదా ఉత్తీర్ణతా శాతాన్ని బట్టి ఇస్తే బాగుంటుందని ఒక ఆలోచనకు వచ్చిన పరిస్థితి ఉంది. చివరకు ఇవన్నీ ఆ విద్యార్థుల చదువు మీద ప్రభావం చూపిస్తుంది. ఎందుకంటే ఫేయిర్‌గా చదువుకోవలసిన విద్యార్థులు ఇన్ని ఆందోళనల మధ్య వాళ్లు విద్యను అభ్యసిస్తే నాణ్యత ఎక్కడ నుంచి వస్తుంది? నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ఇవన్నీ ప్రవేశ పెడితే, అది ఎక్కడకు దారి తీస్తుందంటే, చివరకు విద్యార్థులు పరీక్షల కోసం విద్యను ముక్కున పెట్టుకొని పరీక్షల్లో రీప్రొడ్యూస్ చేసి పొసై నాలెడ్జ్ లేకుండా బయటకు వచ్చే పరిస్థితులు వస్తాయి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకున్నప్పుడు ఎందుకు బకాయిలు పడుతున్నామని ఆలోచిస్తే కరవు అంటున్నారు, వరదలు అంటున్నారు. ఇవన్నీ సహజంగా మనకు వచ్చేవే. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకున్నప్పుడు ఖచ్చితమైన ప్లానింగ్‌తో మనం దీన్ని అమలు చేస్తే తప్ప.....

ఈరోజు వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారి జన్మదినం. ఆయన ఘనంగా చాలా ఉన్నతమైన స్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంటు ప్రక్రియను ప్రవేశ పెట్టారు. ఆ స్థాయిని మనం దిగజార్చిన వాళ్లమవుతామని మీ దృష్టికి తీసుకుని వస్తూ, ఖచ్చితంగా ఫీజు రీయింబర్స్‌మెంటును ఎంత తొందరలో వీలైతే అంత తొందరలో ఇవ్వాలి.

ఎందుకంటే లేటయ్యే కొద్దీ మనకు అల్టిమేటంలు పెరుగుతున్నాయి. ఫలానా తేదీ లోపల మాకు ఇవ్వక పోతే మేము కాలేజీలు మూసివేస్తామని అని అల్టిమేటంలు వస్తున్నాయి. కాబట్టి అట్లాంటి స్థితి ఈ ప్రభుత్వానికి రాకూడదని మేము కోరుకుంటున్నాం కాబట్టి వెంటనే దీని మీద తగు నిర్ణయం తీసుకొని.... శాచ్యురేషన్ పద్ధతి అంటున్నారు, వీటన్నింటిని పూర్తిగా అమలు చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ షేక్ హుస్సేన్ : అధ్యక్షా, ఫీజు రీయింబర్స్‌మెంటు విషయంలో ముస్లిం మైనారిటీల స్థితి గతులను సభ దృష్టికి తీసుకు వచ్చే ఉద్దేశంతో నేను మాట్లాడుతున్నాను. స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ఫీజు రీయింబర్స్‌మెంటు పథకాన్ని ప్రవేశ పెట్టినప్పుడు ముస్లిం మైనారిటీల్లో చాలా మంది పేద కుటుంబాల్లో వాళ్ల విద్యార్థులను చదివించుకోవచ్చనే ఆశలు చిగురించిన విషయం వాస్తవం. మీకందరికీ తెలిసిన విషయమే, సభలో అందరూ విజ్ఞులే. రంగనాథ్ మిశ్రా కమిటీ గానీ, సచార్ కమిటీ గానీ ఏ ఇతర కమిటీలు గానీ ముస్లిం మైనారిటీలు చాలా పేదరికంలో మగ్గిపోతున్నారు, విద్యా ఉద్యోగ విషయాల్లో చాలా వెనుకబడి ఉన్నారనే విషయం సర్వులకి తెలిసిన విషయమే.

మ.1.20

మీకందరికీ తెలిసిన విషయమే. అటువంటి విద్యార్థులతో కనీసం మా పిల్లలను చదివించుకోవచ్చుననే ఆశ చిగురించింది. కానీ, దాదాపుగా రూ.300 కోట్లు కేటాయిస్తే గాని ముస్లిం మైనారిటీ విద్యార్థుల బకాయిలు చెల్లించడానికి వీలుండదు. అటువంటి పరిస్థితులలో కేవలం నలభై కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించడమన్నది చాలా బాధాకరమైన విషయం. నాకంటే ముందు మాట్లాడిన సభ్యుడు జార్జ్ విక్టర్‌గారు మాట్లాడుతూ విద్యార్థి తరగతి గదిలో కూర్చున్నప్పుడు స్థిమితంగా లెక్చరర్ చెప్పేది వినాలి గాని ఏ ఒక్క అలికిడి అయినా కూడా నేను ఫీజు కట్టలేదు గనుక బయటికి పంపించడం కోసం వర్తమానం వచ్చిందేమోననే భయంతో, ఆవేదనతో, ఆందోళనతో కక్షలో కూర్చుని పాఠాలు వినడమనేది చాలా దుర్భరమైన విషయం. అటువంటి పరిస్థితులలో ఈరోజు విద్యార్థులున్నారు, అది కూడా ప్రత్యేకించి ముస్లిం మైనారిటీ పిల్లలు. వీళ్ల ఫీజుల రీయింబర్స్‌మెంట్ విషయంలో కూడా ప్రభుత్వం సత్వరం ఆలోచించి ఒక ఉదారమైన నిర్ణయాన్ని తీసుకొని రూ.300 కోట్లు అవసరమైనచోట కనీసం రూ.150 కోట్ల రూపాయలనైనా కేటాయిస్తే వాళ్ల విద్య సక్రమంగా కొనసాగుతుందనే విషయాన్ని మీ ద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (అసెంబ్లీ) : అధ్యక్షా, చాలా మంది పెద్దలు ఇంతకుముందు మాట్లాడిన విషయాలన్నీ మనందరం విన్నాం. పెద్దలు ప్రభుత్వానికి చాలా సూచనలు కూడా చేశారు. వారిచ్చిన సూచనలను కూడా ప్రభుత్వం పరిగణనలోనికి తీసుకోవాలి. స్వాతంత్ర్యం వచ్చిన అరవై సంవత్సరాల నుంచి ఎస్.సి, ఎస్.టి, బి.సి. విద్యార్థులకు, ముప్పై నాలుగు సంవత్సరాల నుంచి స్కాలర్‌షిప్పులు ఇస్తున్నారు. దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి గారు విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంటు మరియు స్కాలర్‌షిప్పుల గురించి సాహసోపేతంగా తీసుకున్న నిర్ణయాన్ని నేను అభినందిస్తున్నాను. బి.పి.ఎల్‌ను కూడా రూ.అరవై వేల నుంచి రూ.లక్ష వరకు పెంచి, దానిలోపు ఆదాయం ఉన్న అర్హులైన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటు మరియు స్కాలర్‌షిప్పులను ఇవ్వమని చెప్పాము. ప్రస్తుతం మన రాష్ట్ర బడ్జెట్ సుమారు రూ.లక్షా పదమూడు వేల కోట్లు ఉన్నది. మన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలనే ఆలోచన రాజశేఖర్‌రెడ్డి గార్కి రావడం చాలా సంతోషం కానీ చెల్లింపుల విషయంలో ప్రభుత్వంలో ఉన్న మంత్రులే ముఖ్యమంత్రి గారికి ఎవరికి తోచిన సలహా

వారు చెబుతున్నారు. అందువల్ల ఏది వాస్తవమున్నది మంత్రిగారు వారి సమాధానంలో చెప్పాలని కోరుతున్నాను.

ఫీజు రీయింబర్స్‌మెంటు మరియు స్కాలర్‌షిప్పులు 2005 సంవత్సరం నుంచి అంటే రాజశేఖర్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటినుంచే ఏటా కొన్ని బకాయిలు మిగిలిపోయాయని ఎవరో చెప్పడం కాదు, సాక్షాత్తూ ముఖ్యమంత్రి రోశయ్యగారే ప్రస్తుతమున్న బకాయిలు నా హయాంలోవి కావు, గతంలోనుంచి ప్రతి ఏటా ఇంత వస్తుందని చెబుతున్నారు. కొంత మందేమో రాజశేఖర్‌రెడ్డిగారి హయాంలోవి అప్పుడే చెల్లించాము, రోశయ్యగారి హయాంలోవే చెల్లించలేకపోతున్నారని ప్రభుత్వంలో ఉండే పెద్దలే చెబుతున్నారు, ఇది ప్రతిపక్షం వారు చెప్పడం కాదు. ఇక్కడ బి.సి సంక్షేమశాఖ మంత్రిగారు ఉన్నారు కనుక అసలు వాస్తవమేమిటనేది చెప్పాల్సిందిగా కోరుతున్నాను. గతంలో ఎన్ని బకాయిలున్నాయి, ఈ సంవత్సరానివి ఎన్ని బకాయిలున్నాయనే వివరాలు కూడా వారు చెప్పాల్సిన అవసరమున్నది. అసలు బడ్జెట్‌ను ఎంత ఇవ్వాలనే ఆలోచన మీరు చేయకపోతే రాబోయే రోజులలో కూడా మీరు బకాయిలు చెల్లించడానికి అవకాశముండదు. ఎందుకంటే, ప్రతి ఏటా ఎన్ని బకాయిలు పెరుగుతున్నాయనేది దృష్టిలో పెట్టుకుని బడ్జెట్‌ను కేటాయించాల్సిన అవసరమున్నది. రాష్ట్ర ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్పులను ఇవ్వాలని రాజశేఖర్‌రెడ్డిగారు తీసుకున్న నిర్ణయం. ప్రభుత్వం పేద ప్రజలకు ఆశలు కల్పించింది. విద్యార్థులను చదువుకునే విధంగా మీరే ప్రోత్సహించారు.

విద్యార్థుల ఫీజుల రీయింబర్స్‌మెంటుకు సంబంధించి ఇంతకుముందు పాలడుగు వెంకట్రావుగారు చెప్పినట్లుగా కొన్ని నిబంధనలను పెట్టి అనర్హులను తీసేయండి. ఎన్నికల ముందేమో అనర్హులకు కూడా ఫీజు రీయింబర్స్‌మెంటునిచ్చి ఇప్పుడేమో అనర్హులను తీసేస్తామంటే చాలా దారుణం. వెనుకబడిన తరగతులకు చెందిన పిల్లలు చదువుకోవాలంటే వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఎందుకంటే పిల్లలను కాలేజీలలో చేర్పించిన తర్వాత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంటు ఇస్తుందా లేదా? రాజశేఖర్‌రెడ్డి గారి హయాంలో ఇచ్చారు గాని రోశయ్య గారి హయంలో ఇస్తారా లేదా అని వారు ఆందోళన చెందుతున్నారు గనుక ప్రభుత్వం దీని గురించి క్లారిటీ ఇవ్వాల్సిన అవసరమున్నది.

ఇంకొక దురదృష్టకరమైన విషయమేమిటంటే ఇంకా రూ.రెండు వేల కోట్లు బకాయిల క్రింద ఇవ్వాలని మంత్రిగారే చెప్పారు. బి.సిల సంక్షేమం కోసం ఆర్.కృష్ణయ్య గారు నిజాయితీ,నిబద్ధత, అంకిత భావంతో బి.సిలకు గాని బలహీన వర్గాలకు గాని ఎక్కడ అన్యాయం జరిగినా ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా బి.సిలకోసం పోరాడుతుంటే మంత్రులు, ముఖ్యమంత్రిగారు ఏమంటున్నారంటే మేనేజ్‌మెంటుకు తొత్తులై, కార్పోరేట్ వ్యవస్థలకు తొత్తులై, వాళ్ల డబ్బులతో డీజిల్ పోసుకుని ఆందోళన చేస్తున్నారనే మాట అనొచ్చా? నిజంగా ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటు క్రింద రూ.రెండు వేల కోట్లు బాకీ లేదా చెప్పండి. మీరు గత మూడు నాలుగు సంవత్సరాల నుంచి విద్యార్థులకు ఫిజు రీయింబర్స్‌మెంటు బకాయిలు పెడుతున్నారు. ఒక పక్క మేనేజ్‌మెంటు ఇబ్బంది పడుతున్నదని వారి తరఫున కృష్ణయ్యగారు ఆమరణ నిరాహార దీక్ష చేస్తుంటే మీరు అవమానపరిచే విధంగా మాట్లాడటం సరైనా పద్ధతా అని అడుగుతున్నాను. ఒకవేళ మీరు బకాయిలు లేకుండా పూర్తిగా చెల్లించిన తర్వాత కూడా ఆయన ఆమరణ నిరాహార దీక్ష చేస్తే అది తప్పు అనుకోవచ్చు.

మన హౌస్‌లో కూడా చాలా మంది సభ్యులకు ఇంజనీరింగ్ కాలేజీలున్నాయి. పది, పదిహేను సంవత్సరాల క్రితం పెట్టిన కాలేజీలకు ఫీజులుచెల్లించడం ఆపివేస్తే పరవాలేదు. చాలా మంది కాలేజీ యాజమాన్యాలవారు మీరిచ్చే ప్రోత్సాహకం చూసి తెలియక ప్రభుత్వం నుంచే 80% రీయింబర్స్‌మెంటు వస్తున్నది కాబట్టి ఎటువంటి ఇబ్బంది ఉండదనే ఉద్దేశ్యంతో చాలా మంది రెండు మూడు సంవత్సరాలలోనే కొత్తగా కాలేజీలు పెట్టుకున్నారు. నాకు తెలిసి ఖమ్మంలోనే ఈ మధ్య రెండు కాలేజీలను అమ్మేశారు. ఎందుకంటే ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంటు రాలేదు, రీయింబర్స్‌మెంటు వచ్చినా రాకపోయినా ప్రతి నెలా అయిదారు లక్షల రూపాయలు జీతభత్యాలకు ఖర్చవుతాయి. జీతాలు వారి చేతినుంచి చెల్లించే పరిస్థితి కాలేజీ యాజమాన్యానికేమో లేదు. పది, పదిహేను సంవత్సరాల క్రితం కాలేజీ పెట్టిన వారైతే ఆరు నెలలు రీయింబర్స్‌మెంటు ఆలశ్యమైనా వారు తట్టుకోగలరు. కాని కొత్తగా పెట్టిన కాలేజీలన్ని ప్రభుత్వం నుంచి రీయింబర్స్‌మెంటు రాక ప్రస్తుతం మూతపడే పరిస్థితి వచ్చింది, సంబంధిత కాలేజీలలో ఫ్యాకల్టీ కూడా సరిగా లేదు. వారి గురించి కూడా మనం ఆలోచించాల్సిన అవసరమున్నది. ఈ మధ్యనే మద్యం టెండర్లలో ప్రభుత్వానికి పది వేల కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. ఇంకా అనేక రకాలుగా ట్యాక్స్ రూపంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తుంటే విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంటు కోసం రెండు వేల కోట్లు రూపాయలు కేటాయించ లేరా అని అడుగుతున్నాను. విద్యకు మనం మొదటి ప్రాధాన్యతనిచ్చి మిగతావి ప్రాజెక్టులో లేక కాలువ పనులో ఆపేయండి, ఎందుకంటే రూ. రెండు వేల కోట్లతో ప్రాజెక్టులు పూర్తి కావు. బకాయిగా ఉన్న రూ.రెండు వేల కోట్లతో బాటు ఇంకొక వెయ్యి కోట్ల రూపాయలను కలిపి రిలీజ్ చేసినట్లైతే పిల్లల భవిష్యత్తును కాపాడినవారవుతారు. రాజశేఖర్‌రెడ్డి గారు ఏదైతే మంచి ఉద్దేశ్యంతో స్కీమ్ పెట్టారో ఇవ్వాళ ఆయన జన్మదినం కనుక వారి ఆత్మ కూడా శాంతించే అవకాశముంటుంది. రాజశేఖర్‌రెడ్డిగారు పెట్టినటువంటి స్కీమ్‌లకే తూట్లు పొడిచే కార్యక్రమం చేస్తూ, ప్రభుత్వంపైననే మీరు ఎదురుదాడి చేయడం మంచి పద్ధతి కాదు. బలహీన వర్గాలవారికోసం పోరాటం చేస్తున్న కృష్ణయ్య గారి గురించి ఎవరు వ్యతిరేకంగా మాట్లాడినా అవి తప్పనిసరిగా విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను. కృష్ణయ్యగారు కేవలం బలహీన వర్గాలవారి కోసం, పేద ప్రజల కోసం పోరాడాడే తప్ప ఆయన వ్యక్తిగతంగా గాని, కాలేజీల కోసమో, వ్యక్తుల కోసమో మాట్లాడే వ్యక్తి కాదు గనుక బలహీన వర్గాలవారికోసం పోరాటం చేస్తున్న కృష్ణయ్య గారి గురించి ఎవరు వ్యతిరేకంగా మాట్లాడినా అవి తప్పనిసరిగా విత్‌డ్రా చేసుకోవాలని మీ ద్వారా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : దివంగత రాజశేఖర్‌రెడ్డిగారు మహా నాయకుడు, ప్రజానాయకుడు. ఇవ్వాళ వారి పుట్టినరోజు గనుక వారికి జోహార్లు తెలుపుకుంటూ, ఆ స్ఫూర్తితో మంత్రిగారు జవాబు ఇవ్వాలని కోరుతున్నాను.

మ. 1.30

శ్రీ ఎం. ముఖేష్ గౌడ్ : అధ్యక్షా, చాలా సంతోషం. సభ్యులు ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ మీద కొన్ని సూచనలు, విమర్శలు, సలహాలు ఇచ్చారు. అందుకుగాను అందరికి ధన్యవాదాలు. అందులో ఆచరణయోగ్యమైన సలహాలు, సూచనలు తీసుకొని ప్రభుత్వం వాటిని పరిశీలిస్తుందని సభాముఖంగా తెలియచేస్తున్నాను. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత అందరికి తెలిసిన విషయమే. మొదటగా సంక్షేమం మీద దృష్టిని సారించడం జరిగింది. అనేక సంక్షేమ కార్యక్రమాలలో ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ మొదటిదని సభాముఖంగా తెలియచేస్తున్నాను. బిసి విద్యార్థులకు సంబంధించే కాదు. చాలా మంది ఎస్‌సి,ఎస్‌టి,మైనారిటి వారి గురించి కూడా సభ్యులు మాట్లాడడం జరిగింది. దానికి సంబంధించి నా వద్ద

కొంచెం సమాచారమే ఉంది. బిసి. విద్యార్థులకు సంబంధించి సమాచారం అంతా ఉంది. చర్చ బిసి విద్యార్థులకు సంబంధించింది కాబట్టి అంతా చెబుతాను.

ఈనాడు శాచ్యురేషన్ పద్ధతిలో రీ-ఇంబర్స్‌మెంట్ విషయంలో ప్రభుత్వానికి, అధికారులకుకాని అంచనాకి మించి విద్యార్థులు రావడం వల్ల వారందరికి రీ-ఇంబర్స్‌మెంట్ చేయడం జరుగుతోంది. బకాయిలు ఉన్నాయని అంటున్నారు. ఉదాహరణకి 2008-09వ సంవత్సరంలో బడ్జెట్‌లొ ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్‌కి రూ.160 కోట్లు పెట్టారు. కానీ అవసరాన్నిబట్టి ఈ రోజు రూ.590 కోట్లు బడ్జట్‌లో లేకున్నా ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్‌కి ఇవ్వడం జరిగింది. శాచ్యురేషన్ అనేది పూర్తిగా కొంత మందికి తెలియక వచ్చే సంవత్సరం శాచ్యురేషన్‌అని తెలుసుకొని విద్యార్థులు ఎక్కువ కావడం అందులోనూ 16 కులాలను బి.సిలో చేర్చడం, ఈ అన్ని కారణాలతో విద్యార్థుల సంఖ్య పెరగడం మొదలైన విషయాలు జరిగాయి. డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ప్రవేశపెట్టిన శాచ్యురేషన్ పద్ధతి వల్ల ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్‌ని తప్పకుండా ఎట్టి పరిస్థితిలో అయినా చెల్లించి తీరుతామని సభాముఖంగా తెలియచేస్తున్నాను. ఎంపి., ఎంఎల్‌సి., ఎంఎల్‌ఏ.,ల అందరికి నా విన్నపమేమంటే, చదువుకునే విద్యార్థులందరికి ఈ రోజు ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ ఇస్తారు, రేపు ఇవ్వరనే అనుమానాన్ని వారికి రానివ్వకుండా వారిని చదువుకు దూరం చేయకుండా ఉండే విధంగా చేయాలని కోరుతున్నాను. తప్పకుండా శాచ్యురేషన్ పద్ధతిలో ప్రతి ఒక్కరికి ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదే. ముఖ్యమంత్రిగారు కూడా ఈ విషయం చెప్పారు.

ఈ శాచ్యురేషన్ పద్ధతిని ఆన్‌లైన్‌లో ప్రవేశ పెట్టడం జరిగింది. ఇక్కడ నుండే ప్రతీ బ్యాంక్‌కి, ఆ బ్రాంచ్‌కి డబ్బు పోతుంది. ఇంతకుముందులాగా 5 బ్యాంకులు తిరిగి ఆలస్యం అయి వారికి రాకుండా ఉండే పరిస్థితి లేదు. ఆన్‌లైన్ సిస్టంని మార్చాము. డైరెక్ట్‌గా ట్రెజరీ నుండి కళాశాల దగ్గరలోని విద్యార్థి బ్యాంక్ అకౌంట్‌కి 15, 20 రోజులలోనే వెళ్లే ఏర్పాటు చేశాము. 12 లక్షల మంది విద్యార్థుల అకౌంట్స్ పరిశీలించి క్లియర్ చేశాము. ఇంకా మూడు లక్షల చిల్లర విద్యార్థులు ఉన్నారు. వారికి అకౌంట్స్ వారి తల్లి పేరు మీదనో, తండ్రి పేరు మీదనో, స్నేహితుల పేరు మీదనో ఉన్నాయి. వాటిని రెక్టిఫై చేస్తున్నాము. ప్రతి ఒక్కరి అకౌంట్‌కి డైరెక్ట్‌గా ఫీజు వెళ్లే విధానాన్ని ఏర్పాటు చేశాము. ఆ బాధ్యత మాది. ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు, మా సబ్ కమిటి, నేను మాట ఇచ్చినట్లుగా, ఆగష్టు నెలలో తప్పకుండా ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ వచ్చేటట్లుగా పూర్తి శ్రద్ధ తీసుకుంటామని తమ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : ఆగష్టు నెల లోపల చెల్లింపు చేస్తామని మంత్రిగారు చెప్పారు కాబట్టి ఇక వారిని ఇబ్బంది పెట్టదలచుకోలేదు. అయితే, బ్యాంక్ అకౌంట్స్ జిల్లాలో ఎక్కడ ఓపెన్ చేయాలనేది పరిశీలించాలి. బ్యాంకుల్ని గుర్తించాలి. దూరం తెలియక, బ్యాంక్‌ని గుర్తించడం కష్టంగా ఉంది. కళాశాలకి 30 మైళ్ల దూరంలో ఉండే బ్యాంకులు విద్యార్థులు సెలెక్ట్ చేయడంతో కళాశాల మానివేసి వారు అకౌంట్ ఓపెన్‌కి వెళుతున్నారు. 20 మైళ్ల దూరంలో ఉన్న వారు బ్యాంక్ అకౌంట్ ఫర్దర్‌గా కంటిన్యూ చేయరని బ్యాంక్ వారు శ్రద్ధ చూపడం లేదు. కాలేజ్ ప్రక్కన ఉన్న బ్యాంక్‌వారు ముందుకు రావడం లేదు. దూరంగా ఉన్నది విద్యార్థులకు ఇబ్బంది. కాబట్టి జిల్లాకి అథరైజ్ చేసి కళాశాలకి దగ్గరలోని బ్యాంకులను గుర్తించి విద్యార్థుల అకౌంట్లు ఓపెన్ చేయించాలని కోరుతున్నాను. అలా అయితే విద్యార్థి అకౌంట్‌లో అదనంగా మరో రూ.10 లు మిగల్చడానికి వీలుంటుంది, వారికి ప్రయాస కూడా తగ్గుతుంది. అకౌంట్ ఆపరేట్ చేయడానికి వీలుగా ఉంటుంది. ఈ విషయం స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

రెండవ విషయం, సోషల్ వెల్ఫేర్ మంత్రిగారు ఇక్కడ ఉన్నారు. కొత్తగా గైడ్‌లైన్స్ ఫార్మ్ చేస్తామన్నారు. దానిని ఫైనలైజ్ చేశారా? ఆ కమిటి వారు ఏదైనా నిర్ణయానికి వచ్చారా, ఆ గైడ్‌లైన్స్ గురించి చెబుతారా అని తమ ద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ బి. చంగల్‌రాయుడు : ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ విషయం గురించి మాట్లాడుతున్నాము. గత నెల, ఈ నెలలో దాదాపు ఎక్కువ సంఖ్యలో రీ-ఇంబర్స్‌మెంట్ జరిగింది. వాస్తవం. అవతల నుండి సభ్యులు స్వాతంత్ర్యం రాకముందు నుండి ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ అని అన్నారు. అవి సత్యదూరమైన మాటలు. స్వాతంత్ర్యం రాకముందు నుండి ఫీజులు ఉన్నాయి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ ఉంది. అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి వారికి శాచ్యురేషన్ పద్ధతిలో స్కాలర్‌షిప్స్ ఇస్తామన్నారు. బిసిలకు మెరిటోరియస్ విద్యార్థులకు క్రితం సంవత్సరం డా.రాజశేఖరరెడ్డిగారు ప్రారంభించారు.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : అందుకే, మంత్రిగారిని డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు మాట్లాడిన మాటల స్ఫూర్తితో జవాబు చెప్పమని అన్నాను.

శ్రీ బి. చెంగల్‌రాయుడు : రాజశేఖరరెడ్డిగారి సమక్షంలో జలయజ్ఞం చర్చ జరిగింది. జలయజ్ఞాన్ని 2014కి పూర్తి చేస్తున్నాము. ఈరోజు నుండి సరస్వతి యజ్ఞాన్ని ప్రారంభం చేసాము. అంటే పూర్తిగా విద్యార్థులకు ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ ఇచ్చి విద్యార్థులను బాగా చదివించి వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వం మీద నైతికంగా, సాంఘికంగా కూడా ఉంది. మిత్రులు కూడా చెప్పారు. దీనికి సంబంధించి మనకు కూడా బాధ్యత ఉందని రాజశేఖరరెడ్డిగారు అప్పుడు చెప్పారు. దీనిని ఆలస్యం చేయరాదు. మొన్న మేము కళాశాలలకి వెళ్లినప్పుడు విద్యార్థులు మమ్ములను ఘెరావ్ చేశారు. అది నగ్నసత్యం. ఇటువంటిది రాకుండా విద్యార్థుల అడ్మిషన్ రోజే వారికి చెక్కులు ఇచ్చే కార్యక్రమం చేయాలి. ఈ ఫండ్స్‌ని దుర్వినియోగం కానివ్వరాదు. ఫెయిల్ అయిన వారికి, క్లాసులు ఎగ్గొట్టిన వారికి, బస్సులను ధ్వంసం చేసిన వారికి, తగాదాలు పడిన వారికి ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ చేయరాదు. అలా చేస్తే, భవిష్యత్తులో యాంటీ సోషలిజం పెరుగుతుందని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ విషయంలో జాగ్రత్త వహిస్తారని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మ.1.40

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : అధ్యక్షా, స్కాలర్‌షిప్‌లు, ఫీజుల రీ-ఇంబర్స్‌మెంట్ విషయంలో మంత్రివర్గ ఉప సంఘం కొన్ని నిబంధనలు పెడతామని ప్రకటించారు. దానిలో మెరిట్ అనే అంశం కూడా పెట్టారు. హాజరు లేని, కాలేజీకి రానటువంటి వాళ్లకు ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ గురించి పునరాలోచన చేయడానికి అభ్యంతరం లేదు కాని మెరిట్ అనేది అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల దగ్గరకు వచ్చినప్పుడు మెరిట్ పేరుతో ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు నిరాకరించడమనేది సరైనది కాదు కాబట్టి దీని మీద మంత్రి గారి స్పందన మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం. ముఖేష్ గౌడ్ : అధ్యక్షా, దాడి వీరభద్రరావు అడిగినట్లు, ఐదు నోడల్ బ్యాంకులున్నాయి. ఆ ఐదు నోడల్ బ్యాంకులలో ఏది కాలేజీకీ దగ్గరుంటే దానిలో అకౌంట్‌ను ప్రారంభించవచ్చు. దీనిని జిల్లా స్థాయిలో ఇప్పుడు ప్రారంభించడం జరిగింది. ఈ ఐదు నోడల్ బ్యాంకులలో కాలేజీకి ఏది దగ్గరగా ఉంటే ఆ బ్యాంకులో అకౌంట్ ప్రారంభిస్తే తప్పకుండా స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం జరుగుతుంది. మరొకటి, గౌరవ సభ్యులు అడిగినట్లు ఇంకా రికమండేషన్లు ఏమీ పంపలేదు కాబట్టి సభ్యులు చెప్పింది దృష్టిలో పెట్టుకొని ఆలోచన చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ : గౌరవ ప్రతిపక్ష నాయకులు శ్రీ దాడి వీరభద్రరావు గారు మాట్లాడుతూ, కమిటీ చేసిన రికమండేషన్లు ఏమిటని అడగడం జరిగింది. 9 మంది మంత్రులతో ఒక కమిటీని ఏర్పాటు చేయడం, విద్యార్థి సంఘాలతో, అదే విధంగా, వివిధ సంక్షేమ సంఘాలతో, కాలేజీ యాజమాన్యాలతో, అధికారులతో చాలా విపులంగా చర్చించడం జరిగింది. నివేదికను గౌరవ ముఖ్యమంత్రి గారికి సమర్పించడం జరిగింది కాని క్యాబినెట్‌లో ఇంకా చర్చ జరగలేదు. క్యాబినెట్‌లో చర్చించిన తరువాత సభకు వివరాలన్నీ తెలియచేయడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. DY. CHAIRMAN : The House is adjourned to meet at 10.00 a.m., tomorrow.

(Then the House adjourned at 1.43 p.m., to meet again at 10.00 a.m., on Friday, the 9th July, 2010.)